నిష్పక్షపాతమైన వార్తల నిజరూపం
# నేటిధాత్రి®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

ఆదివారం 2-02-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 260 రూ॥ 6.00






# ప్రచారంలో దూసుకుపోతున్న నరేందర్ రెడ్డి

- ఇతర పార్టీల అభ్యర్థులు ఎవరూ నరేందర్ రెడ్డికి పోటీ అసలే కాదు
- ఆరు నెలల నుంచే నరేందర్ రెడ్డి విస్తృత ప్రయత్నాలు
- పార్టీ అధిష్టానంతో గతంలోనే చర్చలు
- అధిష్టానం సూచన మేరకే రంగంలోకి దిగిన నరేందర్ రెడ్డి



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524196, 9908658888

ఎక్స్‌క్లూసివ్ exclusive




## కాంగ్రెస్ అభ్యర్థిగా పార్టీ అధికార ప్రకటన

### పట్టభద్రుల ఎన్‌రోల్‌మెంట్‌లో అందరికంటే ముందున్నారు

- ఈ ఏడాదిలోనే ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలు నరేందర్ రెడ్డికి కలిసి వచ్చే అంశం
- ప్రభుత్వం మీద పట్టభద్రులలో మరింత నమ్మకం
- నరేందర్ రెడ్డి కి ఉద్యోగాల కల్పన బాగా కలిసొచ్చే అంశం
- నరేందర్ రెడ్డి విద్యా సంస్థల విద్యార్థులే లక్షల్లో ఉంటారు
- వాళ్లంతా నరేందర్ రెడ్డి నాయత్వాన్నే బలపరుస్తారు
- నాలుగు ఉమ్మడి జిల్లాలలో అత్యధిక శాతం పట్టభద్రులు కరీంనగర్ జిల్లాలోనే ఉన్నారు
- తెలంగాణలో విద్యా సంస్థల అధినేతగా గుర్తింపు
- కరీంనగర్‌లో అందరికీ సుపరిచితులు
- విద్యా వ్యవస్థపై పూర్తిగా పట్టున్న విద్యా వేత్త
- నిరుద్యోగ సమస్యలపై పూర్తి అవగాహన వున్న వ్యక్తి
- ఏ రకంగా చూసినా గెలిచేందుకు అన్ని రకాల దారులున్న నాయకుడు
- పార్టీలకతీతంగా వ్యక్తిగతంగా అందరివాడు
- ఇప్పటికే ప్రచారంలో దూసుకుపోతున్నారు
- ఇతర అభ్యర్థుల కన్నా ముందున్నారు
- ఇతర పార్టీల అభ్యర్థుల ఎవరూ నరేందర్ రెడ్డికి సమీపంలో వున్నట్లు కూడా లేదు
- నరేందర్ రెడ్డి విజయం ముందే నిర్ణయం జరిగినట్లే అని చర్చించుకుంటున్నారు





**హైదరాబాద్,నేటిధాత్రి:** కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఆల్‌ఫోర్స్ విద్యా సంస్థల అదినేత డాక్టర్. వి. నరేందర్‌రెడ్డి పేరును కాంగ్రెస్ పాఱ్టీ అధిష్టానం ఖరారు చేసింది. కాంగ్రెస్ పార్టీలో అన్ని వర్గాలకు అనువైన, అనుకూల వ్యక్తిగా నరేందర్ రెడ్డికి పేరుంది. వ్యక్తిగా అందరి తలలో నాలుకలా వుండే నాయకుడు నరేందర్ రెడ్డి. అందుకే కాంగ్రెస్ పార్టీ నరేందర్ రెడ్డిని ఎంపిక చేస్తే పట్టభద్రులు ఎమ్మెల్సీ గెలుపు మరింత సునాయాసమౌతుందని నిర్ణయం తీసుకున్నది. అయితే నరేందర్ రెడ్డి పేరు ఇప్పుడు ప్రకటించినా గతంలోనే ఆయనను పార్టీ అధిష్టానం పిలిపించుకొని వివరాలు కనుగొన్నది. ఆయనతో అనేక విషయాలు చర్చించింది. విద్యా రంగం, యువత, నిరుద్యోగ, ఉపాది వంటి అనేక అంశాలపై నరేందర్ రెడ్డికి వున్న అవగాహన చూసి అదిష్టానం మెచ్చి ఎట్టకేలకు ఆయనను ఖరారు చేసింది. విద్యారంగంలో సుమారు 40 సంవత్సరాల విశేష అనుభవం నరేందర్‌రెడ్డికి వుంది. నరేందర్ రెడ్డిని పిలిపించుకున్నప్పుడే గ్రౌండ్ వర్క్ చేయమని అధిష్టానం ఆదేశించింది. దాంతో ఆయన గత ఆరు నెలలుగా విశేషమౌన కృషి చేస్తూ వస్తున్నారు. పార్టీలో ఎలాంటి చర్చలు జరుగుతున్నా పార్టీ అదిష్టానంపై నమ్మకంతో, అంకితబావంతో పెద్దఎత్తున పట్టభద్రుల ఎన్‌రోల్ మెంట్ నాలుగు జిల్లాలో చేపట్టారు. అందరింటే ముందున్నారు. అంతే కాకుండా నరేందర్‌రెడ్డికి పార్టీపై వున్న అపారం నమ్మకంతో తన ప్రచారాన్ని కూడా ఎప్పుడో ప్రారంభించారు. నాలుగు జిల్లాలకు చెందిన కాంగ్రెస్ పార్టీపెద్దలు, నాయకులు, ఆయా జిల్లాలో వున్న పట్టభద్రులను కలిసి తనను గెలిపించాలని కోరడం జరిగింది. వాళ్లందరికీ రెగ్యులర్‌గా టచ్‌లో వుంటూ వారితో సంప్రదింపులు జరుపుతున్నారు. తాను ఎమ్మెల్సీ అయితే సమాజానికి ఎలాంటి మేలు జరుగుతుందో కూడా వారిని ఒప్పించే ప్రయత్నాలు ఎప్పటి నుంచో చేస్తున్నారు. దాంతో ప్రచారంలో అందరికన్నా నరేందర్ రెడ్డి ముందున్నారని చెప్పడంలో సందేహం లేదు. పైగా పట్టభద్రుల సంఖ్య ఎక్కువగా వున్న కరీంనగర్ జిల్లాలో పట్టున్న ఏకైక నాయకుడు నరేందర్ రెడ్డి. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలో ఆయన పేరు తెలియని వారు, ఆయన పరిచయం లేని వారంటూ ఎవరూ వుండరు. అంతలా ఆయన పేరు సుపరిచితం. కొన్ని లక్షల మంది ఇప్పటికే ఆయన విద్యా సంస్థలలో చదువుకొని జీవితాల్లో స్థిరపడిన వారున్నారు. వాళ్లంతా అనేక రంగాలలో గొప్ప గొప్ప స్థాయిలో వున్నారు. వాళ్లు ఆయన విద్యార్థులే. సమాజానికి సేవ చేస్తున్నవారే. అందువల్ల నరేందర్ రెడ్డికి ఆ ఓట్లు ఎంతో కీలకం. ఆ ఓట్లే ఆయన గెలుపును సునాయాసం చేస్తాయని చెప్పడంలో సందేహం లేదు. ఇక ఇతర పార్టీల నుంచి పోటీ చేసే ఏ అభ్యర్థి నరేందర్‌కు పోటీ కాలేదు. సాటి రాలేరని చెప్పొచ్చు. ఎందుకంట సుధీర్ఘమైన అనుభవం నరేందర్‌రెడ్డికి విద్యారంగంలోనే వుంది. అంటే సమాజమంతా విద్యారంగంతోనే ముడిపడి వుంటుంది. విద్యా రంగ నిపుణులకు సామాజిక సమస్యల మీద వున్నంత అవగాహన ఇతర రంగాలలో వుండేవారికి వుండదు. అందువల్ల రేపటి తరానికి ఏం కావాలి? ఇప్పుడు మన దేశంలో విద్యారంగం ఎలా వుంది? ప్రపంచ దేశాలలో విద్యా రంగ పరిస్థితులు ఎలా వున్నాయన్నదానిపై సంపూర్ణమైన అవగాహన వున్న ఏకైక నాయకుడు నరేందర్ రెడ్డి. అందువల్ల ఆయనకు తెలంగాణ నిరుద్యోగుల సమస్యలను ఎలా పరిష్కరించాలన్నదానిపై అనేక మార్గాలను అన్వేషించగలిగే ఆలోచనలు, ఆచరణలు చూపించగల నాయకుడు నరేందర్‌రెడ్డి. ఎందుకంటే ప్రస్తుతం మన దేశం ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్యలలో నిరుద్యోగం ఒక పెద్ద విపత్తు అని చెప్పాలి. ఎంతో ఉన్నతమైన చదువులు చదువుకున్న వారికి కూడా ఉపాది అవకాశాలు తగ్గుతున్నాయి. కారణం మన విద్యా వ్యవస్థలో వున్న లోపం. మన విద్యా విధానంలో అనేక రకాల, రూపాలలో రకరకాల కోర్సులు వున్నాయి. కాని వాటిపై రాజకీయ నాయకులకు పూర్తి అవగాహన వుండదు. పాలకులతో చర్చించేందుకు వారికి వెసులుబాటు వుండదు. వాటిపై పట్టు వుండదు. కాని విద్యా రంగంలో వున్న నిపుణులైన నరేందర్‌రెడ్డి లాంటి వారికే విద్యా రంగ సమస్యలు, తీసుకురావాల్సిన మార్పులు, ఇప్పటి తరానికి అవసరమైన మార్పులపై సమగ్రమైన అవగాహన ఆ రంగంలో వుండేవారికి మాత్రమే వుంటుంది. విద్యా రంగంలో ఎంతో నిష్ణాతుడైన నరేందర్ రెడ్డిని పట్టభద్రులు ఎన్నుకుంటే పెద్దల సభలో అర్థవంతమైన చర్చ జరిగే అవకాశం వుంటుంది. ప్రభుత్వానికి విలువైన సూచనలు చేసే అవకాశం ఏర్పడుతుంది. ప్రభుత్వానికి మార్గదర్శనం చేసే వెసులుబాటు ఏర్పడుతుంది. విద్యా రంగ నిపుణుడైన నరేందర్ రెడ్డి ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు ఇవ్వడానికి వీలౌతుంది. ఇక ఎన్నికల ప్రచారం విషయానికి వస్తే ఆయన ఒకటి రెండు దఫాల ప్రచారం కూడా పూర్తిచేసుకున్నారు. తాను ఎమ్మెల్సీ అయితే విద్యా రంగంలో వినూత్నమైన మార్పులు తీసుకొచ్చేందుకు కృషిచేస్తానని చెబుతున్నారు. నిరుద్యోగ సమస్యకు పరిష్కారాలు వెతికే ప్రయత్నం చేస్తానన్నారు. ప్రభుత్వం నుంచి ఎప్పటికప్పుడు జాబ్ క్యాలెండర్ వచ్చేలా, ఎలాంటి వాయిదాల లేకుండ ఉద్యోగ నోటిఫికేషన్లు వెలువడేలా చేస్తానని నరేందర్ రెడ్డి మాట ఇస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికే సుమారు 55వేలకు పైగా ఉద్యోగాలను ఈ ఏడాది కాలంలోనూ భర్తీ చేసింది. కొత్తగా అనేక నోటిపికేషన్లు కూడా విడుదల చేసింది. ఎంతో మంది యువకులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు. గత ప్రభుత్వ హాయంలో పదేళ్లపాటు ఉద్యోగాలు లేక ఎంతో మంది యువతకు ఉపాది కరువైపోయింది. వారి జీవితంలో పదేళ్ల విలువైన సమయం వృధా అయ్యింది. కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ కల్పనపై దృష్టిపెట్టింది. వెంట వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేస్తున్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన అన్ని రంగాలలో పెండింగ్‌లో వున్న ఉద్యోగాలకు పరీక్షలు నిర్వహించి వెంటనే ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికే దక్కుతుంది. అందువల్ల తెలంగాణలో వున్న మొత్తం నిరుద్యోగులు, యువత కాంగ్రెస్ వైపే వున్నారని చెప్పడంలో సందేహం లేదని నరేందర్ రెడ్డి బలంగా నమ్ముతున్నారు. ముఖ్యంగా కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల నిరుద్యోగులకు ఎప్పుడూ అందుబాటులో వుంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయగల సమర్థుడు నరేందర్‌రెడ్డే అని నిరుద్యోగులు బలంగా నమ్ముతున్నట్లు తెలుస్తోంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిసిన వెంటనే నిరుద్యోగ సమస్యపై తాను నిరంతరం కృషి చేస్తానని చెబుతున్నారు. ముఖ్యంగా ప్రైవేటు విద్యా సంస్థలలేవైనా వాటిలో పనిచేసే ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు కోసం ప్రయత్నం చేస్తానంటున్నారు. ప్రైవేటు స్కూళ్లలో పనిచేసే అద్యాపకుల సమస్యలే కాదు, వారికి ఆరోగ్య భీమా అందిస్తానంటున్నారు. ప్రైవేటు రంగాలలో ఉద్యోగ కల్పన కోసం కృషి చేస్తామంటున్నారు.



తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే సదుపాయాలతో కంపనీలు స్థాపించే పారిశ్రామిక వెత్తలతో మాట్లాడి తెలంగాణ యువతకు ఉద్యోగాలు అందేందుకు ప్రయత్నం చేస్తానంటున్నారు. ఇలా తెలంగాణ విద్యారంగంలో మరింత ముందుకు సాగేందుకు కృషి చేస్తానని నరేందర్ రెడ్డి చెబుతున్నారు. దాంతో పెద్దఎత్తున యువత నరేందర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపర్చుతున్నారు. నరేందర్ రెడ్డిని గెలిపించుకుంటామని ప్రతిజ్ఞలు చేస్తున్నారు. ఇప్పటి వరకైతే ఇతర పార్టీలకు చెందిన ఏ అభ్యర్థి నరేందర్ రెడ్డితో సమానమైన సామాజిక స్పృహ వున్నవారు కాదు. అందుకే నరేందర్ రెడ్డి ఎక్కడికి ప్రచారానికి వెళ్లినా పట్టభద్రులు బ్రహ్మరథం పడుతున్నారు. తాము దగ్గరుండి గెలిపించుకుంటామని భరోసా ఇస్తున్నారు. ఇక ప్రచారం విషయంలో కూడా అందరికంటే నరేందర్ రెడ్డే ముందున్నారు. నాలుగు జిల్లాలు కలియ చుట్టేశారు. అన్ని వర్గాల ప్రజలతో మమేకమయ్యారు. పట్టభద్రులతో ప్రత్యేకమైన సమావేశాలు ఇప్పటికే అనేకం ఏర్పాటు చేశారు. వారి సమస్యలను సావదానంగా విన్నారు. తాను గెలిస్తే ఎలాంటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారో కూడా చెప్పి, పట్టభద్రులల్లో నమ్మకం నింపారు. అందుకే ఎవరి నోట విన్నా ఒకటే మాట..నరేందర్ రెడ్డిదే గెలుపన్నదే వినిపిస్తున్న చర్చ.

నిర్భయమైన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

ఆదివారం 2-02-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 260 రూ॥ 6.00


# బీసీల కోసం గళమెత్తుతున్న తీన్మార్ మల్లన్న

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524196, 9908658888






- కులాల మధ్య పొత్తులుంటేనే బీసీల ఐక్యత సాధ్యం
- జనం వుంటే ఏం లాభం? పదవులకు దూరం!
- అధికారం ఒకరిచ్చేది కాదు...సాధించుకునేది
- బీసీలు తమ సామర్థ్యం తెలుసుకోవాలి
- సామర్థ్యం, వనరులు పెంచుకుంటే రాజ్యాధికారం బీసీలదే










బీసీల యుద్ధ భేరీకి సిద్ధమైతున్న సభ పనులు







## నేడు వరంగల్ లో బీసీ రాజకీయ

# యుద్ధభేరీ











**హైదరాబాద్,నేటిధాత్రి:**
వెనుకబడిన తరగతుల వారికే రాజ్యాధికారం రావాలన్న లక్ష్యంతో తన రాజకీయ పోరాటాన్ని తీన్మార్ మల్లన్న తాను ఏ పార్టీలో వున్నా బీసీల వాణిని వినిపించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగానే వరంగల్‌లో ఫిబ్రవరి 2న బీసీల సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు రెండు నుంచి మూడులక్షలమంది హాజరు కాగలరని నిర్వాహకుల అంచనా. బీసీల ఐక్యత కోసం తీన్మార్ మల్లన్న మొదట్నుంచీ కృషి చేస్తున్నారు. బీసీలు కలిసిపోతే రాజ్యాధికారం సాధించవచ్చునన్నది ఆయన దృఢ విశ్వాసం. ఈదిశగానే ఆయన బీసీల్లో వున్న అనేక కులాలవారిని ఒక్కతాటి మీదకు చేర్చి రాజ్యాధికారాన్ని ఈ వర్గాలకు వచ్చేలా చేయాలన్నది ఆయన ఆకాంక్ష. ఇందుకోసంఆయన అవసరమైన అన్ని రకాల సమాచారాన్ని సేకరించి బీసీల సాధికారతో కోసం అలుపెరుగ కుండా శ్రమిస్తున్నారు. ఇందులో భాగంగానే ఆయన బీసీల కులాలవారీగా జనసంఖ్యను వివరిస్తూ వారి బలమెంతో తెలియజేసేందుకు యత్నిస్తున్నారు. కులాలుగా విడిపోవడం కాదు, అంతా ఒక్కటై పోరాటం చేయాలని తెలంగాణలో నిర్వహించే సభల్లో ఆయన బీసీలకు పిలుపునిస్తున్నారు. బలమైన వర్గంగా వున్న బీసీలు, ఓసీల్లోని పేదలను కూడా ఆదుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పడం ఆయనలోని విశాల భావాన్ని తెలియజేస్తోంది.

ఇక తెలంగాణ జనాభా విషయానికి వస్తే 2024 జులై 1 నాటికి మొత్తం తెలంగాణ జనాభా 3.83 కోట్లు. 2016 సమగ్ర కుటుంబ సర్వే లెక్కల ప్రకారం బీసీల మొత్తం జనాభా 18159732 మంది. వీరిలో బీసీ(ఎ) గ్రూపు మొత్తం జనాభా 3040376 కాగా బీసీ(బి) గ్రూపుకు చెందినవారు 5602786, బీసీ(డి) గ్రూపు 6635939 మంది వున్నారు. ఈవిధంగా జనాభా పరంగా బలీయంగా వున్న బీసీలకు తమ సొంత బలాన్ని తెలియజేస్తూ, రాజకీయాలను శాసించాలని ఆయన గట్టి పిలుపునిస్తూ ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగా ఆయన ప్రధాన డిమాండ్ బి.సి.లకు 42శాతం రిజర్వేషన్ వర్తింపచేయాలని. ఎప్పటికైనా బీసీలకే రాజ్యాధికారం దక్కు తుందన్న ప్రగాఢ విశ్వాసం ఆయనది. జనాభాలో అంతపెద్ద సంఖ్యలో బీసీలున్నప్పుడు వారికి రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించేది కేవలం రూ.50 కోట్లంటే ఇదేమైనా ముష్టి వేస్తున్నట్టా? అని ఆగ్ర హంగా ప్రశ్నిస్తారు. బీసీలకు రాష్ట్ర బడ్జెట్‌లో రూ.9వేల కోట్లు కేటాయించాలనేది ఆయన ప్రధాన డిమాండ్. గత ఏడాది కాజీపేటలో జరిగిన బి.సి.ల శంఖారావం సభల్లో ఆయన మాట్లాడు తూ 42శాతం రిజర్వేషన్ సదుపాయాన్ని కల్పించకపోతే వెనుకబడిన వర్గాల వారి ఆధ్వర్యంలో పెద్ద భూకంపమే సృష్టిస్తానని హెచ్చరించారు. కేవలం బీసీల ఓట్లతోనే తాను గెలిచానన్న సంగతి గుర్తుచేశారు. అంతేకాదు బలమైన వర్గాలుగా వున్న బీసీలు, ఓసీల్లోని నిరుపేదలపై కూడా దృష్టిపెట్టాలని ఆయన ఉద్దేశం. కులాలవారీగా బీసీల ఓట్లు చీలిపోయిన నేపథ్యంలో, ఈ కులాలమ ధ్య పొత్తులు కుదరాలి. ఆవిధంగా పొత్తు కుదిరిన తర్వాత బీసీ కులాలన్నింటిలో ఉన్న వివిధ నిపుణులతో కలిసి ఒక జేఏసీ ఏర్పాటు చేయాలని తీన్మార్ మల్లన్న ఆకాంక్ష. ముఖ్యంగా వెనుకబడిన అన్ని కులాల మధ్య పొత్తు కుదిరితే అవి బలమైన వర్గంగా మారి రాజకీయాలను శాసించగలు గుతాయి. ఇప్పటివరకు 'మేమెంతో మాకంత' అనే దశనుంచి 'మీరెంతో మీకంత' అని ఓసీలకు చెప్పే స్థాయికి బీసీలు ఎదగాలి. అంటే జనాభా లెక్కల ప్రకారం బీసీల జనాభా ఎంతో స్పష్టమైంది. ఓసీలు, ఎస్సీలు, ఎస్టీలు కలిసి పావు షేరు వుంటే, మిగిలినవారంతా బీసీలే. అందుకనే 'మీరెంతో మీకంత' అనేది! బీసీల ఉద్యమంపై ఏ ఒక్క రాజకీయపార్టీ నోరు మెదపడానికి భయపడుతున్నదంటే, ఈ ఉద్యమం ఎంత బలంగా ఉన్నదో అర్థం చేసుకోవాలని మల్లన్న అంటా రు. ఉద్యమం బలంగా వుంటేనే ఎవ్వరూ నోరెత్తరనేది ఆయన అభిప్రాయం.

బీసీలకు ఏవిధంగా అన్యాయం జరుగుతున్నదో ఆయన ఉమ్మడి ఖమ్మం జిల్లాను ఉదాహరణగా తీసుకొని వివరించిన విధం విశ్లేషణాత్మకంగా వుండటం గమనార్హం. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 9,42,312 మంది బి.సి. జనాభా వుంటే ఒక్క బీసీ ఎమ్మెల్యే కూడా లేడు. అదే 2,97,659 ఓసీలుంటే వారికి మూడు సీట్లు ఇవ్వడం ఎంతవరకు న్యాయం? అసలు ఇంతమంది బీసీ జనాభా ఉన్నప్పటికీ వారికి సీట్లెందుకు కేటాయించలేదు? గెలవడం గెలవకపోవడం తర్వాతి ముచ్చట. ఇది అన్యాయం కదా. అంటే రాజకీయ పార్టీలు కొంతమంది తమకోసం పెట్టుకున్నారు కనుక బీసీలకు సీట్లు ఇవ్వలేదు. అసలు వీరి సంగతే వాళ్లకు పట్టదు. అదీకా కుండా మనం ఎన్నికల్లో పార్టీ గుర్తులకు మాత్రమే ఓటేస్తాం. అందువల్ల మనకు బీసీల సంఖ్య, బలం, జనాభా అనే సంగతులు మనకు తెలియవు. ఇదీ ఆయన విశ్లేషణ.

### నాయీ బ్రాహ్మణుల చరిత్ర

1947-2024 మధ్యకాలంలో నాయీ బ్రాహ్మణుల (మంగలి)కు చెందిన వారు ఎవ్వరూ మండలి, అసెంబ్లీ, పార్లమెంట్‌కు ఎన్నికవలేదు! అసలు వాళ్లకు అవకాశం కల్పిస్తేనే కదా? సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం రాష్ట్రంలో నాయీ బ్రాహ్మణుల జనాభా 309798. వీరిజనాభాలో సగం కంటే తక్కువ జనాభా వున్న వెలమ సామాజిక వర్గం నుంచి 14 మంది అసెంబ్లీకి వెళ్లారు. ఇ దేం విచిత్రం! తక్కువ జనాభా ఉన్న జాతులు క్రమంగా అంతరించి పోతాయన్నది అంబేద్కర్ సి ద్ధాంతం. కానీ ఇక్కడ అందుకు పూర్తి భిన్నంగా జరుగుతోంది. నిజానికి నాయీ బ్రాహ్మణుల రాజ్యపాలన చరిత్ర క్రీ.పూ. 362నాటిది. అదే సంవత్సరంలో మగధ సామ్రాజ్యాన్ని పరిపాలించిన చక్రవర్తి నాయీ బ్రాహ్మణుడే. ఆయన పేరు మహాపద్మానందుడు. ఆయన చక్రవర్తి ఎట్లా అయ్యాడంటే శిశునాగులు పరిపాలిస్తున్న కాలంలో వారికి క్షవరం, వైద్యపరమైన సపర్యలు చేయడానికి ఈ మహాపద్మనందుడు వుండేవాడు. ఈయన్ను శిశునాగులు ప్రతిరోజు అవమానించారు. చివరకు ఈ అవమానం భరించలేక తనవద్దనున్న కత్తితో ఆ కుటుంబాన్ని మొత్తాన్ని చంపేస్తాడు. తనను తాను చక్రవర్తిగా ప్రకటించుకొని, చుట్టుపక్కల రాజులను ఓడించి చక్రవర్తిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నా డు. ఆయన వద్ద లక్షకోట్ల కిలోల బంగారం వుండేదట. దాన్ని గంగానది గర్భంలో దాచిపెట్టాడన్నది చారిత్రక కథనం. కరీంనగర్ జిల్లా రామడుగు వద్ద ఇటీవల ఒక పు రాతన విగ్రహం బయటపడింది. ఇది మహాపద్మనందుడి కాలం నాటిది. అటువంటి చరిత్ర నా యీ బ్రాహ్మణులది. స్వాతంత్ర్యానికి పూర్వం వీరిని ఎస్సీ వర్గంగా నాటి బ్రిటిష్ ప్రభుత్వం గు ర్తించింది. స్వాతంత్ర్యానంతరం వీరిని జనరల్ కేటగిరీలోకి చేరిస్తే, అనంతరామన్ కమిషన్ సిఫారసు మేరకు వీరిని బీసీఎ గ్రూపులో కలిపారు. ఇదీ వారి చరిత్ర. తమిళనాడు ముఖ్యమంత్రిగా పనిచేసిన కరుణానిది ఒక నాయీ బ్రాహ్మణ కుటుంబానికి చెందినవాడు. అంటే ప్రస్తుత ముఖ్యమంత్రి స్టాలిన్ **నాయీబ్రాహ్మణుడు. మరి మన తెలంగాణలో మంగలివారి పరిస్థితేంటి?**

ప్రతి కులంలో ప్రతిభ అనేది దాగివుంటుంది. అటువంటి వారిని వెలికి తీసి ప్రాధన్యత ఇస్తే త ప్పక పైకొస్తారు. కానీ అగ్రకులాలు బీసీలను ఎదగనీయకుండా చేయడంతో వీరిలోని ప్రతిభ అణగారిపోయింది. తమ సామర్థ్యం తాము తెలుసుకోలేని దుస్థితికి దిగజారారు. ఈ దీన స్థితి నుంచి బయటపడి, రాజ్యాధికారం కోసం పోరాటం చేయడం, అందుకు అవసరమైన సామర్థ్యాన్ని, వనరులను పెంపొందింపజేసుకోవడం బీసీల తక్షణ కర్తవ్యమని తీన్మార్ మల్లన్న వారిలో చైతన్యాన్ని ఉద్దీప్తం చేస్తున్నారు. ఒక గట్టి బీసీ నేతగా తనను తాను నిరూపించుకునే ప్రయత్నం చేస్తు న్నారు. మరి బీసీల రాజ్యాధికార సాధనలో ఆయన ఎంతవరకు కృతకృత్యులవుతారన్నది కాలమే నిర్ణయించగలదు.




నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

ఆదివారం 2-02-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 260 రూ॥ 6.00






## దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి

- 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చేలా బడ్జెట్
- పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయి
- వికసిత్ భారత్ వైపు అడుగులు వేయిస్తుంది
- బడ్జెట్‌పై ప్రధాని మోడీ విశ్లేషణ

న్యూఢిల్లీ,నేటిధాత్రి:
నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ప్రధాని

6 లో



## మధ్య తరగతి ప్రజల డ్రీమ్ బడ్జెట్

- పేదలు, మధ్యతరగతితో పాటు ఉద్యోగులకు మేలు
- వివిధ కేటాయింపులతో తెలంగాణకు కూడా వాటా
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వివరణ

న్యూఢిల్లీ,నేటిధాత్రి:
కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన

6 లో

## కేంద్రం రైతు, పేద, మధ్యతరగతి అనటానికే బడ్జెటే సాక్ష్యం

ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రికి ధన్యవాదాలు : కేంద్ర మంత్రి బండిసంజయ్

6 లో





## దేశమంటే మట్టి కాదోయ్ .. దేశమంటే మనుషులోయ్

గురజాడ మాటలతో బడ్జెట్ ప్రసంగం చేసిన నిర్మలా సీతరామన్



## బడ్జెట్‌కు కేబినేట్ ఆమోదం

రాష్ట్రపతి ముర్మును కలిసి బడ్జెట్ ప్రతి అందచేత

న్యూఢిల్లీ,నేటిధాత్రి:
వార్షిక బడ్జెట్ 2025-26కు కేంద్ర కేబినెట్

7 లో




- రైతుల కోసం మరో కొత్త పథకం


# 2025-26 కేంద్ర బడ్జెట్
# రూ.50,65,345 కోట్లు

- రూ. 50,65,345 కోట్లతో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ రూపకల్పన
- వేతన జీవులకు ఊరట కలిగిస్తూ.. 12 లక్షల వరకు ట్యాక్స్ ఫ్రీ
- చిన్న తరహా పరిశ్రమలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం
- కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా
- 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్
- అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ
- సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు
- 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు అందచేత
- వరుసగా ఎనిమిదవసారి బడ్జెట్ ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ,నేటిధాత్రి:
వేతన జీవులకు ఊరట కలిగిస్తూ..చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సాహ మిస్తూ.. అన్నదాతలకు అండగా నిలిచేలా భరోసానిస్తూ...కేంద్ర ఆర్థిక

7 లో





## వేతన జీవులకు భారీ ఊరట

- 12 లక్షల వరకు పన్ను మినహాయింపు
- కొత్త ఆదాయచట్టంపై వచ్చే వారం బిల్లు
- బడ్జెట్‌లో ప్రకటించిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

7 లో

న్యూఢిల్లీ,నేటిధాత్రి:
కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మధ్యతరగతి, వేతన జీవులకు శుభవార్త చెప్పారు. కొత్త పన్నవిధానంలో రూ. 12 లక్షల ఆదాయం వరకు ఎటువంటి పన్నులు చెల్లించాల్సిన అవసరం ఉండదని ప్రకటించారు. దీంతోపాటు ఆ

## వైద్య విద్యార్థులకు శుభవార్త


- ఏటా పదివేల సీట్లు పెంచేలా ప్రతిపాదనలు
- రానున్న ఐదేళ్లలో 75వేల సీట్లక బడ్జెట్‌లో గ్యారెంటీ

న్యూఢిల్లీ,నేటిధాత్రి:
వైద్య విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ శుభవార్త చెప్పారు. దేశవ్యాప్తంగా వైద్య సీట్లను పెంచబోతున్నట్లు వెల్లడించారు. ఈమేరకు శనివారం ప్రకటించిన కేంద్ర బడ్జెట్‌లో ఆమె పేర్కొన్నారు. వచ్చే ఏడాది నుంచి సంవత్సరానికి కనీసం 10 వేలు చొప్పున పెంచేందుకు కేంద్రం సిద్ధమైందన్నారు. ఇలా రానున్న ఐదేళ్లలో 75 వేల మెడికల్ సీట్లు పెంచుతామని అన్నారు. మరోవైపు, దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం 23 ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీస్ (ఐఐటీ)కు కూడా

6 లో



## వికసిత్ భారత్ లక్ష్యంగా బడ్జెట్‌కు రూపకల్పన




- బడ్జెట్‌లోవ్యవసాయ, వైద్య రంగాలకు పెద్దపీట
- విద్యారంగానికి కూడా భారీగా కేటాయింపులు
- ఇన్‌కమ్ ట్యాక్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చాం
- మీడియా సమావేశంలో నిర్మలా సీతారామన్ వెల్లడి

న్యూఢిల్లీ,నేటిధాత్రి:
వికసిత్ భారత్ లక్ష్యంగా 2025-2026 ఆర్థిక సంవత్సర బ్జడెట్- రూపొందించామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. పార్లమెంట్లో బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ ఏడాది బడ్జెట్‌లోవ్యవసాయ, వైద్య రంగాలకు పెద్దపీట వేశామని తెలిపారు. విద్యారంగానికి కూడా భారీగా కేటాయింపులు చేశామన్నారు. ఇందులో ముఖ్యంగా 6 రంగాలకు అధిక

6 లో

## బడ్జెట్ పోలవరానికి రూ. 12,157.53 కోట్లు



అమరావతి,నేటిధాత్రి:
కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయింపును ప్రస్తావించారు. పోలవరానికి రూ. 12,157.53 కోట్లను కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. శనివారం 2025-26 వార్షిక బడ్జెట్‌ను కేంద్ర మంత్రి లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దాదాపు గంట 15 నిమిషాల పాటు కొనసాగిన బడ్జెట్ ప్రసంగంలో కీలక ప్రాజెక్టులపై నిధుల కేటాయింపును వెల్లడించారు. ఇందులో భాగంగా గతంలో ప్రకటించిన విధంగా పోలవరానికి నిధుల కేటాయింపును బడ్జెట్‌లో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడిగా ఉన్న పోలవరం ప్రాజెక్టును ఏలూరు, తూర్పు గోదావరి జిల్లాల మధ్య నుంచి వెళ్లే గోదావరి నదిపై బహుళార్ధక ప్రాజెక్టుగా నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు గత కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్ట్ హోదాను కల్పించింది. గత దశాబ్ద కాలంగా ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయి. 2024లో జరిగిన ఎన్నికల్లో ఏపీలో అధికారంలోకి వచ్చిన టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పార్టీలు ఘన విజయం సాధించాయి. దీంతో కేంద్రం లోని ఎన్డీయే కూటమిలో రాష్ట్రకూటమి కీలకంగా మారింది. గత ఏడు నెలలుగా కేంద్రం రాష్ట్రానికి ఆపన్న హస్తం అందిస్తూ వస్తుంది. ఇటీవల విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు రూ. 11,440 కోట్లను కేంద్రం ప్రత్యేక ప్యాకేజీ కింద ప్రకటించింది.

## బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం



- మొత్తంగా గుండుసున్నా చుట్టిన కేంద్రం
- ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ, మూసీలకు దక్కని నిధులు
- ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బడ్జెట్‌లో పెద్దపీట
- పార్లమెంటులో కేంద్రాన్ని నిలదీస్తామన్న సీఎం రేవంత్

6 లో

హైదరాబాద్,నేటిధాత్రి:
కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని.. దీనిపై పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా



## ఇదో దివాళాకోరు బడ్జెట్

- బుల్లెట్ గాయానికి బ్యాండేజీ వేసినట్లుంది
- బడ్జెట్‌పై ఎక్స్ వేదికగా రాహుల్ విమర్శలు

న్యూఢిల్లీ,నేటిధాత్రి:
బుల్లెట్ గాయాలకు బ్యాండ్- ఎయిడ్ చికిత్స లాంటిదని బడ్జెట్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల గాంధీ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటివేళ దేశ ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించేందుకు ఒక నమూనా మార్పు అవసరం ఉంది. కానీ, ఈ విషయంలో కేందప్రభుత్వం వద్ద ఆలోచనలు కరవయ్యాయి. ఈ బడ్జెట్ బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ చికిత్స లాంటిది' అంటూ రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా విమర్శలు గుప్పించారు. ఎన్డీయే కూటమి వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌పై లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈసారి కూడా పేదలు, సామాన్యులకు ఎందులోనూ ఊపశమనం కల్పించలేదన్నాయి. తమ కూటమి అధికారంలో ఉన్నందున బిహార్‌పై అధికంగా వరాలు కురిపించిందని విమర్శించాయి. ఇది కేవలం రాష్ట్రంలో ఎన్నికల సమయం సమీపిస్తున్నందున కేంద్రంలోని భాజపా పన్నుతున్న కుట్రేనంటూ ఆరోపించాయి. మరోవైపు, ఈ బ్జడెట్‌పై ప్రధాని మోదీ సహా భాజపా నేతలంతా ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇది సామాన్యుల బడ్జెట్ అంటూ ఆర్థిక మంత్రి నిర్మలమ్మను కొనియాడారు. ఇలాంటి సమయంలో దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఉన్నదని, కానీ ప్రభుత్వం దివాళాకోరు ఆలోచనలు చేస్తున్నదని ఆయన మండిపడ్డారు.


## బీజేపీతో సీఎం రేవంత్ చీకటి ఒప్పందం



- బడ్జెట్‌లో అన్యాయం జరిగినా నిలదీయలేరు
- తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెట్టిన జాతీయ పార్టీలు
- బడ్జెట్ కేటాయింపులపె ఘాటుగా స్పందించిన కేటీఆర్

హైదరాబాద్,నేటిధాత్రి:
జాతీయ పార్టీలు ఎప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేవని మరోసారి కేంద్ర బడ్జెట్‌తో మరోసారి రుజువైందని

6 లో



## వికసిత భారత్‌కు బడ్జెట్ తోడ్పాటు

- ప్రజలకు మేలు చేకూర్చేలా కేటాయింపులు
- ఉద్యోగవర్గాలకు ఊరటనిచ్చేలా ఇన్‌కమ్ ట్యాక్స్
- బడ్జెట్‌పై చంద్రబాబు హర్షం

అమరావతి,నేటిధాత్రి:
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు

6 లో

## మరోసారి తెలంగాణ ప్రజలను నిరాశపరిచిన బడ్జెట్



కేంద్ర బడ్జెట్ పై స్పందించిన: బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర

"నేటిధాత్రి" హైదరాబాద్, ప్రతినిధి:
పార్లమెంట్ లో వరుసగా 8వ సారి జాతీయ

8 లో

## బడ్జెట్‌లో కొన్ని రాష్ట్రాలకే ప్రాధాన్యం

- దేశ సమ్మిళిత వృద్ధి ఏమాత్రం పట్టించుకోలేదు
- ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు మాత్రమే వరాలు
- నిధులు తేవడంలో సీఎం రేవంత్ ఘోర వైఫల్యం : మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్,నేటిధాత్రి:
దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్.. దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశ పెట్టడం బాధాకరం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌పై హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు.



2025-26 బడ్జెట్ తన రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప,

7 లో

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
02-02-2025 ఆదివారం

# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ కాఖీలకు రిమాండ్

**అన్నమయ్య/మదనపల్లి, (నేటిధాత్రి) :** అన్నమయ్య జిల్లా, మదనపల్లె నియోజకవర్గం లోని రామసముద్రంలో లారీ ఓనర్ దగ్గర లంచం తీసుకుంటూ గురువారం రాత్రి ఏసిబికి పట్టుబడ్డ మదనపల్లె రూరల్ సర్కిల్ సీఐ రమేష్, రామసముద్రం ఎస్ఐ వెంకటసుబ్బయ్య లను రిమాండుకు తరలించినట్లు కడప ఏసిబి ఏఎస్పీ విజయకుమారి శుక్రవారం రాత్రి తెలిపారు. పుంగనూరు - రామసముద్రం రోడ్డులోని ఏటవాకిలి వద్ద ఈ నెల 22న లారీ బైకును ఢీకొని ఇద్దరు రామసముద్రం వ్యక్తులు మృతి చెందిన కేసులో, లారిని విడిపించడానికి ఎస్ఐ వెంకటసుబ్బయ్య,సీఐ రమేశ్‌లు తిరుపతికి చెందిన లారీ ఓనర్ మనోజ్ వద్ద రూ. 70వేలు డిమాండ్ చేశారు.

బాధితుడు ఏసిబిని ఆశ్రయించగా ఎసిబీ రంగంలోకి దిగి రామసముద్రంలో గురువారం రాత్రి ఎస్ఐ, సీఐలను ఎసిబీ అధికారులు రాత్రి అరెస్టు చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించారు.

# పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడికి ఘనంగా సన్మానం

**వనపర్తి నేటిధాత్రి :** వనపర్తి జిల్లా బలిజపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో తెలుగు పండితునిగా పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు మొల్గర చంద్రశేఖర్ పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ నేతలు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పలస రమేష్ గౌడ్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బండారు కృష్ణ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఆర్ఎంపీ డాక్టర్ దానియల్ ఎస్పై ఆంజనే ఆంజనేయులు సూర్య కుమార్ తదితరులు ఉన్నారు ఈసందర్భంగా రమేష్ గౌడ్ బండారు



కృషి మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులు మొల్గర చంద్ర శేకర్ పిల్లలకు విద్య బోధన చేసి నందుకు వారు ఉన్నత విద్య కు వెల్లి న వారు చెప్పిన విద్య ను మరచి పోరని అన్నారు ఈకార్యక్రమంలో హైదరాబాద్ పోలీసు ఎస్పై అంజనేయులు ఆర్ ఎంపీ డాక్టర్ దానెల్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ క్రీడాకారులు.. అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి



**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి.**

**మహబూబ్ నగర్/నేటిధాత్రి :** మహబూబ్ నగర్ ప్రతిష్టను పెంచాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అంతర్జాతీయ ఓపెన్ కరాటే పోటీలకు ఎంపికైన క్రీడాకారులను ఉద్దేశించి అన్నారు. ఈ నెల 6 నుంచి 9వ తేదీ వరకు విశాఖపట్నంలోని రాజీవ్ గాంధీ పోర్ట్ ఇండోర్ స్టేడియంలో జరగనున్న అంతర్జాతీయ ఓపెన్ కరాటే పోటీలకు ఎంపికైన మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన 10 విద్యార్థులను స్థానిక ఆర్ %డ% బి గెస్ట్ హౌస్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని, మంచి ఫలితాలు సాధించి, భవిష్యత్తులో మీరంతా ఆసియా క్రీడలు, ఒలింపిక్ క్రీడలలో సైతం దేశానికి ప్రాతినిధ్యం వహించాలని ఆయన ఆకాంక్షించారు. క్రీడలతో పాటుగా.. చదువుల్లో కూడా మంచిగా రాణించాలన్నారు. మహబూబ్ నగర్ విద్యా నిధి నుంచి రూ. 25 వెల్ ఆర్థిక సహాయాన్ని క్రీడాకారుల ఖర్చుల నిమిత్తం అందజేయనున్నట్లు ఆయన హామీ ఇచ్చారు. కోచ్ జహంగర్ పాషా, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కౌసర జహాన్, అవేజ్, అహ్మద్, సదుల్లా, రాఘవేందర్, ఫయాజ్, మోయిాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7 సభను విజయవంతం చేయాలి

**మిట్టపల్లి సురేందర్ అంబాల చంద్రమౌళి మాదిగ**



**భూపాలపల్లి, నేటిధాత్రి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్ పి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి మాదిగ అధ్యక్షతన ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి నంది అవార్డు గ్రహీత మిట్టపల్లి సురేందర్ ముఖ్య అతిథిగా హాజరైనారు అనంతరం ఫిబ్రవరి 7న జరిగే వేల గొంతుకల లక్ష డప్పుల మహాసభ పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ సాధనకై ఈనెల 7 న వేల గొంతులు లక్ష డప్పుల మహాసభ హైదరాబాదులో నిర్వహించడం జరుగుతుంది కావున ఈ సభకు ప్రతి ఈ ఒక్కరు మాదిగ బిడ్డలు సిర్ర చిటిక డప్పులతో కదిలి రావాలి మన కోసం గత 30 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగ మన కలను నిజం చేయడానికి ఏబిసిడి వర్గీకరణ సాధనకై మన బిడ్డల యొక్క భవిష్యత్తు కోసం రిజర్వేషన్ తీసుకురావడానికి పోరాటం చేస్తున్నారు కావున మనం ఆ ఒక్కరోజు కులాలకు అతీతంగా ఫిబ్రవరి 7న జరిగే వేల గొంతులు లక్ష డప్పుల మహాసభకు తరలివెళ్లి సభను విజయవంతం చేయాలి ఈ కార్యక్రమంలో గోల్కొండ బుచ్చన్న పుల్ల శ్రీనివాస్ నోముల శ్రీనివాసు అంబాల అనిల్ కుమార్ భద్రయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయండి

**యుద్ధభేరి మహాసభకు బీసీలు దండెత్తి రావాలి**

**పాలకుర్తి, నేటిధాత్రి :** ఫిబ్రవరి 2న హనుమకొండలోని ఆర్ట్స్ %డ% సైన్స్ కళాశాల మైదానంలో జరుగు బీసీ రాజకీయ యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ తెలంగాణ బిసి గ్రాడ్యుయేట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు, నిరుద్యోగ జేఏసి కన్వీనర్ డాక్టర్ మేడారపు సుధాకర్ ఆధ్వర్యంలో పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో యుద్ధభేరి పోస్టర్లను ఆవిష్కరించి, నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ ఇంటలెక్చువల్ ఫోరం స్టేట్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ కూరపాటి రమేష్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ దుస్స శివశంకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్ లు మాట్లాడుతూ రాజకీయ యుద్ధభేరి మహాసభకు స్థానిక సంస్థల్లో 42 శాతం వాటా కోసం, బిసి బిడ్డల పొట్టకొడుతున్న ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ రద్దు కోసం, బీసీ కులాల రక్షణ కోసం బీసీ యాక్ట్



సాధన కోసం బిసిలందరూ దండెత్తి తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పులి గణేష్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పెనుగొండ రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ చందా మల్లయ్య, ముదిరాజ్ మహాసభ మండల ప్రధాన కార్యదర్శి మామిండ్ల లక్ష్మణ్, వడ్డెర సంఘం మండల అధ్యక్షులు బొమ్మిశెట్టి ఎల్లేష్, నాయీ బ్రాహ్మణ సంఘం మండల ఉపాధ్యక్షులు జంపాల కృష్ణ, పద్మశాలి సంఘ టౌన్ అధ్యక్షులు చిలకమారి వెంకటేశ్వర్లు, కాటబత్తిని రమేష్, పెనుగొండ వెంకటేశ్వర్లు, సమ్మయ్య, కామారపు సునీల్, చిలకమారి శ్రీధర్, ఎనగందుల శ్రీనివాస్, పెనుగొండ సోమశేఖర్, వల్లాల సునీల్, అంజి, తదితర కులసంఘ నాయకులు పాల్గొన్నారు.

# స్నేహ చికెన్ కంపెనీ యాజమాన్యంపై..కేసు నమోదు చేయాలి

**వనపర్తి/ నేటిధాత్రి :** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నీటి దోపిడీ చేస్తున్న స్నేహ చికెన్ పరిశ్రమ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వారిని జైల్లో పెట్టాలని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం కొత్తకోట మండలం కానాయపల్లి శంకరసముద్రం రిజర్వాయర్ దగ్గర స్నేహ చికెన్ పరిశ్రమ అక్రమంగా నీటిని తరలిస్తున్న ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ స్నేహ కంపెనీ మాయాజాలం అబ్రకదబ్రా మాదిరిగా ఉందని, శంకరసముద్రం కట్ట కింద భారీ అండర్ గ్రౌండ్ ట్యాంకు నిర్మాణం ఏర్పాటు చేసుకుని, అది ఉన్నది తెలియకుండా పైన భవనం నిర్మించడం చూస్తుంటే స్నేహ కంపెనీ అక్రమాలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుస్తోందన్నారు. కంపెనీ బోర్లు వేసుకోవడానికి కట్ట కింద.. తూము దగ్గరే స్థలం దొరికిందా? బోర్ల ద్వారా తరలించాలనుకుంటే తూము దగ్గరే ఎందుకు.. అడ్డాకుల మండలంలో చెరువులే లేవా? అని ప్రశ్నించారు. 2023 సెప్టెంబర్ లోనే నీటి తరలింపు గడువు పూర్తయినా.. ఇంకా రోజుకు 10 లక్షల లీటర్ల చొప్పున శంకరసముద్రం నుంచి అక్రమ తరలింపు చేస్తున్నారని, అనుమతులు ఉన్న సమయంలోనూ నీటిని నిల్వ చేయడం నిబంధనలకు విరుద్ధమన్నారు. ఇప్పటికే ప్రభుత్వ భూములు ఆక్రమించడం, అధికారులు, నాయకులకు విలాసవంతమైన విందులో అందించడం, కంపెనీ ద్వారా పెద్దమొత్తంలో వాతావరణ కాలుష్యం ఏర్పడటం వంటి ఎన్నో అక్రమాలు కంపెనీ చేస్తోందని ఆ విలాసవంతమైన ప్రాంతంలో విందులకు ఆశపడి అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ.. లంచాలు పుచ్చుకుంటున్నారని తీవ్రంగా ఆరోపించారు. ఇంత అడ్డగోలుగా వ్యవహరిస్తున్న కంపెనీపై అధికారులు, ప్రజాప్రతినిధులు ఎందుకు చర్యలకు ఉపక్రమించడం లేదని, ఇరిగేషన్ నిబంధనల ప్రకారం ముందు తాగు నీరు.. ఆ తర్వాత సాగునీరు.. తర్వాతనే కంపెనీలకు



నీరివ్వాలని, కానీ రైతులకు నీరివ్వకుండా ప్రభుత్వ అనుమతులు లేకుండా కంపెనీ నీరు తరలిస్తుంటే.. అండర్ గ్రౌండ్ ట్యాంకుల్లో స్టోర్ చేసుకుంటే చర్యలేవి అని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కట్ట కింద ఇలాంటి నిర్మాణానికి ఎవరు అనుమతిచ్చారు? బఫర్ జోన్ కంపెనీకి వర్తించదా? ఒకవేళ అధికారులు కంపెనీకి సహకరించడం లేదంటే.. ఆ భవనాన్ని కూల్చి భవనం కింద ఏముందో తేల్చాలని డిమాండ్ చేశారు. రైతులు మాత్రం తమ పంటలకు నీరందక పంట మాత్రమే శంకరసముద్రం కింద సాగు చేస్తున్న దుస్థితి నెలకొందని, ఈ విషయం సీఎం దృష్టికి తీసుకెళ్తానన్నారు. అన్ని వర్గాల రైతులతో భూములు తీసుకుని, అందరికీ చికెన్ అమ్ముకుంటూ వేల కోట్ల రూపాయలు సొమ్ము చేసుకుంటున్న కంపెనీ యాజమాన్యం ఒకే కులం వారికి ఉద్యోగాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులకు ఫ్లెక్సీలు కట్టి, వారి కార్యక్రమాలు వాట్సాప్ గ్రూపుల్లో ఫార్వర్డ్ చేస్తూ... జెండాలు మోస్తూ...నాయకులకు జిందాబాదులు కొడుతూ...ఓట్లు వేయించేది పేదవర్గాల పిల్లలేనని, కానీ స్నేహ కంపెనీలో ఉద్యోగాలు మాత్రం ఒకే కులం వారికి ఇస్తూ... పేద వర్గాల వారికి ఇవ్వకుంటే ఏ నాయకుడు కూడా మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. కంపెనీ అక్రమాల మీద పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్, ఢిల్లీ జాతీయ మానవ హక్కుల కమిషన్ కు వెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్న గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్ గౌడ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, నాయకులు రాఘవేందర్, దేవర శివ, నక్క రాములు యాదవ్, మ్యాదరి రాజు, గౌతమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లంకుంట్ల శ్రీ లక్ష్మీనరసింహా స్వామికి ప్రత్యేక పూజలు



**చిల్పూర్ (జనగాం), నేటిధాత్రి :** చిల్పూర్ మండలంలోని చిన్న పెండ్యాల గ్రామంలో మల్లంకుంట్ల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి శనివారం ప్రత్యేక పూజలను అర్చకులు ఎల్లంబట్ల కరుణాకర శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజల్లో పాల్గొని భగవంతున్ని తరించారు. ఇందులో భాగంగా నిర్వాహకులు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రతిరోజు ధూప దీప నైవేద్యాలతో పాటు ప్రత్యేక పూజలు ఘనంగా జరుగుతాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు రామడుగు బుచ్చి కొమురయ్య, భీమగోని మొగిలి, కొత్తపెల్లి యాకరాజు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బత్తుల రాజన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**తిరుపతి,చంద్రగిరి (నేటిధాత్రి) :** ఫిబ్రవరి 1వ తేదీ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ ను అవ్వ, తాత, వికలాంగులకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా చంద్రగిరి మండలం పరిధిలోని ముంగిలపట్టు పంచాయతీ కొంగరవారిపల్లిలో అధికారులు,కూటమి పార్టీ మండల నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ఫిబ్రవరి 1వ తేదీన కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమం 100% పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. పెన్షన్ దారులు ఇంటి వద్దనే ఉండి పెన్షన్ తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కోరారు. ప్రజల కష్టాలను, సమస్యలు తెలిసినవారు కాబట్టే మా పెద్దాయన నారా



చంద్రబాబు నాయుడు ప్రతి నెల 1వ తేదీన క్రమం తప్పకుండా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరిగుతుందని తెలిపిన ఎమ్మెల్యే పులివర్తి నాని కక్షపూరితమైన రాజకీయాలకు తావు లేకుండా చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# కాంస్య పథకం సాధించిన నాగర్ కర్నూల్ ఎస్పీ గైక్వాడ్

**నాగర్ కర్నూల్/ నేటిధాత్రి :** రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు కరీంనగర్‌లో జరుగుతున్నాయి. ఈ క్రీడాపోటీలలో నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పాల్గొన్నారు. క్రీడా పోటీలలో భాగంగా టెన్నిస్ విభాగంలో జిల్లా తరఫునుంచి పాల్గొన్న ఎస్పి మెరుగైన ప్రతిభకనబరిచి రాష్ట్రస్థాయిలో కాంస్య పథకాన్ని సాధించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలు, పోలీస్ అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ.. అభినందనలు తెలిపారు.



# నగరంలో సుందరీకరణ పనులు త్వరగా పూర్తి చేయండి

**కమిషనర్ ఎన్.మౌర్య..**

**తిరుపతి, (నేటిధాత్రి) :** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని డివైడర్లు, కూడళ్ళలో జరుగుతున్న సుందరీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్, స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం నగరంలోని సుబ్బలక్ష్మి కూడలి, రామానుజ కూడలి, లీలామహల్ కూడలి, తదితర ప్రాంతాల్లో సుందరీకరణ పనులు, గొల్లవానిగుంటలో క్రికెట్ స్టేడియం పనులను, పాత మునిసిపల్ కార్యాలయం స్థానంలో నూతనంగా నిర్మిస్తున్న సిటీ ఆపరేషన్ సెంటర్ నిర్మాణ పనులను ఇంజినీరింగ్, స్మార్ట్ సిటీ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని కూడళ్లు, డివైడర్ల లో రంగు రంగుల పూల మొక్కలు నాటి,



పచ్చదనం పెంచాలని అన్నారు. అన్ని చోట్ల గోడలకు అందమైన చిత్రాలు, పెయింటింగ్ వేయించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గొల్లవానిగుంట వద్ద నిర్మించిన క్రికెట్ స్టేడియం ను పరిశీలించారు. పెండింగ్ ఉన్న పనులు అన్ని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. అలాగే ప్రహరీ గోడలకు రంగులు వేయించి,చుట్టూ మొక్కలు నాటాలని సూచించారు. పాత మునిసిపల్ కార్యాలయం స్థానంలో నిర్మిస్తున్న సిటీ ఆపరేషన్ సెంటర్ ను పరిశీలించి గడువులోపు నాణ్యతతో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో మార్పులు, చేర్పులు సూచించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ చంద్రశేఖర్, డి.ఈ.లు రాజు, రమణ, ఏఈకామ్ ప్రతినిధులు బాలాజి,అనిల్, అఫ్కాన్స్ సంస్థ ప్రతినిధి స్వామి, తదితరులు ఉన్నారు.

# జిల్లా ఇన్ చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో డాలర్స్ దివాకర్ రెడ్డి భేటీ

**తిరుపతి, శ్రీకాళహస్తి (నేటిధాత్రి):** తిరుపతి జిల్లా ఇన్ చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ ను టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, డాలర్స్ గ్రూప్ అధినేత డాక్టర్ సి దివాకర్ రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. సామాజిక పింఛన్ల పంపిణీలో భాగంగా మంత్రి శ్రీకాళహస్తి నియోజకవర్గం పర్యటనకు విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ తో కలసి డాలర్స్ దివాకర్ రెడ్డి మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి తో కలిసి సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రాజకీయాలు, పార్టీ అభివృద్ధి, కార్యకర్తల సంక్షేమం తో



పాటు పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం మరో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తో దివాకర్ రెడ్డి భేటీ అయ్యారు..

# నమ్మకంతో వ్యాపారం చేయండి

**సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే**


**మహబూబ్ నగర్ జిల్లా, నేటి ధాత్రి :** నమ్మకంతో వ్యాపారం చేయాలని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ యజమాన్యానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన సౌత్ ఇండియా షాపింగ్ మాల్ షాప్ ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ ప్రజలు అందరినీ ఆదరిస్తారని, ఇక్కడి జిల్లా ప్రజలకు మీరు మంచి సేవలు అందించాలని ఆయన సూచించారు.



ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా షాపింగ్ మాల్ యాజమాన్యం వెంకటేశ్వర్లు, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో బట్టల వ్యాపారి ఆత్మహత్య

**జగిత్యాల జిల్లా , నేటిధాత్రి :** ఆర్థిక సమస్యలతో జగిత్యాల పట్టణానికి చెందిన గుండేటి దేవేందర్,అనే వ్యక్తి ఈరోజు ఉదయం ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. జగిత్యాల పట్టణంలోని టాక సంధిలో నివాసముంటున్న దేవేంద ర్, ఆర్థిక ఇబ్బందులతో బాత్రూంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మొదట్లో బట్టల వ్యాపారం చేసుకునే



దేవేందర్ కు ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ కావడంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నట్టు తెలిసింది, పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# కో ఆప్షన్ సభ్యుడు ఇర్ఫాన్ కి మజీద్ కమిటీ సన్మానం

**భూపాలపల్లి, నేటిధాత్రి :** భూపాలపల్లి మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ ఇర్ఫాన్ కి మసీద్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడిగా ఐదు సంవత్సరాలు పదవీకాలం కొనసాగించి మాకు అనేక సేవా కార్యక్రమం చేయడం జరిగిందని వారు అన్నారు ఈద్గాలో ప్రహరీ గోడ, రంజాన్,బక్రీద్ నమాజ్ చేయు ప్రాంతంలో నూతన మెంబర్ వాల్ నిర్మాణం గత 35 సంవత్సరాలుగా భూపాలపల్లి ఈద్గాలో రంజాన్ బక్రీద్‌లకు అవసరమగు టెంట్లు, సౌండ్ సిస్టం, పరదాలు, త్రాగునీళ్లు, వాటర్ ట్యాంకర్, తదితర వసతులు పండుగలకు ఏర్పాటు చేయాల్సిందిగా గత సర్పంచుల వద్ద గత పాలకవర్గ సభ్యుల వద్ద మసీదు కమిటీ ముస్లిం లు ఎన్నిసార్లు విన్నవించుకున్నప్పటికీ ఏర్పాట్లు చేసేవారు కాదు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గెలిచిన తర్వాత మున్సిపాలిటీ కమిషనర్ పాలకవర్గ సభ్యుల సహకారంతో ఈద్గా ప్రాంతంలో భారీ ఏర్పాట్లకు, నా వంతుగా కృషి చేయడం



జరిగింది. అదే కాకుండా ముస్లిం మైనార్టీ నిరుపేద యువతి యువకుల వివాహాలకు, ఇతరాత్ర శుభ కార్యాలకు షాది ఖానా (ఫంక్షన్ హాల్) నిర్మాణానికి తాసిల్దార్ మొహమ్మద్ ఇక్బాల్ సహకారంతో ఒక ఎకరా స్థల సేకరణకు కృషి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా జామ మస్జిద్ అబ్బాసియా మస్జిద్ అధ్యక్షులు మహమ్మద్ హబోద్దిన్, వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ హఫీజ్ మాజీ అధ్యక్షులు సయ్యద్ షఫీ, మహమ్మద్ సాబీర్ ఖాన్ మైనార్టీ నాయకులు యాకుబ్, మొహమ్మద్ సాజిద్, మొహమ్మద్ మహబూబ్, మజీద్ ఇమామ్ మహుజన్ తదితరులు పూలమాల శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

# క్రిష్ణారెడ్డి కుటుంబీకులను పరామర్శించిన ఎమ్మెల్యే



**చిత్తూరు,పెద్ద పంజాణి, (నేటిధాత్రి) :** చిత్తూరు జిల్లా పెద్దపంజాణి మండలం తుర్లపల్లి పంచాయతీ నగిరేపల్లికి చెందిన సీనియర్ నాయకులు క్రిష్ణారెడ్డి వారం రోజుల క్రితం గుండెపోటుకు గురై ఆకస్మికంగా మృతి చెందారు. దీంతో పలమనేరు శాసన సభ్యులు శనివారం నగిరేపల్లికి చేరుకొని మృతుని కుటుంబీకులను ఆయన పరామర్శించారు. పార్టీ కోసం క్రిష్ణారెడ్డి చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ సందర్బంగా వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన భరోసా కల్పించారు. ఈ సంతాప కార్యక్రమంలో నాయకులు రోజా రెడ్డి, నాగరాజు రెడ్డి, మణి, బాలాజీ తదితరులు ఉన్నారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
02-02-2025 ఆదివారం

# ముత్తమ్మకు మాజీ ఎమ్మెల్యే పెద్ది నివాళులు

**నర్సంపేట, నేటిధాత్రి :**
నర్సంపేట మున్సిపాలిటీ 19 వార్డుకు చెందిన స్వాతంత్ర సమరయోధుడు కీసరి ముత్తయ్య సతీమణి ముత్తమ్మ అనారోగ్యంతో మృతి చెందగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ కౌన్సిలర్స్ , క్లస్టర్



బాధ్యులు, వార్డు అధ్యక్షులు, యూత్ కమిటీ బాధ్యులు, పట్టణ కమిటీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మార్కండేయ కాలనీ అభివృద్ధికి సహకరిస్తాం

**నర్సంపేట, నేటిధాత్రి :**
పద్మశాలీల ఆరాధ్య దైవం మార్కండేయుని జయంతి సందర్భంగా నర్సంపేట మార్కండేయ కాలనీలో కాలనీవాసులకు అధ్యక్షులు పెండెం శివానంద్ ఆధ్వర్యంలో మార్కండేయులు చిత్రపటం, వంశవృక్షాన్ని డాక్టర్ మార్త రమేష్ వితరణ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ భక్త మార్కండేయడి లాంటి మహనీయుడి జయంతి వేడుకలను కులబాంధవుల సమక్షంలో జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. మార్కండేయ కాలనీ సొంత నిధులతో కాలనీ అభివృద్ధి చేసుకోవడం హర్షించదగ్గ విషయమని అన్నారు. మార్కండేయ కాలనీ ప్రతిష్టించే మార్కండేయుని దేవాలయానికి తన వంతు సహాయం ఉంటుందని పేర్కొన్నారు. కుల బాంధవులు ఐక్యతగా ఉంటే రానున్న స్థానిక ఎన్నికల్లో విజయం



సాధించచ్చని సూచించారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అసోసియేట్ అధ్యక్షులు దుస్స శివశంకర్, రాష్ట్ర కార్యదర్శి వలపదాసు శ్యామ్, మార్కండేయ కాలనీ కార్యదర్శి సుభాష్, యువజన సంఘం కార్యదర్శి పర్స శ్రీధర్, తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తక్కలపల్లి ఉమా, సర్వాపురం కార్యదర్శి సిరిమల్లె నరేందర్, పాషికంటి రమేష్, గొల్లపల్లి మల్లేశం, మార్త మహాలక్ష్మి తో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఐనవోలులో పారిశుద్యంపై పట్టింపేది..?


- ఆలయ ప్రహరీని ఆనుకొని కుళ్ళిన కుక్క కళేబరం.
- దుర్గంధం వెధజల్లుతున్న నిత్యం ప్రజలు తిరిగే ప్రాంతం.
- అటు ఆలయ సిబ్బంది..ఇటు గ్రామ పంచాయతీ సిబ్బంది.. నిత్యం పరిశుధ్య పనులు..?
- అయినా పట్టు(ట్టించు)కోని అధికారులు.

**ఐనవోలు, నేటిధాత్రి :**
ఐనవోలు మల్లికార్జున స్వామి ఆలయం నుండి నంది విగ్రహం వరకు నిత్యం ప్రజలు తిరిగే ప్రాంతం అది. భక్తులు గ్రామస్తులు నిత్యం అదే దారి గుండా ప్రయానిస్తుంటారు. కానీ అదే దారిలో గత రెండు రోజులుగా ఓ శునకం చనిపోయి కుళ్ళుపోయి దుర్గంధం వెధజల్లుతున్నా, పట్టించుకున్న నాధుడు లేడు. పారిశుద్యం పేరుతో నిత్యం అటు ఆలయ సిబ్బంది ఇటు గ్రామ పంచాయతి సిబ్బంది నిత్యం పని చేస్తున్నా, కుళ్ళిన వ్యర్థాన్ని గుర్తించి తొలగించడం లేదు. అంటే పారిశుద్యంపై గ్రామ పంచాయతీ సిబ్బందికు ఎంత పట్టింపు ఉందొ అర్థం అవుతుంది. గ్రామ పంచాయతీ పాలక వర్గం లేకపోవడం అధికారం చెలాయిస్తూన్న అధికారులు, సిబ్బందిని అజమాయిషీ చేయడంలో విఫలం అవుతున్నారు అనడంలో అతిషయోక్తి లేదు. పనుల పేరుతో ఫోటోలకు పోజులు ఇస్తూ సొంత వ్యాపార పనులు చేసుకుంటూ, గ్రామ ప్రజలు సమస్యలపై పిర్యాదు చేసిన పంచాయితీ సిబ్బంది పట్టించుకోరన్న అపవాదు ప్రజల నుంచి బలంగా వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా పరిశుద్యం విషయంలో అటు పట్టించుకోవాల్సిన అధికారులు పని చేయాల్సిన సిబ్బంది పనితీరులో డొల్లతనం మరోసారి బయట పడింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి శునక కళేభరాన్ని తొలగించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



### పారిశుద్యం విషయంలో జవాబుదారీతనం ప్రదర్శించిన ఎస్సై. పలువురి ప్రశంస..

సంక్రాంతి సందర్భంగా ఐనవోలులో మూడు నెలల పాటు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఇందులో భాగంగా ఇతర ప్రాంతాల నుంచి జాతరకు వచ్చే భక్తుల వాహనాలను పార్కింగ్ చేయడం ప్రతీ ఏటా కత్తిమీద సాములా తయారు అయ్యింది. ఇన్నాళ్లు పాలకులు ఆదాయ మార్గాలపైనే దృష్టిసారించారు కానీ, భవిష్యత్ లో భూమి ధరలు పెరిగి పార్కింగ్ చేయడానికి స్థలం లేకుండా పోతుందన్న విషయాన్నీ గ్రహించడంలో అన్ని పార్టీల పాలకులు విఫలం అయ్యారు. తద్వారా జాతరకు వచ్చిన వాహనాలను పార్కింగ్ చేయడానికి పోలీసులు ప్రయివేట్ వ్యక్తుల భూములు అడిగితే, వాహనాలు పార్కింగ్ చేసి భక్తులు విడిచిన వ్యర్థాలతో జాతర తర్వాత తిప్పలు పడాల్సి వస్తుందని ఆ రైతులు భూమి ఇవ్వడానికి ముందుకు రాకపోయినా, ఎలాగోలా పోలీసులు ప్రయివేట్ వ్యక్తులను ఒప్పించి భూమిని తాత్కాలికంగా చదును చేసి భక్తుల వాహనాలకు అందుబాటులో ఉంచారు. జాతర తర్వాత ఇచ్చిన మాట ప్రకారం ఐనవోలు ఎస్సై శ్రీనివాస్ గురువారం పార్కింగ్ కు కేటాయించిన స్థలాల్లో ఉన్న వ్యర్థాలను జె.సి.బి సాయంతో తొలగించి చెత్త చెదారం అంతా తగులబెట్టిం చారు. అంతేగాక గ్రామాల్లో యువత మద్యం, మత్తు పదార్థాలకు బానిస కాకుండా క్రీడల వైపు మల్లించడానికి ఇదే స్థలంలో ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్సై తెలిపారు. ఇలా జవాబుదారీతనంతో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం భూమిని శుభ్రం చేసి ఇవ్వడమే గాక యువత మానసిక ఉల్లాసం కొరకు క్రీడా పోటీలను నిర్వహించాలన్న ఎస్సై ఆలోచనను పలువురు ప్రశంశిస్తున్నారు..



### నేటిధాత్రి కథనానికి స్పందన..

పరిశుద్యం పై పట్టింపేది దుర్గంధం వెదజల్లుతున్న శునక కళేబరం అన్న శీర్షికతో గురువారం నేటిధాత్రి పత్రికలో ప్రచురించిన కథనానికి గ్రామ పంచాయతీ అధికారుల నుంచి స్పందన వచ్చింది. శనివారం ఉదయం ఆలయ ప్రహరీకి పక్కన చనిపోయి దుర్గంధం వెధజల్లు తున్న కుక్క శవానికి గ్రామ పంచాయతీ సిబ్బంది నిప్పు పెట్టి తగులబెట్టడం జరిగింది. అంతేకాకుండా ఆలయ ముఖ ద్వారం నుంచి సెంటర్ లో ఉన్న నంది విగ్రహం వరకు రోడ్డుకి ఇరువైపులా చెత్త చెదరాన్ని ఊడ్చిన పంచాయతీ సిబ్బంది దోమలు ఈగలు వాలకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లటం జరిగింది. ప్రజా జీవనానికి ఇబ్బందులను కలిగించే సమస్యలు కనిపెట్టి వాటిని ప్రచురించటం ద్వారా అధికారుల్లో చలనాన్ని కలిగించి తద్వారా సమస్య పరిష్కారం అయ్యేలా చేసిన నేటిధాత్రి దిన పత్రిక కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా భక్తమార్కండేయ జయంతి

**కాశీబుగ్గ, నేటిధాత్రి :**
వరంగల్ తూర్పు, కాశిబుగ్గ చౌరస్తాలో, కాశిబుగ్గ అఖిలభారత పద్మశాలి కుల బాంధవులు మరియు కాశిబుగ్గ మిత్రమండలి ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి, అన్న ప్రసాద వితరణ 3000 మందికి చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గుండు ప్రభాకర్, ఆడెపు రవీందర్, సాంబారి సమ్మారావు, గుండేటి నరేంద్ర కుమార్, వడ్నాల నరేందర్, బయ్య స్వామి, గుల్లపల్లి రాజకుమార్, గుండేటి కృష్ణమూర్తి, ముల్క సురేష్, వేముల నాగరాజు, వంగరి రాంప్రసాద్, క్యాతం రంజిత్, మాటేటి విద్యాసాగర్, ఆడెపు సదానందం, సాంబారి మల్లేశం, వంగరి రవి,



దాసిశివకృష్ణ, దుస్సా కృష్ణ, కుసుమ సారంగపాణి, మండల చందు, కోడం శరత్, మామిడి ఈశ్వరయ్య, బండారి శ్రీనివాస్, ఆకేనావెంకటేశ్వర్లు కాశీబుగ్గ పద్మశాలి కుల బాంధవులు కాశీబుగ్గ మిత్రమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ ఓటర్లు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తారు

### డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఎన్నికల అబ్జర్వర్

**హనుమకొండ, నేటిధాత్రి :**
న్యూఢిల్లీ (01-02-25) సీమపూరి నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి రాజేష్ లిలోటియా గారితో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ. ఎన్నికల అబ్జర్వర్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ కేజ్రీవాల్ సీఎంగా ఉంటూ ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కోట్లను కొల్లగొట్టారు . సామాన్యుడు ప్రభుత్వము లోకి వచ్చారు ప్రజలకు మేలు జరుగుతుంది అనుకుంటే ప్రజలకు చేసింది ఏమీ లేదంటూ రామకృష్ణ అన్నారు. ఢిల్లీలో ఉన్న ప్రజలు కాలుష్యంతో బాధపడుతూ ఇంకా చాలా ఏరియాలో చెత్తతో దుర్వాసనతో కూడి ఉండడం చాలా బాధాకరమన్నారు. సరైన ఉపాధి లేక ఉన్న పేద ప్రజలకు ఉపాధి కల్పించలేకపోయారని





ప్రజలు అభివృద్ధి లేక ఎక్కడ వేసిన గొంగడి లానే ఉన్నారని వారందరూ రాహుల్ గాంధీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు అని ఇక్కడున్న సీఎంను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు అవినీతి తప్ప అభివృద్ధి మాత్రం జరగలేదు అన్నారు కేంద్ర ప్రభుత్వం ఢిల్లీకి చేసిందేమీ లేదని ఢిల్లీ ప్రజలను అన్ని విధాలుగా మోసగించే ప్రయత్నాలు చేశారని ఇక్కడ ఉన్న సీఎం మరియు కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ ప్రజలను మోసం చేస్తూ వచ్చారని చెప్పుకొచ్చారు అమిత్ షా మోదీ ప్రజలను మోసగింప చేసే ప్రయత్నాలు చేశారని బిజెపి అబద్ధాలతో పబ్బం గడుపుకున్నా ప్రయత్నం చేశారని ఢిల్లీ ప్రజలకు చేసిన అభివృద్ధి లేదని వారి ప్రయోజనం మోసం చేయడంలో వారు ముందున్నారని మోడీ మరియు అమిత్ షా ప్రజలను భయ బ్రాంతులకు గురి చేస్తూ కులం మతంతో చిచిచ్చు పేడుతూ మతకల్లోలు రేపుతూ భారతదేశమును సర్వనాశనం చేస్తున్నారు అందుకే ఇక్కడ ప్రజలు సెక్యులర్ పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వారికి మంచి జరుగుతుందని ఆశా భావాన్ని వ్యక్తం చేస్తున్నారని ప్రచారంలో భాగంగా ఢిల్లీ ప్రజల దగ్గర మంచి స్పందన వస్తుందని రామకృష్ణ చెప్పుకొచ్చారు.
ఈ కార్యక్రమంలో తిప్పర్తి శ్రీధర్ వివిధ రాష్ట్రాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హలో మాదిగ... ఛలో హైదరాబాద్...

- వేల గొంతులు - లక్షల డప్పుల మహా ప్రదర్శన వాల్ పోస్టర్ ఆవిష్కరణ
- బిర్రు మహేందర్ మాదిగ ఎమార్పీఎస్, ఎమ్మెస్పీ వరంగల్ జిల్లా ఇంచార్జ్

**కాశిబుగ్గ (వరంగల్ జిల్లా), నేటిధాత్రి:**
స్థానిక వరంగల్ జిల్లా కాశిబుగ్గ అంబేద్కర్ సెంటర్ వద్ద పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి 7న హైదరాబాదులో నిర్వహించబోయే “లక్షల డప్పులు – వేల గొంతుల” వాల్ పోస్టర్ శనావారం రోజున ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులు ఎమ్మార్పీఎస్ ,ఎం.ఎస.పీ వరంగల్ జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర నాయకులు బిర్రు మహేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతాళ్ళ రమేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకై ఫిబ్రవరి 07 న హైదరాబాద్ లో జరుగు “లక్షల డప్పులు – వేల గొంతుల” మాదిగల భారీ సాంస్కృతిక మహా ప్రదర్శనకు జిల్లాలో ఉన్న ప్రతి మాదిగ బిడ్డలు పార్టీలకు అతీతంగా తరలిరావాలని



ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సామాజిక న్యాయమని సబ్బండ వర్గాల ప్రజలు, ప్రజాస్వామిక వాదులు మద్దతు తెలుపుతున్నారని అట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకై ప్రతి మాదిగ డప్పును భుజాన వేసుకొని సిద్ధపడి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస.పీ జిల్లా అధికార ప్రతినిధి మాసాని గోపాల్ మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ధర్మన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు గోలి సుధాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఇనుముల పూర్ణయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ వరంగల్ మండల అధ్యక్షులు కవ్వంపెల్లి దేవి ప్రసాద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సంగెం మండల అధ్యక్షులు దామెర కిషోర్ మాదిగ, ఎం.ఎస.పీ గీసుగొండ మండల అధ్యక్షులు శ్యామ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఖిలా వరంగల్ మండల ఉపాధ్యక్షులు గొర్రె ప్రవీణ్ మాదిగ, సంగెం మండల ప్రధాన కార్యదర్శి కోడూరి రాజు మాదిగ, చందు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నల్లబెల్లి, నేటిధాత్రి :**
మండలంలోని రేలకుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు వాంకుడోత్ సరిత-రవి పుత్రిక బిందు-కిషోర్ వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి, పిఎసిఎస్ చైర్మన్ చెట్టు పల్లి మురళీధర్ రావు, నాయకులు సిద్దూరి రత్నాకర్ రావు, సారయ్య, జూనూరి అశోక్, కందగట్ల వెంకటేశ్వర్లు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ అన్నిరంగాల వారికి ఆమోదయోగ్యంగా ఉంది

### ఐసిఏఐ చైర్మన్ భగవాన్ దాస్



**నేటిధాత్రి, వరంగల్ :**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ముఖ్యంగా వ్యవసాయ అభివృద్ధి మరియు చిన్న పరిశ్రమల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకోవడంతో పాటు ఇండివిద్యువల్ ఇన్కమ్ 12 లక్షల వరకు టాక్సిమాఫీ అలాగే టిడిఎస్ , టిసిఎస్ ప్రక్రియను సరళీకృతం చేశారని, వ్యాపార రంగాల అభివృద్ధి మరియు ఆర్థిక రంగాల అభివృద్ధి కోసం ఈ బడ్జెట్ ను రూపొందించి అందరికి అనుకూలంగా ఉండే విధంగా బడ్జెట్ ని పార్లమెంట్లో ప్రవేశపెట్టిన ఫైనాన్స్ మినిస్టర్ నిర్మలా సీతారామన్ దేశంలోని అన్ని వర్గాల వారికి న్యాయం చేశారని ధన్యవాదాలు తెలియజేసిన ఐసిఏఐ వరంగల్ బ్రాంచ్ చైర్మన్ సీఏ భగవాన్ దాస్ ముందడ తెలిపారు.

# బీసీ రాజకీయ యుద్ధభేరికి తెలంగాణ అంబేద్కర్ సంఘం మద్దతు

**నేటిధాత్రి వర్ధన్నపేట/వరంగల్ :**
తెలంగాణ రాష్ట్రంలో రేపు ఓరుగల్లు జరిగే బీసీల రాజకీయ యుద్ధ భేరికి తెలంగాణ అంబేద్కర్ సంఘం పూర్తిస్థాయిలో సంపూర్ణంగా మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు కంజర్ల మహేష్ తెలియజేశారు. శనివారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమించిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు రాజ్యాధికారంలో భాగస్వాములు కావాలనే సదుద్దేశంతో ఏర్పాటు చేస్తున్న బీసీ గర్జనకు తెలంగాణ అంబేద్కర్ సంఘం



తరఫున మద్దతు ప్రకటిస్తున్నామని, దాంతోపాటు ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున పాల్గొంటామని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా కన్వీనర్ వివేకానంద జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్ మండల అధ్యక్షుడు మంద అమర్నాథ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బీజేపీలోకి చేరికలు



**నల్లబెల్లి, నేటిధాత్రి :**
నల్లబెల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. నల్లబెల్లి మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ ఆధ్వర్యంలో నందిగామ గ్రామనికి చెందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మర్రి నాగరాజు యాదవ్ తో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు కంచె రవి, రఘువీర్, పోరిక వినయ్, అడ్డా అశోక్, గణేష్, గుగులోతు పవన్, మూడు సురేష్ ఆ పార్టీకి రాజీనామా చేసి బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో శుక్రవారం రాత్రి భారతీయ జనతా పార్టీలో చేరారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ నాయకత్వంలో పేద, మధ్యతరగతి ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నర్సంపేట నియోజకవర్గంలో యువత పెద్దఎత్తున బీజేపీ పార్టీలో చేరుతున్నారన్నారని రాణా ప్రతాప్ రెడ్డి తెలిపారు. దేశ ప్రజలకు సమర్థ పాలన అందిస్తున్న బీజేపీలో నియోజకవర్గ యువత చేరాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అమలు కానీ హామీలతో అధికారం చేపట్టి సంవత్సరం దాటుతున్న ఏఒక్క హామీని అమలు చేయకుండా పబ్బం గడుపుతూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్న పథకాల్లో నరేంద్ర మోదీ ప్రవేశ పెడుతున్న పథకాలే ఎక్కువగా ప్రజలకు చేరువయ్యాని, మోడీ పాలనలో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నాయకులు కార్యకర్తలపై ఉందన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో బీజేపీ పార్టీ యువతకు పెద్దపీట వేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పిస్తుందని కాబట్టి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరవేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబెర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, మండల నాయకులు వల్లే పార్వతలు, ఈర్ల నాగరాజు, సుధాగాని ప్రమోద్, దికొండ సునీల్ పాల్గొన్నారు.

# టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా కోమండ్ల రాజు

**ఖిలావరంగల్, నేటిధాత్రి :**
వరంగల్ జిల్లా, ఖిలా వరంగల్ మండల కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న కోమాండ్ల రాజు ను, తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ (టీజీఆర్ఎస్ఏ) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ జాక్ చైర్మన్ లచ్చిరెడ్డి, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు బాణాల రాంరెడ్డి గురువారం రాజుకు నియామాక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజు మీడియాతో మాట్లాడారు. తనకు ఈ అవకాశాన్ని కల్పించిన జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి, తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్, వరంగల్ తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్, ఖిలా వరంగల్ తహసీల్దార్ బండి నాగేశ్వర్ రావు, ఐనవోలు తహసీల్దార్ విక్రమ్ లకు, అలాగే తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ రేణుక కు కృతజ్ఞతలు తెలిపారు. రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమం కోసం, అన్నదాతల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు.

### పూర్వ వీ.ఆర్.ఏల కృతజ్ఞతలు..

కొమాండ్ల రాజును టి.జి.ఆర్.ఎస్.ఏ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించినందుకు.. పూర్వ వీ.ఆర్.ఏలు, లచ్చిరెడ్డికి, బాణాల రామ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఇది తమకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామన్నారు.

### విశ్వసనీయతకు పట్టం..

టి.జి.ఈ.జే.ఏ.సీ చైర్మన్, టి.జి.డి.సి.ఏ రాష్ట్ర అధ్యక్షుడు లచ్చిరెడ్డి తోనే, 2013 నుండి నేటి వరకు ప్రయాణిస్తున్న కొమాండ్ల రాజు. ఆయన అప్పజెప్పిన ప్రతి పనిని నూటికి నూరు శాతం అమలు చేసి శభాష్ అనిపించుకోవడంతో పాటు ప్రధాన అనుచరుడిగా ముద్ర వేసుకోగలిగాడు రాజు. వీ.ఆర్.ఓ వ్యవస్థ రద్దవుతుంటే, గ్రామస్థాయిలో రెవెన్యూ ఉద్యోగి ఉండాలని గత ప్రభుత్వంలో ఉన్న ఈటల రాజేందర్ తో చర్చలు జరపడం వల్ల, ఆరోగ్య మంత్రితో అనారోగ్య చర్చలు అని మంత్రిని, లచ్చిరెడ్డిని అనేక ఇబ్బందులకు గురిచేసిన గత ప్రభుత్వం. అలాంటి కష్ట సమయంలో కూడా శ్రీరామునికి, ఆంజనేయుని లెక్క లచ్చిరెడ్డికి నమ్మిన బంటుగా వెనకడుగు వేయకుండా ఆయన వెంటే నడిచిన రాజు. రెవెన్యూ చట్టంపై అవగాహన కల్పించేందుకు, లచ్చిరెడ్డి ప్రారంభించిన రెవెన్యూ మాస పత్రికను ఉమ్మడి పది జిల్లాల్లో తాను లచ్చిరెడ్డి కోసం ఏర్పాటు చేసిన సైన్యం ద్వారా రాష్ట్రస్థాయి నుండి గ్రామస్థాయి వరకు చేర్చగలిగాడు రాజు. గత ప్రభుత్వంలో పరిస్థితులు పగబట్టి పాతాళానికి తొక్కుతున్న వేళ కూడా తన వెంట నడిచిన కొమాండ్ల రాజుకు



టి.జి.ఆర్.ఎస్.ఏ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా కీలక బాధ్యతలు అప్పజెప్పి విశ్వాసానికి తాను ఇచ్చే గౌరవం ఏంటో సభ్య సమాజానికి తెలిసేలా చేశారు లచ్చిరెడ్డి.

# వైద్య విద్యార్థులకు శుభవార్త

- ఏటా పదివేల సీట్లు పెంచేలా ప్రతిపాదనలు
- రానున్న ఐదేళ్లలో 75వేల సీట్లక బడ్జెట్‌లో గ్యారెంటీ

**న్యూఢల్లీ, నేటిధాత్రి :**
వైద్య విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ శుభవార్త చెప్పారు. దేశవ్యాప్తంగా వైద్య సీట్లను పెంచబోతున్నట్లు వెల్లడిరచారు. ఈమేరకు శనివారం ప్రకటించిన కేంద్ర బడ్జెట్‌లో ఆమె పేర్కొన్నారు. వచ్చే ఏడాది నుంచి సంవత్సరానికి కనీసం 10 వేలు చొప్పున పెంచేందుకు కేంద్రం సిద్ధమైందన్నారు. ఇలా రానున్న ఐదేళ్లలో 75 వేల మెడికల్ సీట్లు పెంచుతామని అన్నారు. మరోవైపు, దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం 23 ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీస్ (ఐఐటీ)కు కూడా నిర్మలమ్మ గుడ్‌న్యూస్ చెప్పారు. ఆయా ఐఐటీలలో సీట్ల సంఖ్యను రానున్న 10 ఏళ్లలో వందశాతం పెంచుతామన్నారు. 2014 తర్వాత ఏర్పాటుచేసిన ఐదు ఐఐటీల్లో అదనపు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, తద్వారా సుమారు 6,500 మంది విద్యార్థులకు మేలు జరుగుతుందని సీతారామన్ వెల్లడిరచారు. నైపుణ్యాభివృద్ధి, ఉన్నత విద్యలో పెట్టుబడులపై దృష్టిసారించడంలో భాగంగా దేశవ్యాప్తంగా ఐదు నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలను స్థాపించనున్నట్లు సీతారామన్ తెలిపారు. 'మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్'కు అవసరమైన నైపుణ్యాలను నేర్చుకునేందుకు, అందుకనుగుణం గా యువతను సన్నద్ధం చేయడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సుమారు రూ.500 కోట్లతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ ఎడ్యుకేషన్‌ను ఏర్పాటుచేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

# దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి

- 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చేలా బడ్జెట్
- పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయి
- వికసిత్ భారత్ వైపు అడుగులు వేయిస్తుంది
- బడ్జెట్‌పై ప్రధాని మోడీ విశ్లేషణ

**న్యూఢల్లీ,నేటిధాత్రి:**
నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ప్రధాని మోడీ ప్రశంసలు కురిపించారు. ఎన్డీయే సర్కార్ కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి కేంద్ర బడ్జెట్ పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి అని, 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చే బడ్జెట్ అని అన్నారు. అన్నిరంగాల్లో యువతకు అవకాశాలు కల్పిస్తున్నామని, పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయని, వికసిత్ భారత్ వైపు బడ్జెట్ అడుగులు వేయిస్తుందని చెప్పారు. ఆదాయం పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచడంపై మాట్లాడుతూ,
ప్రజల సేవింగ్స్ పెంచేందుకు ఉద్దేశించిందని అన్నారు. రూ.12 లక్షల వరకూ ఎలాంటి పన్నూ లేదని, అన్ని ఆదాయ వర్గాలకు పన్నులు తగ్గించారని, ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. సేవింగ్స్, పెట్టుబడులు, వినియోగం పెరగడంతో పాటు శీఘ్ర వృద్ధి సాధ్యమని అన్నారు. ఇలాంటి జనతా జనార్ధన్, పీపుల్స్ బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్, ఆమె టీమ్ మొత్తానికి తాను అభినందనలు తెలియజేసుకుంటున్నానని చెప్పారు. సహజంగా బడ్జెట్ అన్నప్పుడు ఖాజానా నింపేందుకు దృష్టి సారిస్తారని, ఈ బడ్జెట్ మాత్రం ప్రజల సేవింగ్, జేబులు నింపే బడ్జెట్ అని అన్నారు. సంస్కరణల పరంగా కీలకమైన చర్యలు ఇందులో తీసుకున్నామని అన్నారు. న్యూక్లియర్ ఇంధనరంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడం చరిత్రాత్మకమని చెప్పారు. అన్ని రంగాల్లోనూ ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇచ్చిందని చెప్పారు. షిప్ బిల్డింగ్‌కు ఇన్‌ఫ్రాస్టక్చర్ రంగంలో ప్రోత్సాహం కల్పించడం వల్ల ఆత్మనిర్భర్ భారత్ మరింత ఊపందుకోనుందని, షిప్ బిల్డింగ్ రంగంలో గరిష్ట ఉపాధి లభిస్తుందని చెప్పారు. పర్యటక రంగం అభివృద్ధికి కూడా దేశంలో ఎన్నో అవకాశాలున్నాయని, 50 టూరిస్టు స్టేషన్లలో హెూటళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఇన్‌ఫ్రాస్టక్చర్ రంగంలో హెూటళ్లను తీసుకురావడం వల్ల టూరిజం సెక్టార్‌కు మంచి ఊపందుకుంటుదని చెప్పారు. ఉపాధికి కూడా గణనీయంగా అవకాశాలుంటాయని మోడీ తెలిపారు.

# బడ్జెట్‌కు కేబినేట్ ఆమోదం

## రాష్ట్రపతి ముర్మును కలిసి బడ్జెట్ ప్రతి అందచేత

**న్యూఢల్లీ,నేటిధాత్రి:**
వార్షిక బడ్జెట్ 2025-26కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టకు ముందు బడ్జెట్‌ను కేబినేట్ ఆమోదించడం ఆనవాయితీగా వస్తోంది. ప్రధాని మోడీ అధ్యక్షతన భేటీ అయిన కేబినేట్ బడ్జ్‌కు ఆమోదం తెలిపింది. అంతకు ముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ భేటీ అయ్యారు. బడ్జెట్ కాపీని రాష్ట్రపతికి ఆర్థిక మంత్రి అందించారు. అధికారులతో కలసి ఆమె స్వయంగా రాష్ట్రపతి భవన్ వెళ్లి బడ్జెట్ కాపీని అందించారు. దీంతో ఆనవాయితీగా రాష్ట్రపతి ముర్ము నిర్మలమ్మ కు స్వీట్ తినిపించారు. శనివారం ఉదయం 11 గంటలకు లోక్‌సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెట్టారు.

# మధ్య తరగతి ప్రజల డ్రీమ్ బడ్జెట్

- పేదలు, మధ్యతరగతితో పాటు ఉద్యోగులకు మేలు
- వివిధ కేటాయింపులతో తెలంగాణకు కూడా వాటా
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వివరణ

న్యూఢల్లీ,నేటిధాత్రి:
కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్.. మధ్య తరగతి ప్రజల డ్రీమ్ బడ్జెట్ అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. దిల్లీలో ఆయన విరీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ ద్వారా తెలంగాణకు జరిగే లబ్ధిని వివరించారు. 'ఈ బడ్జెట్ ఎంతో ప్రత్యేకమైంది. పేదరిక నిర్మూలన, మౌలిక వసతుల కల్పనకు కేంద్రం ప్రాధాన్యం ఇచ్చింది. పేదలు, మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగులకు ఎంతో మేలు చేసేదిగా ఉంది. రూ.12లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపు ఇచ్చి.. మోదీ సర్కార్ ఎంతో గొప్ప నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఆదాయం కోల్పోతున్నప్పటికీ ప్రజల శ్రేయస్సు కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా వేసిన మొదటి అడుగు ఇది. కొవిడ్, ఆ తర్వాత యుద్ధాల కారణంగా చాలా దేశాల్లో ఆర్థిక వ్యవస్థలు ఒడిదొడుకులు ఎదుర్కొంటున్నాయి.
తెలంగాణకు ఏమిచ్చారని డిబేట్‌లలో కొందరు అంటున్నారు. కేంద్రం అమలు చేసే అన్ని పథకాల్లో తెలంగాణ కూడా భాగస్వామిగా ఉంటుంది. వచ్చే ఐదేళ్లలో ఎంఎస్‌ఎంఈలకు బడ్జెట్లో రూ.1.50లక్షల కోట్లు కేటాయించారు. ఇందులో తెలంగాణకు కూడా లబ్ధి చేకూరుతుంది. రాష్ట్రంలో 10లక్షలకు పైగా ఎంఎస్‌ఎంఈలు ఉన్నాయి. దేశ వ్యాప్తంగా 27 రంగాల్లో స్టార్టప్ కంపెనీలు ఉన్నాయి. వీటి కోసం రూ.10వేల కోట్లతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీని ద్వారా తెలంగాణలో ఉన్న స్టార్టప్ కంపెనీలకు లబ్ది చేకూరుతుంది. 50 ఏళ్ల వరకు వడ్డీ రహిత రుణాలతో తెలంగాణకు కూడా లబ్ది కలుగుతుంది. కేంద్ర ప్రభుత్వం ఏ సంస్కరణలు తీసుకొచ్చినా.. దాని లబ్ది తెలంగాణకి, ప్రజలకు ఉంటుంది. ఇప్పటికే అమలవుతోన్న కేంద్ర ప్రభుత్వ పథకాల పరిధిని, నిధుల వాటాను కూడా బడ్జెట్లో పెంచారు. అర్బన్ స్టేట్‌గా ఉన్న తెలంగాణకు రూ.10వేలకోట్లు రాబోతున్నాయి. రాష్ట్రంలో ఉన్న 125 అర్బన్ లోకల్ బాడీస్‌కు అమృత్ పథకం ద్వారా లబ్ది చేకూరుతుంది. స్వనిధి పథకం కింద రాష్ట్రంలో ఉన్న స్ట్రీట్ వెండర్స్ కు లబ్ది చేకూరుతుంది. ఇప్పటికే ఈ పథకం కింద రాష్ట్రంలో 7.5లక్షల మంది లబ్ది పొందారు. గిగ్ వర్కర్లకు ఐడీ కార్డులు, పీఎం జన్ ఆరోగ్య యోజన కింద ఆరోగ్య బీమా కల్పిస్తామని బ్జడెట్‌లో కేంద్రం ప్రకటించింది. దీని ద్వారా రాష్ట్రం లో ఉన్న గిగ్ వర్కర్స్‌కు ఎంతో మేలు జరుగతుంది' అని కిషన్‌రెడ్డి తెలిపారు.

# వికసిత భారత్‌కు బడ్జెట్ తోడ్పాటు

- ప్రజలకు మేలు చేకూర్చేలా కేటాయింపులు
- ఉద్యోగవర్గాలకు ఊరటనిచ్చేలా ఇన్‌కమ్ ట్యాక్స్
- బడ్జెట్‌పై చంద్రబాబు హర్షం

**అమరావతి,నేటిధాత్రి:**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన.. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మేలు చేకూర్చే బడ్జెట్‌ను ఆమె ప్రవేశపెట్టారని చంద్రబాబు పేర్కొన్నారు. వికసిత్ భారత్ విజన్‌ను ప్రతిబింభించేలా బడ్జెట్ ఉందని ప్రశంసించారు. ఉద్యోగ వర్గాలకు పెద్ద ఊరట లభించిందని అన్నారు. మహిళా, పేదల, యువత, వ్యవసాయదారుల సంక్షేమానికి బ్జడెట్ పెద్దపీట వేసిందన్నారు. రానున్న ఐదేళ్లలో ఆరు కీలక రంగాల్లో అభివృద్ధికి ఈ బ్జడెట్ మార్గదర్శకతం చేస్తోందన్నారు చంద్రబాబు. జాతీయ సౌభాగ్యానికి ఈ బ్జడెట్ ఓ ముందడుగు అని పేర్కొన్నారు. దేశ భవిష్యత్‌కు ఈ బ్జడెట్ బ్లూ ప్రింట్ లాంటిదన్నారాయన. మధ్యతరగతి వర్గానికి ట్యాక్స్ రిలీఫ్, ఈ బ్జడెట్‌లో వచ్చిన అదనపు ప్రయోజనం అని కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ప్రశంసించారు. ఈ బడ్జెట్ ను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ విరీద వరాల జల్లు కురిపించింది కేంద్ర ప్రభుత్వం. ప్రత్యేకంగా కేటాయింపులు చేసింది. పోలవరం ప్రాజెక్టుకు గతేడాది కంటే రూ.400 కోట్లు అధికంగా కేటాయించిన కేంద్ర ప్రభుత్వం.. మొత్తంగా రూ.5,936 కోట్లు ఇస్తున్నట్లు పేర్కొంది. విశాఖ పోర్టుకు కూడా గతేడాదితో పోలిస్తే రూ.445 కోట్లు అధికంగా ఇస్తున్నామని తెలిపింది. మొత్తంగా విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు కేటాయించింది. ఇందులో పోలవరం ప్రాజెక్టుకు రూ.5,936 కోట్లు, విశాఖ స్టీల్‌కు రూ.3,295 కోట్లు విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు, జీరో బ్జడెట్ నేచురల్ ఫార్మింగ్ కి రూ. 186 కోట్లు, ఏపీ ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి రూ. 162 కోట్లు, లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్ ఆపరేషన్ కి మద్దతుగా రూ. 375 కోట్లు ఏపీలో రోడ్లు, వంతెనల ప్రాజెక్టుకు రూ.240 కోట్లు, ఏపీ ఇరిగేషన్, లైవ్లీ హుడ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు 2వ దశకు రూ.242.50 కోట్లు కేటాయింపులు జరిగాయి.

# కేంద్రం రైతు, పేద, మధ్యతరగతి అనటానికి బడ్జెటే సాక్ష్యం

- 12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మక నిర్ణయం
- 75 ఏళ్లలో ఏనాడూ ఇలాంటి బడ్జెట్ చూడలేదు
- ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రికి ధన్యవాదాలు : కేంద్ర మంత్రి బండిసంజయ్

**హైదరాబాద్, నేటిధాత్రి :**
కేంద్ర ప్రభుత్వం రైతు, పేద, మధ్యతరగతి పక్షపాతమనటానికి వార్షిక బడ్జెట్ సాక్ష్యమని, దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్ అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కేంద్ర వార్షిక బడ్జెబ్‌పై కేంద్రమంత్రి మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి, యువత, రైతు సంక్షేమ బడ్జెట్ అని చెప్పారు. మధ్యతరగతి ఉద్యోగుల, వ్యాపారులకు ఈ బడ్జెట్ ఓ వరమన్నారు. రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మకమన్నారు. దీనితో తెలంగాణ సహా దేశంలోని ఒక్కో ఉద్యోగికి రూ.80 వేల వరకు ఆదా అవనుందని తెలిపారు. గత 75 ఏళ్లలో మునుపెన్నడూ లేని విధంగా మధ్యతరగతికి అనుకూలమైన బడ్జెట్ ఇది అని వెల్లడిరచారు. 2027 నాటికి అమెరికా, చైనా తరువాత మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించే దిశగా బడ్జెట్‌ను రూపకల్పన చేశారన్నారు. పత్తి, పప్పు దినుసులు పండిరచే రైతులకు లాభదాయకమైన బడ్జెట్ అని అన్నారు. బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల పక్షపాతి అనడానికి నిదర్శనమిది అని అన్నారు. ఇది సంక్షేమ బడ్జెట్- ప్రజల పెన్నిధి నరేంద్రమోదీ అని కొనియాడారు. ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బడ్జెట్‌పై విపక్షాలు అనవసర విమర్శలు మానుకోవాలని హితవుపలికారు. కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు కొనుగోలు చేసే టీవీ, మొబైల్స్, లెదర్ ఉత్పత్తుల ధరలను భారీగా తగ్గబోతున్నాయని... ఎలక్ట్రిక్ వాహనాలపై ధరలు కూడా తగ్గబోతున్నాయని.. తద్వారా కాలుష్యం తగ్గే అవకాశముందన్నారు. కేన్సర్, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు వాడుతున్న ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీని భారీగా తగ్గించడంవల్ల ఆయా రోగాలకు చికిత్స వ్యయం చాలా వరకు తగ్గే అవకాశముందన్నారు. ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచడంతో పాటు వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలను బ్యాలెన్స్ చేసే బడ్జెట్ ఇది అని తెలిపారు. ఈ బడ్జెట్ రైతులకు వరమన్నారు. 7.7 కోట్ల మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల పేరిట రుణాలివ్వడమే లక్ష్యంగా పెట్టుకోవడం గొప్ప విషయమని అన్నారు. తెలంగాణలోని దాదాపు 50 లక్షల మంది రైతులకు రూ.5 లక్షల వరకు బ్యాంకుల ద్వారా క్రెడిట్ (రుణం) లభించే అవకాశముందన్నారు. ప్రైవేట్ వ్యాపారస్తుల, దళారుల వద్ద చేయిచాపే దుస్థితి లేకుండా చేసేందుకు కిసాన్ క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టారన్నారు. తక్షణమే తెలంగాణలోని రైతన్నలంతా ఈ కిసాన్ క్రెడిట్ కార్డుల మంజూరు కోసం దరఖాస్తు చేసుకుని లబ్ది పొందాలని కోరారు. వివిధ రకాల పంట ఉత్పత్తులను పెంచి రైతులను అధిక ఆదాయం తెచ్చేలా చేసేందుకు నూతనగా 'ధన ధాన్య క్రుషి యోజన పథకం'ను ప్రవేశపెట్టడం హర్షణీయమన్నారు. పప్పు దినుసుల కోసం ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో పాటు జాతీయ పత్తి కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో తెలంగాణలో పత్తి, పప్పు దినుసులు పండిస్తున్న రైతులకు అధిక ప్రయోజనాలు కలిగే అవకాశం రావడంతో పాటు గిట్టుబాటు ధర పెరిగే అవకాశముందని వెల్లడిరచారు. ఉపాధి అవకాశాలను పెంచి యువతను వ్యాపార, పారిశ్రామికవేత్తలను చేసేందుకు బడ్జెట్‌లో వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులు, ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలు, వ్యాపారులకు రుణ పరిమితిని పెంచడం ఆహ్వానించదగ్గర పరిణామమన్నారు. ఎంఎస్ఎంఈ రుణాలను రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లకు పెంచడంతో పాటు స్టార్టప్‌లకు రూ.20 కోట్ల వరకు రుణాలిస్తామని బడ్జెట్‌లో పేర్కొనడం ద్వారా యువతకు ఎంతో ప్రయోజనం కలగబోతోందన్నారు. విద్యుత్ రంగంలో పెను మార్పులు తీసుకొచ్చి ప్రజలకు చౌక ధరకే కరెంట్‌ను అందుబాటులోకి తెచ్చే విధంగా బడ్జెట్‌ను రూపొందించడం గొప్ప విషయమన్నారు. గ్రామాల్లో వలసలను నివారించేందుకు ప్రత్యేక ప్రణాళికలను బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ పట్టణాలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం సంతోషంగా ఉందన్నారు. పట్టణాభివృద్ధికి నరేంద్రమోదీ ప్రభుత్వం చేస్తున్న కృషిలో తెలంగాణ ప్రభుత్వం భాగస్వామ్యం కావాలని కోరారు.

# బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

- మొత్తంగా గుండుసున్నా చుట్టిన కేంద్రం
- ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ, మూసీలకు దక్కని నిధులు
- ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బడ్జెట్‌లో పెద్దపీట
- పార్లమెంటులో కేంద్రాన్ని నిలదీస్తామన్న సీఎం రేవంత్

**హైదరాబాద్, నేటిధాత్రి:**
కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని.. దీనిపై పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో ప్రవేశపెట్టిన కేంద్ర బ్జడెట్‌పై మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్లో సవిరీక్ష నిర్వహించారు. కేంద్రం పట్టించుకోని తెలంగాణ ప్రతిపాదనలపై చర్చించారు. అనంతరం సీఎం రేవంత్ విరీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బ్జడెట్లో పెద్దపీట వేశారని.. మిగిలిన రాష్ట్రాలను బడ్జెట్లో పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ ఎంపీలతో చర్చించి.. పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. కీలక ఇన్‌ఫ్రాస్టక్చర్ ప్రాజెక్టులకు నిధులు ఆశించి తెలంగాణ భంగపడిరది. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్, మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టు, మెట్రో రైలు విస్తరణకు నిధులు ఆశించగా నిరాశే మిగిలిందన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం.. తెలంగాణకు దక్కాల్సిన నిధులను ప్రభుత్వం ఆశించగా కేంద్ర బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే లేకపోవడం గమనార్హం అన్నారు. గోదావరి నదీ జలాలకు సంబంధించి కేంద్రం ముందు తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రతిపాదన ఉంచింది. హైదరాబాద్ నగరంలో తాగునీటికి రానురానూ డిమాండ్ పెరుగుతుందని, గోదావరి జలాలను తరలించడంతో పాటు మూసీ నది జలాలను శుద్ధి చేస్తే ఈ సమస్య తలెత్తకుండా ఉంటుందని కేంద్రానికి ప్రభుత్వం తెలిపింది. ఈ అంశాన్ని కూడా కేంద్రం పట్టించుకోలేదు. రీజినల్ రింగ్‌రోడ్డుకు చేయూత, మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టుకు ఆర్థిక సాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అడిగినా కేంద్రం ఈ ప్రతిపాదనలను పెడ చెవిన పెట్టింది. ఏటా కేంద్రం నుంచి పన్నుల వాటాతో పాటు ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు, సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్‌ల నిధులు రాష్ట్రాలకు అందుతాయి. కేంద్రం అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి రాష్ట్రాలకిచ్చే సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్ నిధులు వస్తాయి. ఇవి దేశంలోని ప్రతీ రాష్ట్రానికి కేంద్రం నుంచి అందేవే. కొత్తగా తెలంగాణకంటూ కేంద్రం బడ్జెట్‌లో చేసిన మేలు ఏం లేదు. ఒక్కమాటలో చెప్పాలంటే.. తెలంగాణకు దక్కింది గుండు సున్నా అని సిఎం రేవంత్ అన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో జరుగుతోంది. రాష్ట్ర కేంద్ర బ్జడెట్, రాష్ట్ర ప్రతిపాదనలు, తదితర అంశాలపై సీఎం సవిరీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ఇతర రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. రాష్ట్ర బ్జడెట్ 2025-26కి సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటిక్గే ÷నాన్స్ డిపార్ట్ మెంట్‌కు చేరుకున్నాయి. అందులో భాగంగా ప్రతి శాఖ తమకు అవసరమైన నిధులను డిమాండ్ చేసినట్లు సమాచారం. బడ్జెట్‌లో తెలంగాణకు సంబంధించి ప్రధానమైన అంశాలను, రాష్ట్రం గమనించాల్సిన ప్రతిపాదనలు, అలాగే గడచిన ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక ప్రణాళికలను సవిరీక్షించారు. దీంతోపాటు రాష్ట్ర మంత్రుల జాబితా, పరిశ్రమలు, గ్రావిరీణాభివృద్ధి, విద్య, ఆరోగ్య, రవాణా, వ్యవసాయం వంటి పలు రంగాలపై దృష్టిపెట్టి చర్చలు జరిపారు. ఈ సమావేశం అనంతరం, మంత్రులు తమ శాఖల సమస్యలను ప్రభుత్వానికి
సమర్పించడానికి సిద్ధమవుతారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇక్కడ చర్చించిన ప్రతిపాదనలు, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపుల కోసం మంత్రులు అవసరమైన సూచనలను అందిస్తారు. ఈ సమావేశం రాష్ట్ర ఆర్థిక వ్యూహాన్ని మెరుగుపరచడానికి కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

# బీజేపీతో సీఎం రేవంత్ చీకటి ఒప్పందం

- బడ్జెట్‌లో అన్యాయం జరిగినా నిలదీయలేరు
- తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెట్టిన జాతీయ పార్టీలు
- బడ్జెట్ కేటాయింపులపై ఘాటుగా స్పందించిన కేటీఆర్

**హైదరాబాద్, నేటిధాత్రి:**
జాతీయ పార్టీలు ఎప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేవని మరోసారి కేంద్ర బడ్జెట్‌తో మరోసారి రుజువైందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ రెండు పార్టీల నుంచి చెరో ఎనిమిది మంది ఎంపీలను గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే ఆ 16 మంది కలిసి తెలంగాణకు తెచ్చింది అక్షరాల గుండు సున్నా అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.
తెలంగాణ ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన రేవంత్ రెడ్డి బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకోవడం వల్ల ఇవాళ ఈ పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. వరుసగా రెండో ఏడాది తెలంగాణకు చిల్లి గవ్వ కూడా తీసుకురాలేకపోయిన బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులు, సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్, బీజేపీలకు చెందిన ఎంపీలు తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. స్వీయ రాజకీయ అస్తిత్వమైన బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ హక్కులను, జాతి ప్రయోజనాలను కాపాడగలుగుతుందని ప్రొఫెసర్ జయశంకర్ సార్ చెప్పిన మాట ఈ రోజు మరోసారి గుర్తుకు వస్తుందన్నారు. లోక్ సభలో తెలంగాణ పార్టీ అయినా బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకుంటే జరిగే నష్టం ఏమిటో ప్రజల గమనిస్తున్నారన్నారు. పార్లమెంట్‌లో ప్రాంతీయ పార్టీలకు బలమున్న బిహార్, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు దక్కిన ప్రాధాన్యం చూసి జాతీయ పార్టీలను గెలిపిస్తే తెలంగాణను నిండా ముంచారని ప్రజలకు అర్థం అయ్యిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి 30 సార్లు ఢల్లీకి పోయింది తెలంగాణకు నిధులు తెచ్చేందుకు కాదని, తెలంగాణ నుంచి ఢిల్లీకి మూటలు మోసేందుకేనని ఈ రోజు తెలిపోయిందన్నారు. కాంగ్రెస్ సీఎంగా ఉంటూ బీజేపీకి గులాంగిరీ చేస్తూన్న బడే భాయ్-చోటే భాయ్ అనుబంధంతో తెలంగాణకు నయాపైసా లాభం లేదని తేలిపోయిందన్నారు. తెలంగాణ నుంచి మరో ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు గెలిచినా.. వారితో కూడా రాష్ట్రానికి దక్కింది గుండు సున్నానే అన్నారు. కేవలం ఢల్లీ బాసులను ప్రసన్నం చేసుకునే పని తప్ప.. ఏనాడూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపించిన పాపాన పోలేదన్నారు. కేంద్ర బ్జడెట్‌కు తెలంగాణకు రావాల్సిన వాటా గురించి పోరాడిన దాఖలు లేకపోవడం వల్లనే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని కేటీఆర్ మండిపడ్డారు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ, కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడితే తెలంగాణకు నిధులు తేస్తామంటూ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బీజేపీ గెలిచినా, ఇద్దరు కేంద్ర మంత్రులున్నా తెలంగాణకు ఒక్క నయా పైసా తీసుకురాలేకపోయారన్నారు. ఇతర రాష్ట్రాలనుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు తమ రాష్ట్రాలకు నిధుల వరద పారిస్తుంటే.. తెలంగాణ బీజేపీ ఎంపీలు, నిస్సహాయ మంత్రులు చేతకాని దద్దమ్మల్లా వ్యవహరిస్తున్నారు. తెలంగాణకు నిధులు తేలేని బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# వికసిత్ భారత్ లక్ష్యంగా బడ్జెట్‌కు రూపకల్పన

- బడ్జెట్‌లోవ్యవసాయ, వైద్య రంగాలకు పెద్దపీట
- విద్యారంగానికి కూడా భారీగా కేటాయింపులు
- ఇన్‌కమ్ ట్యాక్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చాం
- మీడియా సమావేశంలో నిర్మలా సీతారామన్ వెల్లడి

**న్యూఢల్లీ,నేటిధాత్రి:**
వికసిత్ భారత్ లక్ష్యంగా 2025-2026 ఆర్థిక సంవత్సర బ్జడెట్- రూపొందించామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. పార్లమెంట్లో బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం ఆమె విరీడియాతో మాట్లాడారు. ఈ ఏడాది బడ్జెట్‌లోవ్యవసాయ, వైద్య రంగాలకు పెద్దపీట వేశామని తెలిపారు. విద్యారంగానికి కూడా భారీగా కేటాయింపులు చేశామన్నారు. ఇందులో ముఖ్యంగా 6 రంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చాంమని స్పష్టం చేశారు. అలాగే.. ఇన్‌కమ్ ట్యాక్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చామని.. పన్నుల విధానాన్ని మరింత సులభతరం చేశామని తెలిపారు. రూ.12 లక్షల లోపు వార్షికాదాయం ఉన్న ఉద్యోగులకు ఊరట కల్పించామన్నారు. ఇన్ కమ్ ట్యాక్స్ పెంపుతో మిడిల్ క్లాస్ వర్గాలకు మేలు జరుగుతోందని పేర్కొన్నారు. రూ.8 లక్షల వార్షికాదాయం ఉన్నవారు ఇప్పటి వరకు రూ.30 వేలు పన్ను కట్టేవారని.. ఇకపై ఏమి కట్టనక్కర్లేదని క్లారిటీ ఇచ్చారు. వ్యవసాయ రంగానికి అన్ని విధాలుగా అండగా ఉన్నామని.. విత్తనం నుంచి మార్కెట్ వరకు అన్ని రకాల మార్పులకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. పెట్టుబడి సాయం, రుణాలు, కొత్త వంగడాల సృష్టి.. ఇలా అనేక రకాలుగా రైతుకు మద్దతు ఇస్తున్నామని చెప్పారు. చిన్న, సన్నకారు రైతులకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాన్ని మరింత మెరుగుపర్చామన్నారు. ఈ బ్జడెట్లో విద్యుత్ తయారీ, పంపిణీలో సంస్కరణలకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. పెరుగుతోన్న అవసరాలకు తగినట్లు విద్యుదుత్పత్తి, పంపిణికి ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. వేతన జీవులకు భారీ ఊరట కల్పిస్తూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌లో కీలక ప్రకటన చేశారు. కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు ఎలాంటి పన్నూ చెల్లించనక్కర్లేదని వెల్లడిరచారు. దీనివల్ల అదనంగా కోటి మందికి పైగా ప్రజలకు పన్ను భారం నుంచి ఊరట లభించిందని తెలిపారు. ఆదాయ పన్ను శ్లాబుల సవరణలతో ప్రజల చేతుల్లో సరిపడా డబ్బులు ఉండేలా ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో రూ.8 లక్షల ఆదాయం ఉన్నవారు ఇప్పటివరకు రూ.30వేలు పన్ను కట్టేవారు. ఇకపై ఏవిరీ కట్టనక్కర్లేదు. అలాగే మిగతా శ్లాబుల్లో ఉన్నవారికీ ఊరట కల్పించాం. రూ.12 లక్షల వరకు ఆదాయంపై రిబేట్ పెంపుతో కోటి మందికి పైగా ప్రజలు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని నిర్మలమ్మ వెల్లడిరచారు. 'ఆర్థికవ్యవస్థలోని ప్రతీ అంశాన్నీ స్పృశించేలా బడ్జెట్‌ను రూపొందించాం. ఖర్చు చేసే ప్రతీ రూపాయి విషయంలో అత్యంత వివేకంతో వ్యవహరించాం. వ్యవసాయ రంగానికి అన్ని రకాలుగా అండగా ఉంటున్నాం. విత్తనం నుంచి మార్కెట్ వరకు అన్నిరకాల మార్పులకు శ్రీకారం చుట్టాం. పెట్టుబడి సాయం, రుణాలు, కొత్త వంగడాల సృష్టి.. ఇలా అనేక రకాలుగా రైతులకు మద్దతు ఇస్తున్నాం. చిన్న, సన్నకారు రైతులకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాన్ని మరింత మెరుగుపరిచాం. ఈ బ్జడెట్‌లో విద్యుత్ తయారీ, పంపిణీలో సంస్కరణలకు శ్రీకారం చుట్టాం. పెరుగుతున్న అవసరాలకు తగినట్లు విద్యుదుత్పత్తి పంపిణీకి ప్రాధాన్యమిచ్చాం. అవసరమైన మూలధన వ్యయం కల్పించాం' అని ఆర్థిక మంత్రి వివరించారు.

# ఛత్తీస్ ఘడ్ బీజాపూర్ జిల్లాలో మరో భారీ ఎన్ కౌంటర్

**హైదరాబాద్, నేటిధాత్రి :**
ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవల కాలంలో వరుస దెబ్బలు తగులుతున్నాయి. అయినా గుణపాఠం నేర్చుకోవడం లేదు. ఓ వైపు భద్రతా సిబ్బంది దాడులు చేస్తున్నా%ళొ% మావోలు మాత్రం కార్యకలాపాలు కొనసాగిస్తూనే ఉన్నారు. తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మావోయిస్టులు హతం అయ్యారు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో 8 మంది మావోయిస్టులు మృతిచెందారు.



ఎదురుకాల్పుల్లో 8 మంది మావోయిస్టులు చనిపోయా రని పోలీస్ అధికారులు తెలిపారు. ప్రస్తుతం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు పేర్కొన్నారు. అయితే ఈ ఎన్‌కౌంటర్‌పై మరింత సమాచారం రావాల్సి ఉంది.

# బడ్జెట్‌లో కొన్ని రాష్ట్రాలకే ప్రాధాన్యం

- దేశ సమ్మిళిత వృద్ధి ఏమాత్రం పట్టించుకోలేదు
- ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు మాత్రమే వరాలు
- నిధులు తేవడంలో సీఎం రేవంత్ ఘోర వైఫల్యం : మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్,నేటిధాత్రి:
దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్.. దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశ పెట్టడం బాధాకరం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌పై హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. 2025-26 బడ్జెట్ తన రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదు. కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని పునర్ సమీక్షించుకోవాలని కోరుతున్నాం. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదు. మొదటి నుంచి ఇదే దోరణిని ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నది కేంద్ర ప్రభుత్వం. 2024లో ఆంధ్రప్రదేశ్ కోసం, 2025 ఢిల్లీ, బిహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టారు. 2026లో యూపీ కోసం, 2027లో గుజరాత్ కోసం బడ్జెట్ పెడుతారా? యావత్ దేశానికి సరిపోయే బడ్జెట్ ఎప్పుడు పెడతారు? అని హరీశ్‌రావు నిలదీశారు. బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా? తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా? ఇది కేంద్ర బడ్జెట్‌లా లేదు.. కేవలం మూడు, నాలుగు రాష్ట్రాల బడ్జెట్‌లాగా ఉంది. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించినట్లు? తెలంగాణతో తమకు బంధం లేదని బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరూపించింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

కేంద్ర జీడీపీకి 5.1 శాతం కాంట్రిబ్యూట్ చేస్తున్న తెలంగాణ మరోసారి మోస పోయింది. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ట్రైబల్ యూనివర్సిటీకి ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వకపోవడం బాధాకరం. తెలంగాణకు నిధులు రాబట్టుకోవడంలో రేవంత్ సర్కారు పూర్తిగా విఫలమైంది. తీరిగ్గా తేరుకొని, బడ్జెట్‌కు పది రోజుల ముందు రూ. 40 వేల కోట్లు కావాలని తూతూ మంత్రంగా లేఖ రాయడం తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేం లేదు. కేంద్రం బడ్జెట్ ద్వారా నిధులు రాబట్టుకోవడంలో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని హరీశ్‌రావు మండిపడ్డారు.

# దేశమంటే మట్టి కాదోయ్..దేశమంటే మనుషులోయ్

- గురజాడ మాటలతో బడ్జెట్ ప్రసంగం చేసిన నిర్మలా సీతరామన్
- రూ. 50,65,345 కోట్లతో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ రూపకల్పన
- వేతన జీవులకు ఊరట కలిగిస్తూ..12 లక్షల వరకు ట్యాక్స్ ఫ్రీ
- చిన్న తరహా పరిశ్రమలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం
- రైతుల కోసం మరో కొత్త పథకం
- కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా
- 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్
- అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ
- సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు
- 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు అందచేత
- వరుసగా ఎనిమిదవసారి బడ్జెట్ ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్

న్యూఢల్లీ,నేటిధాత్రి:
వేతన జీవులకు ఊరట కలిగిస్తూ..చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సాహ మిస్తూ.. అన్నదాతలకు అండగా నిలిచేలా భరోసానిస్తూ...కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ కేంద్ర వార్షిక బడ్జెట్2025-26ను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. వైద్య విద్యార్థులకు తీపి కబురు అందించారు. మొత్తం రూ. 50,65,345 కోట్లతో 2025-26 ఏడాది కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో ప్రధానంగా మధ్యతరగతి ప్రజానీకానికి భారీ ఊరట లభించింది. రూ.12 లక్షలలోపు ఆదాయం ఉన్నవారికి పూర్తిగా పన్ను మినహాయింపు ఇస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. అలాగే రక్షణ శాఖకు అధికంగా నిధులు కేటాయించింది. లోక్‌సభలో ఎనిమిదోసారి బడ్జెట్‌ను కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టారు. దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ మాటలను ఉటంకిస్తూ...బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు. వ్యవసాయం, ఎగుమతులు, పెట్టుబ డులు సహా ఆరురంగాల్లో సమూల మార్పులు చేశారు. వికసిత్ భారత్ కోసం న్యూక్లియర్ ఎనర్జీ మిషన్ తోపాటు భూ రికార్డుల డిజిటల్కేజేషన్‌కు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. హెూమ్ స్టే కల్పించేవారికి ప్రభుత్వ రుణాలు, ఐఐటి, ఐఐఎంలో కొత్తగా 10వేల ఫెలోషిప్స్‌కుబడ్జెట్ లో నిధులు కేటాయించారు. తోలు పరిశ్రమలు, బొమ్మల రంగానికి బడ్జెట్ లో చేయూతనిచ్చారు. కొత్తగా నేషనల్ ఇనిస్టిట్యూట్ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థను ప్రారంభిస్తామన్నారు. మేకిన్ ఇండియా కోసం జాతీయస్థాయి ప్రణాళిక రూపొందిస్తు న్నట్లు చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో బ్రాడ్‌బ్యాండ్ సేవలకు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు బ్జడెట్‌లో అదనపు నిధులు కేటాయించారు. మూలధన వ్యయానికి వడ్డీ లేకుండా లక్షలన్న రోట్లు కేటాయించారు. నగరాల అభివృద్ధి కోసం అర్బన్ ఛాలెంజ్ ఫండ్, అంతర్రాష్ట్ర విద్యుత్ పంపిణీ కోసం కొత్త ప్రణాళిక ప్రకటించారు. దేశంలో వెనుకబడి జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహించడంతో పాటు గోదాములు, నీటి పారుదల, రుణ సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. వ్యవసాయం, ఎంఎస్ఎంఇ, ఎగుమతులు, పెట్టుబడులతో పాటు ఆరు రంగాల్లో సమూల మార్పులు తీసుకోస్తున్నామన్నారు. పిఎం ధన్‌ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకం తీసుకరావడంతో పాటు 100 జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరుతుందన్నారు. వలసలు అరికట్టడంపై ప్రధానంగా దృష్టి పెడుతున్నామని స్పష్టం చేశారు. బిహార్‌లో మకానా బోర్డు ఏర్పాటు చేస్తున్నామని, కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి పెంపు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నామని, పత్తి ఉత్పాదకత పెంచేందుకు స్పెషల్ మిషన్ ఏర్పాటు చేశామని, పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం ఏర్పాటు చేశామన్నారు. పోస్టల్ రంగానికి కొత్త జవసత్వాలు నింపడంతో పాటు ఎంఎస్ఎంఇ లకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అధిక వృద్ధి రేటు సాధిస్తున్న దేశాల్లో భారత్ ఒకటి అని నిర్మలా సీతారామన్ ప్రశంసించారు. సున్నా శాతం పేదరికమే మా లక్ష్యమని, వికాస్ భారత్‌లో వంద శాతం క్వాలిటీ విద్య ఉంటుందని, 2024-25లో ఎకానమీ వృద్ధి అంచనా 6.4 శాతం, 2025-26కు అంచనా 6.3-6.8 శాతానికి తీసుకెళ్తామన్నారు. సబ్ కా వికాస్‌కు వచ్చే ఐదేళ్లు సువర్ణవకాశం ఉంటుందన్నారు. మేం చేపట్టిన సంస్కరణలు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశాలుగా మారాయని, ఆరు రంగాల్లో సమూల మార్పులు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం ఉంటుందని, ఇన్‌ఫ్రా, మధ్యతరగతి ప్రజల వికాసమే లక్ష్యంగా ఐదేళ్ల ప్రణాళిక ఉంటుందని, పప్పుధాన్యాల కోసం ఆరు సంవత్సరాల ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. లాజిస్టిక్ వ్యవస్థగా ఇండియన్ పోస్ట్, పోస్టల్ శాఖకు కొత్త రూపు ఇచ్చేలా ప్రణాళిక, ఈశాన్య రాష్ట్రాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమకు ప్రోత్సాహం, నేషనల్ మ్యాన్‌ఫ్యాక్షరింగ్ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులు దిద్దామని, అన్ని ప్రభుత్వ స్కూల్స్ కు బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందిస్తున్నామని, పదేళ్లలో ఐఐటీల్లో విద్యార్థుల సంఖ్య రెట్టింపుగా మారిందని, ఐఐటి పాట్నా విస్తరణకు నిర్ణయం తీసుకున్నామని, విద్యారంగంలో ఎఐ వినియోగం తీసుకొస్తున్నామని, ఐదేళ్లలో అదనంగా 75 వేల మెడికల్ సీట్లు ఏర్పాటు చేశామని, బిహార్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఏర్పాటు చేయడంతో రూ.30 వేలతో స్ట్రీట్ వెండర్స్‌కు క్రెడిట్ కార్డులు ఇచ్చామని, బొమ్మల తయారీకి ప్రత్యేక పథకం రూపొందించామన్నారు. అన్ని జిల్లా ఆస్పత్రుల్లో డే-కేర్ క్యాన్సర్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా, 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ కోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ సంస్కరణలు అమలు చేసే రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు ఇస్తామని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. ఈ క్రమంలో వివిధ శాఖలకు కేటాయింపులు ఇలావున్నాయి. రక్షణ రూ. 4,91,732 కోట్లు, గ్రావిరీణాభివృద్ధి రూ. 2,66,817 కోట్లు,హెూం రూ. 2,33,211 కోట్లు, వ్యవసాయ, అనుబంధ రంగానికి రూ. 1,71,437 కోట్లు, విద్య రూ. 1,28,650 కోట్లు,ఆరోగ్య రూ. 98,311 కోట్లు, పట్టణాభివృద్ధి రూ. 96,777 కోట్లు, ఐటి, టెలికం రూ. 95,298 కోట్లు, విద్యుత్ రూ. 81,174 కోట్లు, వాణిజ్య, పరిశ్రమలు రూ. 65,553 కోట్లు, సామాజిక సంక్షేమం రూ. 60,052కోట్లు, వైజ్ఞానికి విభాగాలకు రూ. 55,679 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఆదాయపన్ను నుంచి 22 శాతం, కేంద్ర ఎక్సైజ్ నుంచి 5 శాతం, జిఎస్టి, ఇతర పన్నుల నుంచి 18 శాతం, కార్పొరేషన్ పన్ను ద్వారా 17 శాతం కస్టమ్స్ ద్వారా... 4 శాతం, అప్పులతో కాని క్యాపిటల్ రిసిప్ట్స్ ద్వారా 1 శాతం, పన్నేతర ఆదాయం 9 శాతం, అప్పులు, ఇతర మార్గాల ద్వారా 24 శాతం ఆదాయం సమకూరుతుందని వివరించారు. వడ్డీ చెల్లింపులకు 20 శాతం,కేంద్ర ప్రభుత్వ పథకాలకు 16 శాతం,కీలక సబ్సిడీలకు 6 శాతం,రక్షణ రంగానికి 8 శాతం, రాష్ట్రాలకు పన్నులు, డ్యూటీల ద్వారా చెల్లింపుల్లో 22 శాతం, ఫైనాన్స్ కమిషన్, ఇతర బదిలీల ద్వారా 8 శాతం, కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలకు 8 శాతం, ఇతర ఖర్చులకు 8 శాతం, పెన్షన్స్‌లకు 4 శాతం ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. దాదాపు 140 కోట్ల మంది భారతీయుల భవిష్యత్తును నిర్దేశిరచే ఈ కేంద్ర పద్దును ఆమె ప్రవేశపెట్టడం ఇది ఎనిమిదోసారి. తద్వారా ఎక్కువసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగా అరుద్కైన ఘనత సాధించారు. అత్యధికసార్లు బడ్జెట్లను ప్రవేశపెట్టిన రికార్డు మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ పేరిట ఉంది. ఆయన 10 పద్దులను పార్లమెంట్‌కు సమర్పించారు. ఆ తర్వాత పి.చిదంబరం, ప్రణబ్‌ముఖర్జీ వంటి వారున్నారు. నిర్మలా సీతారామన్ క్రమంగా వారి రికార్డులకు చేరువవుతున్నారు. అయితే ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో వరుసగా అత్యధిక బ్జడెట్‌లను ప్రవేశపెట్టిన రికార్డును నిర్మలమ్మ కొనసాగిస్తున్నారు. ఎక్కువసార్లు పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మహిళామంత్రి గానే కాకుండా.. అత్యధిక సమయం బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డు కూడా నిర్మలమ్మ ఖాతాలోనే ఉంది. 2020-21లో బడ్జెట్ ప్రవేశపెడుతూ 162 నిమిషాల పాటు ప్రసంగించారామె. అయితే ఒంట్లో నలతగా ఉండడంతో మరో రెండు పేజీలు మిగిలిఉండగానే ప్రసంగాన్ని ముగించారు. దీంతో బడ్జెట్ చరిత్రలో ఇదే ఇప్పటివరకు సుదీర్ఘ ప్రసంగంగా కొనసాగుతోంది. అంతకంటే ముందు 2019-20 బడ్జెట్లో భాగంగా 137 నిమిషాల పాటు ఆమె చేసిన ప్రసంగం నిడివిపరంగా రెండో అతిపెద్దది. అంతకుముందు 2003-04బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన జశ్వంత్‌సింగ్ 135 నిమిషాల పాటు మాట్లాడారు. 2024-25 బడ్జెట్ ప్రసంగంలో పెద్ద పద్దును 86 నిమిషాల్లో (1 గంట 26 నిమిషాలు) ప్రవేశపెట్టారు. ఆమె బడ్జెట్ ప్రసంగాల్లో అదే అతి చిన్నది. కాగా నేడు ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో 74 నిమిషాల పాటు ప్రసంగించారు.

# కేయు నూతన రిజిస్ట్రార్ గారిని కలిసిన కేయు పార్ట్ టైం అధ్యాపకుల సంఘం నాయకులు



కేయు క్యాంపస్, నేటిధాత్రి :
కాకతీయ యూనివర్సిటీ నూతన రిజిస్ట్రార్ గా పదవి భాధ్యతలు చేపట్టిన ఆచార్య రాంచంద్రం సర్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పులా గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన కేయు పార్ట్ టైం అధ్యాపకుల సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు సోల్తి.కిరణ్ గౌడ్ జనరల్ సెక్రటరీ డా.నాగేశ్వర్ రావు,సుమంత్,మోహన్ శ్రీకాంత్ యాదవ్,శ్యాసుందర చారి,రవీందర్,రజినీకాంత్,డాక్టర్ జి. మాణిక్యరావు డాక్టర్ పి. శ్రీనివాస్ డాక్టర్ వై .ప్రభాకర్,సోమలింగం లక్ష్మణ్,మరియు సీనియర్ పార్ట్ టైం అధ్యాపకులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం జరిగింది

వెలిచాల రాజేందర్ రావు



కరీంనగర్ జిల్లా, నేటిధాత్రి :
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి గుండు సున్నానే దక్కిందని, కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను తన రాజకీయ అవసరాలకే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు విమర్శించారు. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదని పేర్కొన్నారు. శనివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికలు ఉన్న బీహార్ రాష్ట్రానికి బడ్జెట్లో అత్యధిక ప్రాధాన్య మిచ్చిందని పేర్కొన్నారు. ఇలాంటి వైఖరితో వికసిత్ భారత్ సాధ్యమవుతుం దా..? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన అంశాలకు కూడా బడ్జెట్లో మొండి చేయి చూపారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం విన్నవించిన ప్రతిపాదన లను పరిగణనలోకి తీసుకోకపోవడం కేంద్ర ప్రభుత్వాధమన నీతి బయటపడుతుందన్నారు. దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశపెట్ట డం బాధాకరం అన్నారు. బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా? ఈ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా? అని నిలదీశారు. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, బిజెపి ఎంపీలు ఉండి రాష్ట్రానికి ఏం సాధించారని ప్రశ్నించారు. వారంతా పూర్తిగా వైఫల్యం చెందారని, తెలంగాణకు ఒక్కటంటే ఒక్క పెద్ద ప్రాజె క్టును కూడా సాధించలేక పోవడం వారి అసమర్థతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించలేకపోయారని ఆరోపించారు. రాష్ట్రానికి ఇండియన్ ఐఐఎం, ట్రిపుల్ ఐటీ, నవోదయ, సైనిక్ స్కూల్స్ ఇవ్వాలని ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నా బడ్జెట్లో వాటి ప్రస్తావనే లేదన్నారు. కరీంనగర్ నుంచి ప్రాతిని ధ్యం వహిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్ కరీంనగర్ నియోజకవర్గానికి సంబంధించి ఏ ఒక్క ప్రాజెక్టు సాధించలేకపోయారని విమర్శించారు..

# సోలార్ ప్లాంట్ ఏర్పాటు స్థలాన్ని పరిశీలన



బాలానగర్ / నేటిధాత్రి :
బాలానగర్ మండలం పెద్దాయపల్లి గ్రామ రెవిన్యూ శివారులో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్న స్థలాన్ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శనివారం పరిశీలించారు.
మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేయనున్న సోలార్ ప్లాంట్ కు పెద్దాయి పల్లి గ్రామ శివారులో సర్వే నెంబర్ 63 స్థలంలో 4 ఎకరాలు గుర్తించారు. ఈ సోలార్ ప్లాంట్ ద్వారా ఒక మెగావాట్ విద్యుదుత్పత్తి చేయనున్నారు. ఈ కార్యక్రమంలో డి.అర్. డి.ఆర్ నర్సింహులు, రెడ్కో డి.ఎం.మనోహర్ రెడ్డి,ఎస్.పి.డి.సి.యల్ డి.ఈ చంద్ర మౌళి, ఏ.పి.ఎం.నాగ రాజు,తహశీల్దార్ శ్రీనివాస రెడ్డి,ఎం. పి డి.ఓ,అనిల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# రాష్ట్రపతి భవన్ వేదికగా కమాండెంట్ పూనమ్ గుప్తా పెళ్లి!



న్యూఢిల్లీ, నేటిధాత్రి :
దేశ రాజధాని ఢిల్లీలోని రాష్ట్రపతి భవనంలో పెళ్లి భాజాలు మ్రోగనున్నాయి, రాష్ట్రపతి భవన్ లో సిఎస్‌ఓగా సేవలందిస్తున్న సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్, పూనం గుప్తా వివాహానికి, ఈ అత్యున్నత స్థాయి భవనం వేదికగా నిలవనుంది, రాష్ట్రపతి భవన్ చరిత్రలో తొలిసారి ఓ అరుదైన ఘటన చోటు చేసుకోబోతుంది. గతంలో ఎప్పుడూలేని విధంగా ఓ మహిళా ఉద్యో గి వివాహానికి రాష్ట్రపతి భవనం వేదిక కానుంది. రాష్ట్రపతి వ్యక్తిగత భద్రతాధికారి సీఎస్‌ఓగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగిని వివాహానికి భవన్ లో ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. స్వయంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇందుకు ప్రత్యేక అనుమతి ఇచ్చారు. దీంతో ఈనెల 12న భవన్ లోని మదర్ థెరిస్సా క్రౌన్ కాంప్లెక్స్ లో సదరు ఉద్యోగి ని వివాహం జరగనుంది. ఇంతకీ.. రాష్ట్రపతి భవన్ లో పెళ్లిచేసుకోబోయే ఉద్యోగిని ఎవరు.. ఆమెతో పెళ్లిపీటలపై కూర్చునే వ్యక్తి ఎవరు.. ఎందుకని రాష్ట్రపతి ప్రత్యేకంగా ఆ ఉద్యోగిని వివాహాన్ని భవనంలో జరుపుకునేందుకు అనుమతి ఇచ్చారు.. రాష్ట్రపతి వ్యక్తిగత భద్రతాధికారి (పీఎస్వో)గా విధులు నిర్వహిస్తున్న సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ పూనమ్ గుప్తా రాష్ట్రపతి భవన్ లోని మదర్ థెరిస్సా క్రౌన్ కాంప్లెక్స్ లో వివాహం చేసుకోనుంది. జమ్మూకశ్మీర్ లో సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ గా సేవలందిస్తున్న అవనీశ్ కుమార్ తో పూనమ్ గుప్తా వివాహం జరగనుంది. వరుడు కూడా సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కావడంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వారి వివాహం రాష్ట్రపతి భవన్ లో జరిగేందుకు ప్రత్యేక అనుమతి ఇచ్చారు. అయితే, భద్రతాకారణాల దృష్ట్యా ఈనెల 12వ తేదీన జరిగే వారి వివాహానికి కుటుంబ సభ్యులు, కొద్దిమంది బంధువులు, అత్యంత సన్నిహితులకు మాత్రమే ఆహ్వానాలు వెళ్లాయి. పూనమ్ గుప్తా స్వస్థలం మధ్యప్రదేశ్ రాష్ట్రం శివపురి జిల్లాలోని శ్రీరామ్ కాలనీ. ఆమె తండ్రి రఘువీర్ గుప్తా. ఆయన నవోదయ విద్యాలయంలో ఆఫీస్ సూపరింటెండెంట్ గా పనిచేస్తున్నారు. పూనమ్ గుప్తా ఆంగ్ల సాహిత్యంలో పోస్టు గ్రాడ్యుయేట్ చేశారు. ఆమె బీఈడీ పూర్తి చేశారు. 2018లో యూపీఎస్సీ నిర్వహించిన సీపీఎఫ్ పరీక్షలో 81వ ర్యాంక్ సాధించారు. అనంతరం సీఆర్పీఎఫ్ లో అసిస్టెంట్ కమాండెంట్ గా పోస్టింగ్ లభించింది. విధుల పట్ల పూనమ్ అంకితభావం, వృత్తి నైపుణ్యం, ఆమె ప్రవర్తన రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఆకట్టుకుంది. ఆమె పెళ్లి గురించి తెలుసుకున్న ద్రౌపది ముర్ము.. రాష్ట్రపతి భవన్ లో వివాహం చేసుకునేం దుకు ప్రత్యేక అనుమతి ఇచ్చారు.

# వేతన జీవులకు భారీ ఊరట

- 12 లక్షల వరకు పన్ను మినహాయింపు
- కొత్త ఆదాయచట్టంపై వచ్చే వారం బిల్లు
- బడ్జెట్‌లో ప్రకటించిన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

న్యూఢల్లీ,నేటిధాత్రి:
కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మధ్యతరగతి, వేతన జీవులకు శుభవార్త చెప్పారు. కొత్త పన్నవిధానంలో రూ.12 లక్షల ఆదాయం వరకు ఎటువంటి పన్నులు చెల్లించాల్సిన అవసరం ఉండదని ప్రకటించారు. దీంతోపాటు ఆ విధానంలో శ్లాబ్‌లను కూడా మార్చారు. దీనికి మరో రూ.75 వేలు స్టాండర్డ్ డిడక్షన్ కలిపితే రూ.12,75,000 వరకు పన్ను ఉండదు. కొత్త పన్ను విధానంలో మార్చిన శ్లాబ్‌లు.. ఈ విధంగా ఉన్నారు. రూ.0-4 లక్షలు - సున్నా, రూ.4-8 లక్షలు - 5 శాతం, రూ.8-12 లక్షలు - 10శాతం, రూ.12-16 లక్షలు - 15శాతం, రూ.16-20 లక్షలు - 20శాతం, రూ.20-24 లక్షలు - 25శాతం, రూ..24 లక్షల పైన 30 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. కొత్త పన్ను ప్రకటనతో ప్రస్తుతం రూ.12 లక్షల ఆదాయం వరకు ఉన్నవారికి అత్యధికంగా రూ.80,000 వరకు మిగిలే అవకాశం ఉంది.
గతంలో కొత్త పన్ను విధానం ప్రకారం రూ.15 లక్షల ఆదాయం దాటితే వారు ఏకంగా 30శాతం పన్ను చెల్లించాల్సి వచ్చేది. కానీ, ఇప్పుడు రూ.16-20 లక్షలు, రూ.20-24 లక్షలు, రూ.24 లక్షలు ఆ పైన కొత్త శ్లాబ్‌లను తీసుకొచ్చారు. దీంతో రూ.24 లక్షల ఆదాయం దాటితేనే 30శాతం పన్ను పడుతుంది. దీంతో
గతంలో రూ.15-24 లక్షల మధ్య బ్రాకెట్లో ఉన్నవారికి లబ్ది చేకూరనుంది. ఈ ప్రకటనతో 'మధ్యతరగతిపై పన్ను భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది, దీని వల్ల చేతుల్లో ఎక్కువ డబ్బు ఉంటుంది.' అని ఆర్థిక మంత్రి సీతారామన్ పార్లమెంటులో మాట్లాడుతూ చెప్పారు. గృహ వినియోగం, పొదుపు, పెట్టుబడిపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందన్నారు. తగ్గించిన స్లాబ్ రేట్లతోపాటు, సాధారణ ఆదాయంలో రూ.12 లక్షల వరకు సంపాదించే వ్యక్తులకు పన్ను నుంచి మినహాయింపు పొందుతారు. ఫలితంగా ఈ ఆదాయంలో ఉన్న పన్ను చెల్లింపుదారులు ఎటువంటి ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. ఉదాహరణకు, రూ. 12 లక్షల ఆదాయం ఉన్న వ్యక్తికి రూ. 80,000 పన్ను ప్రయోజనం లభిస్తుంది, ఇది ప్రస్తుత పన్ను నిర్మాణం ప్రకారం చెల్లించాల్సిన పన్నులో 100? తగ్గింపు ఉంటుంది. అదేవిధంగా రూ. 18 లక్షలు సంపాదించే వ్యక్తికి రూ. 70,000 తగ్గింపు లభిస్తుంది. అయితే రూ. 25 లక్షల ఆదాయం ఉన్న పన్ను చెల్లింపుదారుకు రూ. 1,10,000 పన్ను ప్రయోజనం లభిస్తుంది. పన్ను చెల్లింపుదారులకు స్పష్టమైన ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొత్త ప్రతిపాదనలు ప్రభుత్వానికి నష్టం కలిగిస్తాయి. మార్పుల ఫలితంగా ప్రత్యక్ష పన్నులలో (ఆదాయ పన్ను) రూ. 1 లక్ష కోట్ల నష్టం వాటిల్లుతుందని భావిస్తున్నారు. అదనంగా, కస్టమ్స్ సుంకాలు సహా పరోక్ష పన్నులు దాదాపు రూ. 2,600 కోట్ల నష్టం వాటిల్లుతుంది. పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కల్పించే లక్ష్యంతో ఈ కొత్త పన్ను ప్రతిపాదనలను అమలు చేయడానికి ప్రభుత్వం ఈ మొత్తాన్ని ఆదాయాన్ని వదులుకోవడానికి సిద్ధంగా ఉంది. పాత పన్ను విధానాన్ని మాత్రం ఆర్థిక మంత్రి ఈసారి కదిలించలేదు. దీని ప్రకారం రూ.2.5 లక్షల వరకు పన్ను లేదు. అక్కడినుంచి రూ.5 లక్షల వరకు 5 శాతం, రూ.5,00,001 నుంచి రూ.10 లక్షల వరకు 20 శాతం, ఆ తర్వాత నుంచి 30 శాతం పన్ను విధిస్తారు. ప్రజల చేతిలో నగదును పెంచేందుకు, కొత్త పన్ను విధానాన్ని ఆకర్షణీయంగా మార్చేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. దీనికి అదనంగా పన్ను శ్లాబులను మార్చడంతో ఉన్నత ఆదాయ వర్గాలను కూడా సంతృప్తి పర్చారు. మధ్యతరగతి వర్గాలు మిగులు ఆదాయాలను సేవింగ్స్, మ్యూచువల్ ఫండ్స్, స్టాక్స్‌మార్కెట్లకు, రియల్ ఎస్టేట్ రంగానికి బూస్ట్ ఇవ్వొచ్చు. చాలాకాలంగా ఎదురుచూస్తున్న వేతన జీవికి ఇది తీపికబురు.
ఈ సందర్భంగా ఆదాయ పన్ను విధానంలో సంస్కరణలకు కేంద్రం కీలక ముందడుగు వేసింది. వచ్చే వారం ఆదాయ పన్నుపై బిల్లును తీసుకురానున్నట్లు నిర్మలమ్మ తెలిపారు.'ముందు విశ్వాసం-తర్వాతే పరిశీలన' అనే విధానాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు వచ్చే వారం కొత్త ఆదాయ పన్ను బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోతున్నాం. ఈ బిల్లు ఆదాయ పన్ను విధానాన్ని మరింత సులభతరం చేస్తుంది. ప్రస్తుత ఆదాయ పన్ను నిబంధనల్లో సగానికి తగ్గిస్తాం. టీడీఎస్, టీసీఎస్‌ను కూడా క్రమబద్ధీకరిస్తాం' అని ఆర్థిక మంత్రి వెల్లడిరచారు. ఈ సందర్భంగా వృద్ధులకు నిర్మలమ్మ ఉపశమనం కల్పించారు. 'సీనియర్ సిటిజన్స్‌కు వడ్డీపై వచ్చే ఆదాయంపై టీడీఎస్ పరిమితిని రూ.50వేల నుంచి రూ.లక్షకు పెంచుతున్నాం. ఇక, అద్దెలపై వచ్చే ఆదాయంపై టీడీఎస్‌ను రూ.2.4లక్షల నుంచి రూ.6లక్షలకు పెంచుతున్నాం' అని ఆర్థిక మంత్రి వివరించారు. ఇక, ఐటీ రిటర్నుల సమర్పణకు గడువును పెంచారు. ఏదైనా మదింపు సంవత్సరానికి అప్‌డేటెడ్ రిటర్నులు సమర్పించేందుకు ప్రస్తుతం ఉన్న రెండేళ్ల కాలపరిమితిని నాలుగేళ్లకు పెంచుతున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. ఉన్నత విద్య కోసం తీసుకునే రుణాలకు టీసీఎస్‌ను మినహాయిస్తున్నట్లు వెల్లడిరచారు. ఇన్‌కమ్ ట్యాక్స్‌లో ఉన్న అనవసర సెక్షన్లు తొలగిస్తామని స్పష్టం చేశారు. బిఎన్ఎస్ స్ఫూర్తితో కొత్త ఇన్‌కమ్ ట్యాక్స్ బిల్లు తీసుకొస్తామని, లిటిగేషన్లు తగ్గించేలా ఇన్‌కమ్ ట్యాక్స్ విధానం ఉంటుందని వివరించారు. మిడిల్ క్లాస్ ప్రజలను దృష్టిలో పెట్టుకొని వ్యక్తిగత పన్ను విధానం తీసుకొస్తామని ప్రకటించారు. టిడిఎస్ పై మరింత క్లారిటీ ఇస్తామని, సీనియర్ సిటిజన్స్‌కు టిడిఎస్ మినహాయింపులు ఉంటాయని అన్నారు. స్వయం సహాయక గ్రూపులకు గ్రావిరీణ్ క్రెడిట్ కార్డులు ఇవ్వడంతో పాటు 6 లైఫ్ సేవింగ్ మెడిసిన్స్‌పై పన్నుల తగ్గిస్తామన్నారు. ఇవి బ్యాటరీ పరిశ్రమలకు ప్రోత్సాహకాల కోసం క్లీన్‌టెక్ మిషన్ ఏర్పాటు చేస్తామని, మరో 120 రూట్లలో ఉడాన్ పథకం అమలు చేయడంతో పాటు పర్యాటక ప్రాంతాలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి 22
పర్యాటక ప్రాంతాల అభివృద్ధి చేస్తామన్నారు. ఇన్సూరెన్స్ రంగంలో వంద శాతం ఎఫ్ డిఐలకు అనుమతి ఉంటుందని, ప్రీమియం మొత్తాన్ని దేశంలోనే పెట్టుబడి పెట్టే విదేశీ సంస్థలకు అనుమతి ఇస్తామని నిర్మలా చెప్పారు.




- బెల్ట్‌ల జోరుతో మారు మోగుతున్న భద్రాచలం
- పట్టణం బెల్ట్ షాపుల్లో ఎక్కువ గా యువకులే కనిపిస్తున్న దృశ్యం.
- పట్టించుకోని ఆబ్కారీ శాఖ అధికారులు...

భద్రాచలం, నేటిధాత్రి :
వైన్ షాప్ లో అయితే అందరికీ తెలిసిపోతుంది అని బెల్ట్ షాపులువైపు మద్యం మత్తులో యువత గంజాయి, సిగరెట్లకు బానిసలు అయ్యి... పెడదారి పడుతున్న యువకులు. బడి గుడి అని తేడా లేకుండా భద్రాచలం పట్టణంలో చలి చీమల పుట్టల్లా పుట్టుకొస్తున్న బెల్టు షాపులు. రామాలయం కు వెళ్లే దారిలో సినిమా హాల్ ల ప్రాంతం మొదలుకొని, చర్ల రోడ్డు, ఐటీడీఏ రోడ్డులో ఉన్న శివాలయం ఎదుట కూనవరం రోడ్డు లో ఉన్న ఫంక్షన్ హాల్ ప్రాంతంలో పలు కాలనీలలో నివాసాల మధ్యనే ఉదయం 6 గంటల నుండి అర్ధరాత్రి వరకు నిర్వహిస్తున్న బెల్ట్ షాపులు. ఉదయం 10 గంటలనుండి అనధికారికంగా ఉన్న 6వ షాప్ హెూల్ సేల్ కౌంటర్ నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, మళ్ళీ మూడు గంటల నుండి సాయంత్రం 4 గంటల సమయం వరకు పట్టణంలో అధికారకంగా అనుమతులు ఉన్న ఆ ఐదు వైన్ షాపుల్లో దొరకని ముఖ్యమైన బ్రాండ్లు బెల్ట్ షాపులకు అమ్మకాలు.

# ప్రజా సమస్యల పరిష్కారంకై ఫిబ్రవరి 20న ఛలో హైదరాబాద్



**చర్ల, నేటిధాత్రి :**
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలుకై ప్రజా సమస్యల పరిష్కారంకై సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ చర్లలో ప్రచార నిర్వహించిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్,వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు కావస్తున్న ఇంతవరకు ఒక సమస్యను కూడా పరిష్కారం చేయ లేదని వారన్నారు.ఇందిరమ్మ ఇండ్లు అనర్హులకు ఇచ్చారని అర్హులైన వారికి నిజమైన పేదవారికి ఇవ్వలేదని వారన్నారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వకపోగా ఫారెస్ట్ వారు దాడులు పెంచారని, సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని వారు తెలియజేశారు. కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలని లక్ష ఉద్యోగాల హామీని భర్తీ చేయాలని విద్యార్థులకు రియంబర్స్మెంట్ ఇవ్వాలని, ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేయాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఏజెన్సీలో పీసా యాక్ట్ ,1/70 చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని వారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆ ప్రభుత్వాన్ని గద్దె దింపి 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెనెక్కిస్తే గద్దెనెక్కినాక బుద్ధి మార్చుకొని ప్రజా సమస్యల్ని పట్టించుకోవడంలేదని వారి సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారంకై ఆరు గ్యారెంటీల అమలుకై ప్రజలంతా ఐక్యంగా చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలిరావాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భీమా, సమ్మక్క ,నందు తదితరులు పాల్గొన్నారు.

# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**హనుమకొండ జిల్లా , నేటిధాత్రి:**
మహబూబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో జెడ్పీఎస్ఎస్ హైస్కూల్ ఆవరణంలో2000- 2001 టెన్త్ బ్యాచ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా నూతన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. క్యాలెండర్ ఆవిష్కరణ నూతన వరవడిని సృష్టించే విధంగా అద్భుతంగా రూపొందించిన విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు పాఠశాల ఉపాధ్యాయులు. అదేవిధంగా వచ్చే సంవత్సరం జరగబోయే సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించి పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని పూర్వ విద్యార్థులు చెప్పారు. కార్యక్రమానికి సహకరించిన బానోతు.వెంకన్న గారికి సహచర బృందం కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో నునావత్ కృష్ణ, బట్టు సురేందర్, మండల మల్లేష్, పూజారి నరేష్, సులేమాన్, మెరుగు మధు, చిక్కుల నరేష్, చాంద్ పాషా, హెచ్ శివ, రామగిరి సతీష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు

**జైపూర్, నేటిధాత్రి :**
జైపూర్ పద్మశాలి సంఘం జైపూర్ మండల కేంద్రంలో పద్మశాలీల ఆరాధ్య దైవం,చిరంజీవి అయినా భక్త మార్కండేయ మహర్షి జయంతిని భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీ భక్త మార్కండేయుని చిత్రపటానికి సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినారు. సంఘము అధ్యక్షుడు వేముల మల్లేష్,ప్రధాన కార్యదర్శి దుస్స భూమన్నలు మాట్లాడుతూ శ్రీ భక్త మార్కండేయుని ఆశీస్సులతో పద్మశాలీలు యాసించే స్థాయి నుండి శాసించే స్థాయికి ఎదగాలని, రాజకీయాలకు అతీతంగా పద్మశాలీలు



ఏకమై రాజ్యాధికారంలో భాగస్వామ్యం కొరకై పోరాడాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో సంఘము గౌరవ అధ్యక్షుడు కర్నె భూమన్న,డాక్టర్ శంకర్,చిలకని వెంకటేష్,దేవయ్య,రామ్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలు

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండల కేంద్రంలో శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాల్లో భాగంగా మార్కెట్ టెంపుల్ లో యాగంతో పాటు ప్రజలందరూ సుఖ సంతోషాలతో పిల్లాపాపలతో ఆరోగ్యంగా ఉండాలని జయంతి ఉత్సవాలు జరగడంతోపాటు మార్కండేయ టెంపుల్ లో యాగం నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి తోపాటు మార్కండేయ. టెంపుల్ కమిటీ మెంబర్స్ తోపాటు ఏఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింహం గౌడ్ మండల



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు మోర రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి మాజీ ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు మునిగిల రాజు లింగాల భూపతి చుక్క శేఖర్ ఎగుర్ల ప్రశాంత్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు

**పాలకుర్తి, నేటిధాత్రి :**
పాలకుర్తి పట్టణ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలను శనివారం మండల కేంద్రంలోని పట్టణ పద్మశాలీ కమ్యూనిటీ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం విద్యార్థి విభాగ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్ హాజరై మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర



సంయుక్త కార్యదర్శి పెనుగొండ రమేష్, పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలకమారి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చిదురాల మార్కండేయ, పోపా జిల్లా కార్యదర్శి చిదురాల ఎల్లయ్య, పెనుగొండ వెంకటేశ్వర్లు, చిలకమారి సోమేశ్వర్, చిలకమారి శ్రీధర్, కామారపు సునీల్, శివ, చిలకమారి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి తెలంగాణ ప్రజలను నిరాశపరిచిన బడ్జెట్

♦ కేంద్ర బడ్జెట్ పై స్పందించిన బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర

**"నేటిధాత్రి" హైదరాబాద్ :**
పార్లమెంట్లో వరుసగా 8వ సారి జాతీయ బడ్జెట్ (కేంద్ర బడ్జెట్)ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ కు హృదయపూర్వక అభినందనలు. ఈ ఆర్థిక (2025-26) సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం 50 లక్షల 65వేల కోట్ల రూపాయల భారీ బడ్జెట్ ను ప్రవేశపెట్టినా ఇందులో తెలంగాణకు ఒక పైసా కూడా ప్రత్యేకంగా కేటాయించకపోవడం తీవ్ర అన్యాయం. ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజల్ని మరోసారి తీవ్ర నిరాశపర్చింది.అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీహార్, ఢిల్లీ రాష్ట్రాలకు వరాల జల్లు కురిపించారు.బీహార్ రాష్ట్రంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ఏర్పాటును ప్రకటించి, తెలంగాణలోని వరంగల్ (మామునూరు) ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణ, కొత్తగూడెం, ఆదిలాబాద్ లలో విమానాశ్రయాల ఏర్పాటు (గ్రీన్ ఫీల్డ్) ఇవ్వకపోవడం తీవ్ర అభ్యంతరకరం.ఈ విషయమై పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును స్వయంగా కలిసి వినతిపత్రమిచ్చి కోరడం జరిగింది.అయినా కూడా ఈ విమానాశ్రయాల ఏర్పాటు గురించి బడ్జెట్ లో ప్రస్తావించకపోవడం అన్యాయం.పాలమూరు-రంగారెడ్డి సాగునీటి ప్రాజెక్ట్ కు జాతీయ హోదానిచ్చి నిధులు కేటాయించాలనే తెలంగాణ ప్రజల న్యాయమైన డిమాండ్ ను పెడచెవిన పెట్టడం శోచనీయం.బీఆర్ఎస్ కొన్నేళ్లుగా డిమాండ్ చేస్తున్న బయ్యారం ఉక్కు కర్మాగారం, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ (ఐఐఎం), మరికొన్ని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటీ)లు,సైనిక్ స్కూల్స్,కొత్తగా ఏర్పడిన జిల్లాలలో



నవోదయ పాఠశాలల ఏర్పాటు ప్రస్తావన లేకపోవడం శోచనీయం. ఈ బడ్జెట్లో రూ. 12లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపునిచ్చి మధ్య తరగతి ప్రజలకు ఊరట కల్పించడం సంతోషకరం నిర్మలమ్మ కు తెలంగాణతో సత్సంబంధాలు ఉండి కూడా బడ్జెట్లో ఈ విధంగా వివక్ష చూపడం తీవ్ర విచారకరంఅని రవిచంద్ర తెలిపారు.

# బీసీ రాజకీయ యుద్ధభేరి జయప్రదం చేయండి

**హనుమకొండ జిల్లా, నేటిధాత్రి :**
హనుమకొండ జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఈరోజు బిసి రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని చెప్పి బిసి భవన్ రాంనగర్ నందు ఏర్పాటుచేసిన సమావేశంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల రవికుమార్ ప్రధాన కార్యదర్శి పెరుకారి శ్రీధర్ కోశాధికారి పూజారి సత్యనారాయణ బక్కి రాజ్ కుమార్ మందాటి మహేందర్ కందుల సృజన్ కాంత్ తదితరు లు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు డివిజన్లో ఉండబడే



మున్నూరు కాపులు అందరు కూడా ఈ యొక్క సభను విజయవంతం చేయాలని చెప్పి ప్రతి ఒక్క డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మండల అధ్యక్ష కార్యదర్శులు ముందుండి ఈయొక్క కార్యక్రమాన్ని నడిపియాలని జిల్లా పక్షాన ఏకకంఠంగా తెలియజేస్తున్నాం.

# పారా అథ్లెటిక్స్ లో దేవాకు బంగారు పతకాలు

**హనుమకొండ జిల్లా, నేటిధాత్రి :**
మండలంలోని బొల్లికొండ గ్రామానికి చెందిన నునావత్ దేవా రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్ పోటీల్లో అత్యంత ప్రతిభ చూపి రెండు బంగారు పతకాలు, ఒక కాంస్య పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. జనవరి 28వ తేదీన హైదరాబాద్ లోని గచ్చిబౌలిలో నిర్వహించిన తెలంగాణ ఏడో రాష్ట్రస్థాయి పారా అథ్లెటిక్స్ లో నునావత్ దేవా జావలిన్ త్రో, డిస్కస్ త్రో పోటీల్లో అత్యంత ప్రతిభ చూపి రెండు బంగారు పతకాలు, లాంగ్ జంప్ లో ఒక కాంస్య పతకం సాధించారు. అలాగే ఈనెల 17వ నుంచి 20వ తేదీ వరకు తమిళనాడులోని చెన్నైలో జరగబోయే 23వ నేషనల్ పారా అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ క్రీడా పోటీలకు దేవా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ పారా అథ్లెటిక్స్ అధ్యక్షుడు శేఖర్ విస్లావత్, జనరల్



సెక్రటరీ ప్రశాంత్ మెరిట్ సర్టిఫికెట్, పతకాలు అందజేసి అభినందించారు.

# త్రాగునీటి సమస్యలపై అధికారుల ప్రత్యేక దృష్టి

**జైపూర్, నేటిధాత్రి :**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలో ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యగా ఈ నెల1 నుంచి 10 వరకు మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరా సఫలీకృతులను, సమస్యలను తెలుసుకుని పరిష్కరించ డానికి సంబంధిత అధికారులతో గ్రామాలలో నీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఎంపీడీవో సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని గ్రామాలలో నీటి సమస్యలు లేకుండా,ప్రజలు ఇబ్బంది పడకుండా కట్టుదిట్టంగా సర్వే నిర్వహించాలని మిషన్ భగీరథ సంబంధిత అధికారులను ఎంపీడీవో సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు శనివారం ఇందారంలోని నజీర్ పల్లె,దొరగారి పల్లెలలో మండల అధికారుల బృందంతో కలిసి ఓ హెచ్ ఎస్ ఆర్ ట్యాంకులను పరిశీలించి,ఇంటింటా



పర్యటించి,మిషన్ భగీరథ నీటిని త్రాగునీటి అవసరాలకు వాడుకోవాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. వాటర్ పైప్ లైన్ లీకేజీలు లేకుండా చూసుకుంటూ,వాటర్ ట్యాంకులకు మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ లను అనుసంధానించి,గ్రామంలోని ప్రతి ఇంటికి నీటి సరఫరా చేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంట్రా డివిజన్ ఈ ఈ జి. వెంకటేష్,గ్రిడ్ సబ్ డివిజన్ డిప్యూటీ ఈ ఈ వి. వెంకటేష్,ఎంపీఓ శ్రీపతి బాపు రావు,డిప్యూటీ ఈ ఇంట్రా చెన్నూర్ విద్యాసాగర్,ఏఈఈ వినయ్ కుమార్, పంచాయతి కార్యదర్శలు,పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఏఎస్ఐ శంకర్‌ను అభినందించిన దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు

**భద్రాచలం, నేటిధాత్రి :**
ఇటీవల ట్రాఫిక్ ఏఎస్ఐగా పదోన్నతి పొందిన శంకరును దిశ ప్రొడక్షన్ వెళ్ళిపోయారు ఫౌండేషన్ సభ్యులు శనివారం శాలువతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి మాట్లాడుతూ రక్షణ రంగంలో విధులు నిర్వహిస్తున్న పోలీసులు ఎటువంటి విశ్రాంతి లేకుండా 24 గంటలు 365 రోజులు సేవలందిస్తుంటారని అన్నారు. పోలీస్ శాఖలో అంచలంచెలుగా ఎదుగుతూ ఏఎస్ఐ స్థాయికి ఎదిగిన శంకర్ విధి నిర్వహణలో అత్యంత నిబద్ధతతో పనిచేస్తున్నారని కొనియాడారు. భద్రాచలం అంటే ఏజెన్సీ



కేంద్రంలో మహిళలకు రక్షణ కల్పించడంలో భద్రాచలం పోలీస్ శాఖ అభినందనీయంగా పనిచేస్తుందని ఇటువంటి పోలీస్ శాఖలో ఉన్న ప్రతి ఒక్కరిని గౌరవించడం స్వచ్ఛంద సంస్థల ప్రధాన బాధ్యత అని అన్నారు. దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు బివి రాజు ఉపాధ్యక్షురాలు కళ్యాణి ఇలా ఆదేశానుసారం అనేక రకాల సేవా కార్యక్రమం నిర్వహిస్తున్న కమిటీ ఇటువంటి నిజాయితీ అధికారులను కూడా అభినందిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దిశా కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలి

**ఇంచార్జ్ హెచ్ఎం శ్రీరామ్ రఘుపతి**

**చిట్యాల, నేటిధాత్రి :**
విద్యార్థులు పోటీతత్వాన్ని పెంపొందించుకోవాలని చిట్యాల మండల కేంద్రంలో ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం శ్రీరామ్ రఘుపతి అన్నారు. మండల కేంద్రంలోని జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫిజికల్ సైన్స్ ఫోరం వారు నిర్వహిస్తున్నటువంటి భౌతిక రసాయన శాస్త్ర ప్రతిభా పోటీలలో భాగంగా శుక్రవారం రోజు మండలస్థాయి ప్రతిభా పోటీ పరీక్షను ఆన్లైన్ పద్ధతిలో చిట్యాల మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు మండల కన్వీనర్ గౌర్రె విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిట్యాల ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీ రామ్ రఘుపతి హాజరై మాట్లాడారు భౌతిక రసాయన శాస్త్రం యొక్క ప్రాముఖ్యతను వివరించి విద్యార్థులు పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలని నిత్యజీవితంలో భౌతిక రసాయన శాస్త్రాలను భాగంగా చేసుకుని శాస్త్ర సాంకేతిక రంగాలలోని మార్పులకి అనుగుణంగా విద్యార్థులు సన్నద్ధం కావాలని తెలియజేశారు. ఈ పోటీలో జిల్లా పరిషత్ నైన్ పాక ఉన్నత పాఠశాల కు చెందిన పి .అజయ్ ప్రథమ, జి .శృతిక ద్వితీయ, పి .రమ్యశ్రీ తృతీయ స్థానాలు పొందడం జరిగింది. వీరికి ఫిజికల్ సైన్స్ ఫోరం వారు అందించినటువంటి షీల్డ్ లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు కల్పన, రహీం పాషా, రాధిక, స్వాతి ,రాజు, లక్ష్మి, సిరివెన్నెల, సుమన్, ఉమ తదితరులు పాల్గొన్నారు.

# కేజీవిబి పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ప్రారంభం

**ముఖ్య అధితిగా ఎమ్మెల్యే యెన్నం..**

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
తెలంగాణలో విద్యకు మహర్దశ ప్రారంభమైందని అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గం లోని కోడూరు కస్తుర్బా బాలికల విద్యాలయంలో తన సొంత నిధులతో ఇంటర్ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబ్ ను మరియు ముడా నిధులతో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి అయిన తర్వాత విద్య పైన అధిక శ్రద్ధ చూయిస్తున్నారని, గత పది సంవత్సరాల కంటే కూడా ఈ సంవత్సరం విద్యకు అధిక నిధులు కేటాయించామని ఆయన స్పష్టం చేశారు. ప్రైవేటు కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, డైట్ చార్జీలు సైతం భారీగా పెంచామని ఆయన గుర్తు చేశారు. మీరు మంచిగా చదువుకొని సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలనే మా ఆకాంక్ష అని ఆయన స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్‌గా అభివృద్ధి చేయుటకు రాష్ట్ర ముఖ్యమంత్రి కృతనిశ్చయంతో ఉన్నారని అందుకే పాలమూరు యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కాలేజ్ మరియు న్యాయ కళాశాల ను మంజూరు చేశారని అలాగే మదీనా ఎడ్యుకేషనల్ సొసైటీ వారి బిఇడి కళాశాల వద్ద మైనారిటీ ఇంజనీరింగ్ కళాశాలను కూడా నూతనంగా ఏర్పాటు చేస్తున్నామని ఆయన



గుర్తు చేశారు. మాకు మొదటి ప్రాధాన్యత విద్యనే అని ఆయన పునరుద్ఘాటించారు. బర్లు గొర్రెలు పెంచుకోవడం కాదు ఉన్నతంగా చదువుకొని పదిమందికి ఉద్యోగాలు ఇచ్చే స్థితిలోకి మీరు ఎదగాలని ఆయన తెలిపారు. తెలుగు, హిందీ ఇంగ్లీషు భాషల్లో ప్రతి ఒక్కరూ ప్రావీణ్యం సంపాదించాలని, ప్రపంచంతో మీరు పోటీ పడాలని ఆయన సూచించారు. ప్రతి రోజూ విధిగా పత్రికలను చదువే అలువాటు చేసుకొంటే జనరల్ నాలెడ్జ్ పొందడంతో పాటు ప్రపంచం లో ఏమి జరుగుతుందో తెలుస్తుందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా కేజీబివి కళాశాలలో తల్లితండ్రులు లేని 11 మంది పిల్లలను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సలహాదారులుగా వారి సంరక్షణకు ఈ సంవత్సర కాలంపాటు చూసుకుంటారని ఇది ఒక ప్రయత్నంగా బాధ్యత గా భావించాలని ఆయన తెలిపారు. ఈ 11 మంది విద్యార్థినులలో ఎమ్మెల్యే కూడా ఒక విద్యార్థినిని యొక్క సంరక్షణ బాధ్యతను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేజీవిబి కళాశాల ప్రిన్సిపాల్ సువర్ణ, ఎంఇఓ కృష్ణయ్య, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు రామచంద్రయ్య, బి యాదయ్య గౌడ్, మాధవ రెడ్డి, ధర్మాపూర్ నర్సింహారెడ్డి, గోవింద్ యాదవ్, రంగయ్య,, కొండయ్య, రాజు, ప్రవీణ్ కుమార్, రియాజ్, తెలుగు గూడెం ఆంజనేయులు, గోపాల్, శ్రీనివాస్ రెడ్డి, రవిందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట మున్సిపల్ వైస్ చైర్మన్‌కు సన్మానం

**ముగిసిన వర్ధన్నపేట మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం**

**నేటిధాత్రి, వర్ధన్నపేట/వరంగల్ :**
వర్ధన్నపేట మున్సిపాలిటీ పాలకవర్గ పదవీ కాలం ముగియడంతో వర్ధన్నపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోమల్ల ఎలేందర్ రెడ్డిని 11వ డివిజన్ బి. ఆర్. ఎస్ నాయకులు ఘనంగా సత్కరించడం జరిగినది. డివిజన్లో అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో ముందుండి డివిజన్ అభివృద్ధిలో తోడ్పాటు అందిస్తూ అనునిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ కార్యకర్తల బాగోగులు చూసి అనేక సమస్యలను ముందుండి పరిష్కరిస్తూ తన రాజకీయ పురోగతిని పెంపొందించుకుంటూ డివిజన్లో తనకంటూ ఒక ముద్ర వేసుకున్న నాయకుడు వైస్ చైర్మన్ ఎలంధర్ రెడ్డి అని కొనియాడారు.




ఇకమీదట ఇలాంటి పదవులు మునుముందు పొందాలని నాయకులు కార్యకర్తలు కోరుకుంటూ శాలువతో సత్కరించడం జరిగినది.
ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అయినవోలు ఆలయ మాజీ డైరెక్టర్ మాడిశెట్టి లక్ష్మణ్ పట్టణ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్ డివిజన్ అధ్యక్షులు పులి సత్యనారాయణ సీనియర్ నాయకులుసిలువేరు రాజు ఆకుల కమలాకర్ రామచందర్ బుంపెల్లి ఎంకన్న చిదు రాల రమేష్ కేదారి మైస వీరేష్ ఎండి సోయల్ పొడిశెట్టి పవన్ బండి సంతోష్ చిలువేరు శ్రీనివాస్ కుదురుపాక ప్రసాద్ ఎడ్ల మల్లికార్జున్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రాన్ని విస్మరించిన కేంద్ర ప్రభుత్వం

- ♦ బడ్జెట్లో ఎన్నికలు ఉన్న రాష్ట్రానికి పెద్దపీట
- ♦ రాష్ట్రానికి మరోసారి మొండి చేయి
- ♦ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సిరిసిల్ల, (నేటిధాత్రి):**
తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం మరో మారు విస్మరించిందని నేడు జరిగిన బడ్జెట్ కేటాయింపుల్లో మరో సారి తెలంగాణ రాష్ట్రానికి నిరాశే ఎదురైందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్(2025-26) పై ప్రభుత్వ విప్



స్పందిస్తూ అన్ని వర్గాలను నిరాశపర్చిన బడ్జెట్ ఇదని,వరుసగా ప్రజలకు పదోసారి నిరాశే మిగిలిందన్నారు.. రాజీవ్ గాంధీ, పి.వి. నరసింహారావు,డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రులుగా ఉన్న సమయంలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లు దేశాన్ని మరో స్థాయికి తీసుకెళ్లాయనీ తెలిపారు. గత పది సంవత్సరాలతో పాటు ప్రస్తుత బడ్జెట్ పూర్తిగా విఫలమై దేశ పురోగతిని అడ్డుకున్నాయన్నారు. ప్రజలను గందరగోళపర్చడమే ప్రధానమంత్రి మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లక్ష్యమని స్పష్టమైందనీ,పేదలు,యువత, రైతులు,మహిళలు.. ఈ నాలుగు వర్గాలను అభివృద్ధి ఇంజిన్‌లుగా పేర్కొన్న కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో చెప్పిన నాలుగు వర్గాలకు పూర్తిగా నిరాశే మిగిలిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో 8 మంది బిజెపి పార్లమెంటు సభ్యులు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న సాధించింది సున్నా అని అన్నారు.. కేవలం ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదన్నారు. మొదటి నుంచి కేంద్ర ప్రభుత్వం ఇదే దోరణిని ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నదనీ దుయ్యబట్టారు.ఢిల్లీ, బీహార్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర బడ్జెట్ తయారు చేసినట్టు ఉందని అన్నారు. ఐదు సార్లు బడ్జెట్‌లో బీహార్ అంశాలను ప్రస్తావించారనీ బడ్జెట్‌లో తెలంగాణ అంశం కానీ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు గురించి మాట్లాడలేదని తెలిపారు. విభజన హామీలు, ట్రైబల్ యూనివర్సిటీ గురించి చెప్పలేదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని బడ్జెట్‌లో నిర్లక్ష్యం చేశారని,తెలంగాణతో తమకు బంధం లేదని ఈ రోజు బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరూపించింది అని ధ్వజమెత్తారు.

# హెూటల్ మేనేజ్‌మెంట్ కాలేజీల్లో ప్రవేశాలు



**డెస్క్, నేటిధాత్రి :**
దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ హెూటల్ మేనేజ్‌మెంట్ కాలేజీల్లో ప్రవేశాలకు నేషనల్ కౌన్సిల్ ఫర్ హెూటల్ మేనేజ్‌మెంట్ జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (%చీజనవీ జీజుజు% 2025)కు ఎన్టీఏ దరఖాస్తులు కోరుతోంది. ఇంటర్ పాసైన వారు ఫిబ్రవరి 15 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగలరు. దరఖాస్తులో తప్పులుంటే ఫిబ్రవరి 17 నుంచి 20 వరకు అవకాశం కల్పిస్తారు. వివరాలకు https://nchm2025.ntaonline.in/ ను చూడగలరు.

# పేకాట స్థావరం పై పోత్కపల్లి పోలీసుల దాడి



**ఓదెల(పెద్దపల్లి జిల్లా) నేటిధాత్రి:** పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పోత్కపల్లి గ్రామ శివారు మానేరు చెక్ డాం వద్ద కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై పోత్కపల్లి పోలీసులు వెళ్లి రైడ్ చేసి ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి తొమ్మిది వేల యాభై రూపాయలు,ఆరు మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకున్నారు.పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. పేకాట ఆడిన వారి వివరాలు 1 పిట్టల ప్రశాంత్2 పిట్టల తిరుపతి 3 దాసరి రాజు 4 నోముల రవీందర్ రెడ్డి 5 ఎండి యూసఫ్ 6 రెడ్డి కుమారస్వామి 7 పిట్టల శంకర్ పై అందరిదీ పోత్కపల్లి గ్రామమేనని ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ గ్రామాలలో పేకాట, కోడి పందాలు ఆన్లైన్ బెట్టింగులు ,బహిరంగ ప్రదేశంలో జూదం,మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే పోత్కపల్లి ఎస్ఐ నెంబర్ 8712656514, కు సమాచారం అందించాలని సూచించారు.చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన ఎంతటి వారినైనా చట్టప్రకారం శిక్షించడం జరుగుతుందని హెచ్చరించినారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. . ఈ కార్యక్రమం లో పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తో పాటు హెడ్ కానిస్టేబుల్ కిషన్, కానిస్టేబుల్ మురహరి అశోక్, శివశంకర్, రాము, హరీష్ లు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా అధ్యక్షుడి రేసులో మోరే రవీందర్ రెడ్డి?



**మొగుళ్ళ పల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడి రేసులో మోరే రవీందర్ రెడ్డి దూసుకెళుతున్నట్లు సమాచారం. విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటాలే లక్ష్యంగా ఏబీవీపీలో క్రియాశీలకంగా పని చేసిన రవీందర్ రెడ్డి బీజేవైఎం, బిజెపి పార్టీలలో వివిధ హోదాల్లో పనిచేసిన ఆయన బిజెపి పార్టీ పటిష్టతకు నిరంతరం శ్రమిస్తూ..నిత్యం ప్రజా సమస్యలపై స్పందిస్తూ..ప్రజల హృదయాలను గెలుచుకున్న ఆయనకు బిజెపి జిల్లా అధ్యక్షుడి బాధ్యతలు అప్పగిస్తే పార్టీ మరింత బలోపితమై జిల్లాలోని రెండు అసెంబ్లీ స్థానాలలో కమలం జెండా ఎగురవేయడం ఖాయమని భావిస్తున్న అధిష్టానం ఆయన వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలియ వచ్చింది. కాగా బిజెపి జిల్లా అధ్యక్షుడి రేసులో ఐదుగురు ఉన్నట్లు సమాచారం.

# ఏజెన్సీలో అక్రమ నిర్మాణాలు నిలుపుదల చెయ్యాలి

- అక్రమ వ్యాపారాలు నిలుపుదల చేయాలి..
- 170/చట్టం పటిష్టంగా అమలు చేయాలి..
- ఏజెన్సీలో బహుళ అంతస్తులు నిర్మాణాలు నిలుపుదల చేయాలి..
- గోండ్వానా సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు రేగ.గణేష్.




**నూగూర్ వెంకటాపురం, (నేటిధాత్రి):** శనివారం నాడు వెంకటాపురం మండలం కొమరం భీమ్ నందు జిల్లా ప్రధాన కార్యదర్శి కనితి వెంకటకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు రేగ గణేష్ పాల్గొని ఏజెన్సీలో 1/70. మరియు 1/59 పెషా చట్టాలకు వీరుద్దంగా వెంకటాపురం మండలంలో 68 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో గిరిజనేతరులు వ్యాపార%శీ% నిమిత్తం అక్రమంగా భారీగా నిర్మాణాలు చేస్తున్నారు గ్రామపంచాయతీ అధికారులు ఏజెన్సీలో చట్టాలకు విరుద్ధంగా నిర్మాణాలకు ఎలా పర్మిషన్ ఇచ్చారని ఆయన మండిపడ్డారు, అదేవిధంగా వెంకటాపురం మండలంలో చట్టాలకు విరుద్ధంగా గ్రావెల్ ఇసుక తోలకాలు విచ్చలవిడిగా జరగడానికి రెవెన్యూ అధికారుల హస్తం ఉందని ఆయన ఆరోపించారు, ఏజెన్సీలో చట్టాలకు విరుద్ధంగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలు బహుళ అంతస్తుల పై %బా౦ =% కేసులు నమోదు చేయాలి, 1/70 చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ



భూములలో గిరిజనేతరులు అక్రమ బహుళ అంతస్తులు నిర్మిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టి145 సెక్షన్ నమోదు చేయాలని ఆయన అన్నారు ఏజెన్సీ చట్టాల మీద అవగాహన లేని అధికారుల వల్లనే ఏజెన్సీలో చట్టాలు అమలు కావడం లేదని అన్నారు, ఏజెన్సీలో ఉద్యోగం చేస్తున్న రెవిన్యూ, గ్రామపంచాయతీ అధికారులకు, పిఓ గారు సొరవ తీసుకొని ప్రత్యేక శిక్షణ ఇప్పించాలని ఆయన అన్నారు, అక్రమ నిర్మాణాలు బహుళ అంతస్తుల పై %బా=% కేసులు నమోదు చేసే వరకు ఉద్యమం ఉధృతం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రేగా గణేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి కణితి వెంకటకృష్ణ సోడి వీరాస్వామి రేగా రమేష్ చేలా రామారావు తదితరులు పాలుగో న్నారు.

# జైళ్ల ఆధునీకరణకు.. కేంద్ర బడ్జెట్‌లో రూ.300 కోట్లు



**న్యూఢిల్లీ, నేటిధాత్రి:** దేశంలోని జైళ్ల ఆధునీకరణ కోసం వచ్చే ఆర్థిక సంవత్సరంలో రూ. 300 కోట్ల బడ్జెట్ కేటాయింపును కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే గత ఆర్థిక సంవత్సరంలో కూడా ప్రస్తుతం మాదిరిగానే రూ. 300 కోట్లు కేటాయించారు. ఆ తర్వాత దానిని రూ. 75 కోట్లకు సవరించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంట్‌లో కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జైళ్ల ఆధునీకరణ కోసం రూ. 300 కోట్లు ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు. కాగా, 2024-25 ఆర్థిక సంవత్సరంలో జైళ్ల ఆధునీకరణ కోసం బడ్జెట్‌లో తొలుత రూ. 300 కోట్లు కేటాయించారు. అయితే ఆ తర్వాత దానిని రూ. 75 కోట్లకు కేంద్ర ప్రభుత్వం సవరించింది. 2023-24లో జైళ్ల ఆధునీకరణకు రూ. 86.95 కోట్లు కేటాయించారు. మరోవైపు సమర్థవంతమైన జైళ్ల నిర్వహణ, సంస్కరణలకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నది. దీని కోసం 2023 మేలో సమగ్ర 'మోడల్ జైళ్ల చట్టాన్ని' ఖరారు చేసింది. హై సెక్యూరిటీ జైలు, ఓపెన్ జైళ్ల ఏర్పాటు, జైళ్ల నిర్వహణ, కరడుగట్టిన నేరస్తులు, ఇతర నేరస్తుల నుంచి సమాజాన్ని రక్షించడం, ఖైదీలకు సంక్షేమ కార్యక్రమాలు, పునరావాస సేవలు వంటివి ఈ చట్టంలో ప్రతిపాదించారు.

# కాంగ్రెస్ పార్టీ బీజేపీ పార్టీ ఆధిపత్య పోరులో నలిగిపోతున్న హుజూరాబాద్ ప్రజలు



**జమ్మికుంట, నేటిధాత్రి:** హుజూరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారు మరియు కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ మధ్య అధిపత్య పోరులో హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వారి సమస్యల్ని ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాని గందరగోళ పరిస్థితి నియోజకవర్గ మొత్తం నెలకొంది అని, దానికి నిదర్శనం హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గారు జమ్మికుంట %వీణా% ఆఫీస్ లో 24 జనవరి 2025 శుక్రవారం రోజున కళ్యాణ లక్ష్మి చెక్కులు 86 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు, వాటిలో 30 చెక్కులు 24 తారీఖున లాస్ట్ డేట్ రోజున ఇవ్వడం వలన కేవలం స్టేట్ బ్యాంక్ అకౌంట్ ఉన్న తొమ్మిదిమంది లబ్ధిదారులకు మాత్రమే చెల్లుబాటు అయ్యాయని, మిగతా 21 మంది లబ్ధిదారులకు వివిధ బ్యాంకుల్లో ఖాతా కల్గి ఉండటం వలన వారికి చెక్కులు చెల్లుబాటు కాలేదని, వాటిని మళ్ళీ రెవెన్యూ అధికారులు రెవెన్యూ డివిజన్ అధికారికి వాపస్ పంపినట్లు ఆరోపించారు, చెక్కులపై మూడు నెలల గడువు ఉన్న వాటిని మూడు నెలలుగా లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా స్థానిక ఎమ్మెల్యే, అధికారులు నిర్లక్ష్యం చేశారని, హుజూరాబాద్ ఎమ్మెల్యే స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు, కేవలం రాజకీయాలు ఎన్నికల టైం లో చేయాలని గెలిచిన తర్వాత నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేసే వారధి గా ఎమ్మెల్యే ఉండాలని డిమాండ్ చేశారు, ఇప్పటివరకు నియోజకవర్గ పరిధిలో ఒక్క రూపాయి నిధులు కూడా కేటాయించలేదని, అభివృద్ధి పనులు చేయలేదని ఆరోపించారు, ఈ కార్యక్రమంలో బచ్చు శివకుమార్, కైలాసకోటి గణేష్, రాజేష్ ఠాకూర్, గరేపల్లి నిరూపరాణి,ఇటుకల స్వరూప, బూరుగుపల్లి రాము, ఠాకూర్ రాకేష్ , ఉడుగుల మహేందర్, కొమ్ము అశోక్, శ్రీవర్తి ప్రవీణ్, జొర్క శ్రీనివాస్, బల్సుకురి రాజేష్, బొజ్జ శరత్ , పసునూటి శివ నాగరాజు, కొండపర్తి ప్రవీణ్, దేవులపల్లి నవీన్ ,కోడూరి శ్రీకాంత్,రోషన్ , సిరియాల విజయ్ తదితరులు పాల్గొన్నారు

# మంద కృష్ణమాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం బడుగులకు దక్కిన గౌరవం

- సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్



**మొగులపల్లి, నేటిధాత్రి:** మూడు దశాబ్దాలుగా అలుపెరగకుండా సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం అభినందనీయమని, ఇది మందకృష్ణ మాదిగకే కాకుండా బడుగులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. శనివారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎత్తిన జెండా దించకుండా..తను నమ్మిన సిద్ధాంతం కోసం కడదాకా పోరాడుతున్న మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ ప్రకటించడం అంటే ఇది సామాజిక ఉద్యమాలు చేస్తున్న వారికి మరింత ప్రోత్సహించే విధంగా భవిష్యత్ తరాలకు ఆదర్శవంతంగా నిలిచే విధంగా ఉండడం కోసమే ఇలాంటి అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ అవార్డు ఇచ్చి గౌరవించడం ఎంతో సంతోషకరమన్నారు. మందకృష్ణ మాదిగకు ఈ పురస్కారాన్ని ప్రకటించిన భారత ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర ప్రభుత్వానికి వేముల మహేందర్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# అసత్య ప్రచారాలతో ఆదరణ రాదు

- ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే



**పరకాల, నేటిధాత్రి:** పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రాధాన్యత క్రమంలో అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియా సెంటర్లు పెట్టి ఫేక్ న్యూస్ క్రియేట్ చేసి ప్రచారం చేస్తున్నారని,వారి మోసపూరిత మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.ప్రజలు ఫామ్ హౌస్ పాలన గడిల పాలన కోరుకోవడం లేదని ప్రజాపాలన ఇందిరమ్మ రాజ్యాన్ని కోరుకుంటున్నారని,తమ ప్రభుత్వ పాలనను చూసి ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నారని,గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు కూడా ఇవ్వలేని వారికి మాట్లాడే అర్హత లేదన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత కెసిఆర్ కుటుంబం దేశాన్ని విడిచి పారిపోయే పరిస్థితి అని, కెసిఆర్ కుటుంబం ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూని చేసిందని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకులు డబ్బులు ఇచ్చి నిలబెట్టిన ప్రజలు చిత్తుచిత్తుగా ఓడిస్తారని,కెసిఆర్ కుటుంబ పార్టీని బొందపెట్టడం ఖాయమన్నారు.బిఆర్ఎస్ నాయకులు ప్రపంచంలోనే తప్పుడు వాగ్దానాలతో మోసపుచ్చారని ఇది జగమెరిగిన సత్యమని,ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి ప్రజలను నట్టేట ముంచిన పార్టీ బిఆర్ ఎస్ అని అన్నారు.మాజీ సీఎం కేసీఆర్ సంవత్సరం తర్వాతా బయటకు వచ్చి ప్రజలను తప్పుదారి పట్టించేలా మాట్లాడుతున్నారని,అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి రుసురుపోసుకున్న ప్రభుత్వం బిఆర్ఎస్ అని తెలిపారు.అర్హులైన వారి లిస్టు ప్రజల ముందు పెట్టి, ప్రాధాన్యత క్రమంలో సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తుందన్నారు.తమ ప్రభుత్వంలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయబోతున్నామని,విద్యావ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చామని అని, టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యను నిర్వీర్యం చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కొయ్యాడా శ్రీనివాస్,మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి,మాజీ ఎంపీపి తక్కళ్లపెల్లి స్వర్ణలత, వెల్లంపల్లి మాజీ ఎంపిటిసి రవి తదితరులు పాల్గొన్నారు.

# నేడే బీసీ రాజకీయ యుద్ధబేరి తరలి రండి

- ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్



**గణపురం, నేటిధాత్రి:** గణపురం ఫిబ్రవరి 02వ తేది ఆదివారం రోజునా ఆర్ట్స్ కళాశాల లోని ప్రొపెసర్ జయశంకర్ సార్ ప్రాంగణంలో నిర్వహించనున్న బి సి రాజకీయ యుద్ధబెరికి జరిగే జిల్లా ముదిరాజ్ బంధువులు అందరూ తరలి రావాలని ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు జిల్లా లోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు మహిళలు యువత అధిక సంఖ్యలో సభకు వచ్చి విజయవంతం చెయ్యాలని తెలంగాణ ఏర్పడ్డ తర్వాత తొలి బి సి సభ మన వరంగల్ లొ జరుగుతున్నందున ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యంగా భావిస్తూ ఒక సైనుకుడిలా ప్రయత్నం చేయాలనీ వారు అన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో మనకు ఆ సభ వేదిక ద్వారా పెద్దలు దిశ నిర్దేశం చేస్తారు

# మహిళలు పురుషులతో సమానంగా అన్నిరంగాల్లో రాణించాలి

- మహిళా శక్తి క్యాంటీన్ సందర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర, నేటిధాత్రి:** మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని మహిళలకు సూచించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. గంగాధర మండల కేంద్రంలోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శనివారం సందర్శించారు. క్యాంటీన్లో అందజేస్తున్న సేవలను గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకొని, కార్యకర్తలతో కలిసి క్యాంటీన్లో భోజనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వశక్తిపై ఎదగాలనుకునే మహిళలకు ప్రభుత్వం చేయూతనందిస్తోందని తెలిపారు. స్వశక్తి క్యాంటీన్ ను ప్రారంభించి ఆదర్శంగా నిలిచిన క్యాంటీన్ నిర్వాహకులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభినందించారు.

# లక్ష డప్పులు వెయ్యి గొంతుల కరపత్రం ఆవిష్కరణ

- ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ అంబాల చంద్రమౌళి మాదిగ



**భూపాలపల్లి నేటిధాత్రి:** టేకుమట్ల మండల కేంద్రంలో టేకుమట్ల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణికుంట్ల శంకర్ మాదిగ ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇంచార్జ్ అంబాల చంద్రమౌళి మాదిగ హాజరైనారు అనంతరం కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ కోసం లక్ష డబ్బులు వెయ్యి గొంతుల సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమనికి ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరగబోయే సభకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల నాయకులు అందరూ దళిత బిడ్డలందరూ ఈ సభకు ప్రతి ఒక్కరు డప్పు చేత పట్టుకొని అధిక సంఖ్యలో ఈ సభను ప్రపంచం తిలకించేలా సర్కారు దిగివచ్చి వర్గీకరణను అమలు చేసే విధంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మన మాదిగ బిడ్డ మాజీ ఎంపీటీసీల మండల ఫోరమ్ అధ్యక్షులు సంగి రవి 50 డప్పులు కొనిస్తానని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా వారిని సన్మానం చేసిన నాయకులు ఈ కార్యక్రమంలో ఏవైఎస్ జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి జిల్లా నాయకులు రేణుకుంట్ల సంపత్ కన్నూరి సారయ్య మాదిగ, అక్కల రాజయ్య ఎమ్మార్పీఎస్ టేకుమట్ల మండలం ప్రధానకార్యదర్శి ఇల్లందుల శంకర్ మాదిగ, ఉపాధ్యక్షులు బోయిని కిష్టయ్య ప్రధానకార్యదర్శి అంబాల సారయ్య ఉపాధ్యక్షులు అక్కల భద్రయ్య మాదిగ టేకుమట్ల టౌన్ అధ్యక్షులు మచ్చ సరోత్తమ్ మాదిగ, వెలిశాల గ్రామశాఖ అధ్యక్షులు శ్రీకాంత్ రజినీకాంత్ సిరికొండ సాంబయ్య మూగయ్య అంబాలా మధునయ్య సుమన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి పర్యావరణ పరిరక్షణను కాపాడడం అందరి బాధ్యతని ఎస్సై రేఖ అశోక్ అన్నారు. తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ కార్యక్రమంలో భాగంగా గణపురం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం దేసు సతీష్ కుమార్ ఆధ్వర్యంలో తడినేలల పరిరక్షణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై అవగాహన ర్యాలీని ప్రారంభించారు. విద్యార్థులు ప్లకార్డులు పట్టుకొని ఇంటింటా మొక్కలు నాటండి చెట్లను పెంచండి ప్లాస్టిక్ వాడకం నిరోధించండి ఇందనం, విద్యుత్ వినియోగం తగ్గించి కాలుష్యాన్ని నివారించాలిని అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ తీశారు. అనంతరం చౌరస్తాలో ఉపాధ్యాయులు, విద్యార్థులంతా కలసి మానవ హారంగా ఏర్పడి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై అశోక్ మాట్లాడుతూ వాతావరణ మార్పుల కారణంగా అనేక ఉపద్రవాలు వస్తున్నాయన్నారు. వాతావరణ సమతుల్యత దెబ్బతినడంతో ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నట్టు తెలిపారు. పర్యావరణాన్ని నాశనం చేయడం కారణంగా ఇటువంటి విపత్తులను చవిచూడాల్సి వస్తున్నదని, పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. హెచ్ఎం దేసు సతీష్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛమైన గాలి, నీరు, మంచి ప్రకృతిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించి, మొక్కల పెంపకాన్ని ఉద్యమంగా చేపట్టాలని, నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీసీ అధ్యక్షురాలు వెంకట నర్సమ్మ, ఎంపీపీఎస్ హెచ్ఎం దూలం కుమారస్వామి, గ్రీన్ టీచర్ కుమారస్వామి, భరత్ కుమార్, శాకీరాబేగం, రమేష్, శ్రీనివాస్, హేమలత, ముస్తాఖ్, సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. ఎనిమిది మంది మావోయిస్టులు హతం

**డేస్క్, నేటిధాత్రి:** ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లా గంగులూర్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇప్పటి వరకు ఎనిమిది మంది మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశాలున్నాయి. మావోయిస్టుల గురించి పక్కా సమాచారం అందుకున్న భద్రతా బలగాలు గంగులూర్ అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. ఉదయం 8.30 గంటల ప్రాంతంలో పోలీసులు, నక్సల్స్‌కు మధ్య ఎన్‌కౌంటర్ ప్రారంభమైంది. ప్రస్తుతం ఇంకా మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య కాల్పులు జరుగుతున్నాయి. ఇందుకు సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉన్నది. ఇటీవల కాలంలో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగులుతున్నది. పార్టీ మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, ఏఓబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి చలపతితో పాటు 16 మంది వరకు మావోలు ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారు. తాజాగా జరిగిర ఎన్‌కౌంటర్‌లో మరో ఎనిమిది ప్రాణాలు కోల్పోయారు.

# ఎస్సీల వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలి

➤వేల గొంతులు - లక్షల డప్పుల మహా ప్రదర్శన వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**వర్ధన్నపేట,(వరంగల్ జిల్లా), నేటిధాత్రి:** వర్ధన్నపేట మండల కేంద్రం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శనివారం రోజున వాల్ పోస్టర్ ఎమ్మార్పీఎస్ వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎర్ర సంతోష్ మాదిగ ఆధ్వర్యంలో విడుదల చేయగా దీనికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి వరంగల్ జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగ మరియు మాస్ రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు మాదిగలు హాజరై మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ ఈ రాష్ట్ర ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7వ తేదీన హైదరాబాదులో జరగబోయే లక్షలాది డప్పు లు వేలాది గొంతుల కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ మాదిగ మాదిగ ఉప కులాలు మరియు ఎస్సీ ల వర్గీకరణను సమర్థించే ప్రజాస్వామిక వాదులు అన్ని వర్గాల ప్రజలు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది ఈ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన రోజే దేశంలో మొట్టమొదటిగా తెలంగాణ రాష్ట్రంలోని అమలు చేస్తామని హామీ ఇచ్చి కొంతమంది మాల స్వార్థపర ఎమ్మెల్యేలకు తాలోగి వర్గీకరణ అంశాన్ని పక్కకు పెట్టి ఉద్యోగ నియామకాలు చేపట్టడం జరుగుతుంది ఇప్పటికైనా ముఖ్యమంత్రి వర్గీకరణ సమస్యను ఈనెల ఏడు తేదీ లోపే పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాసాని గోపాల్ మాదిగ ఎంఎస్పి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి, గోలి సుధాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు, జిల్లా ధర్మయ్య మాదిగ ఎమ్మెస్ పి జిల్లా ఉపాధ్యక్షులు ,మరుపట్ల అంజన్న మాదిగ ఎంఎస్పి సీనియర్ నాయకులు ,ముత్యాల మల్లేష్ మాదిగ ఎంఎస్పి వర్ధన్నపేట మండల అధ్యక్షుడు, బిర్రు బిక్షపతి మాదిగ ఎం.ఎస్.పి వర్ధన్నపేట మండల అధికార ప్రతినిధి ,జనగామ చంద్రమౌళి మాదిగ ఎంఎస్పి వర్ధన్నపేట నాయకులు, తుమ్మల కుమార్ మాదిగ, చెన్న రాజు మాదిగ, జోగుల భాస్కర్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

# పార్థివ దేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల మండల కేంద్రంలోని మహమ్మద్ మునీర్ పాషా అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహానికి నివాళులర్పించి ఆర్థిక సహాయం చేసిన బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, ఆయన మాట్లాడుతూ మునిర్ కుటుంబ సభ్యులకు పార్టీ అండదండలు ఉంటాయని వారి యొక్క కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ మండల యూత్ అధ్యక్షులు తౌటం నవీన్ టౌన్ మాజీ అధ్యక్షులు పాండురాల వీరస్వామి మాజీ ఎంపిటిసి పిట్ట సురేష్ ఆరేపల్లి సమ్మయ్య పెరుమల రవీందర్ గౌడ్ తాటిపల్లి శ్రీనివాస్ ఎలేటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# సగర సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**వీణవంక,( కరీంనగర్ జిల్లా ): నేటిధాత్రి:** వీణవంక మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో సగర సంఘ కార్యాలయంలో సగర సంఘం నేతృత్వంలో హన్మకొండలోని గణేష్ ఐ కేర్ అండ్ ఆప్టికల్స్, సాయితేజ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ సగర, ప్రధాన కార్యదర్శి కట్ట రాజు సగర, కోశాధికారి కాటిపెల్లి కుమారస్వామి (బాబు), సగర సంఘం గ్రామ కమిటీ ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ గణేష్ ఆధ్వర్యంలో గ్రామంలోని సగర కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు 60 మంది కంటి పరీక్షలు నిర్వహించి వారు మాట్లాడుతూ, కంటి రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పలువురికి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. వారికి ఉచితంగా హైదరాబాద్ లో ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కాగా వీరికి ఉచిత రవాణాతో పాటు భోజన సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. సగర సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ, సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమాలను ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ గ్రామానికి నూతనంగా రాగా వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం రెడ్డిపల్లి, శ్రీరాములపేట గ్రామ శాఖల అధ్యక్షులు కట్ట శ్రీనివాస్ సగర, దేవునూరి రాజేందర్ సగర, రెడ్డిపల్లి గౌరవ అధ్యక్షుడు కట్ట మల్లేష్ సగర, రాష్ట్ర సగర సంఘం మహిళా విభాగం కార్యవర్గసభ్యురాలు కుర్మిండ్ల జ్యోతి సగర, గ్రామ కమిటీ సభ్యులు కట్ట అశోక్, కట్ట నవీన్, కట్ట శ్రీనివాస్, కట్ట కుమార్, కట్ట శ్రీధర్, కుర్మిండ్ల సదయ్య, కుర్మిండ్ల స్వామి, కుర్మిండ్ల జనార్ధన్, కుర్మిండ్ల నాగరాజు, లడ్డూ, కుర్మిండ్ల శేఖర్ తో పాటు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వేల గొంతులు సభను విజయవంతం చేయాలని

♦పుల్ల ఫ్యామిలీస్ ఆధ్వర్యంలో డప్పుల పంపిణి కార్యక్రమం.

♦సినీ గేయ రచయిత నంది అవార్డు గ్రహీత మిట్టపల్లి సురేందర్.



**చిట్యాల,నేటిధాత్రి:**మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఈ నెల 7 న జరిగే లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమం లో ప్రతి గ్రామ గ్రామాన దళిత జాతి ముద్దు బిడ్డలు ప్రతి ఒక్కరు హాజరు కావాలి అని సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ పిలుపునిచ్చారు. శనివారం చిట్యాల మండల కేంద్రం లో పుల్ల ఫ్యామిలీస్ సభ్యులు రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ సంజీవ్ రావు, అల్ ఇండియా యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పుల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాదిగ జాతి బిడ్డలకు డప్పులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథిగా సినీ గేయ రచయిత తెలంగాణ ఉద్యమకారులు మిట్టపల్లి సురేందర్ హాజరై లక్ష డప్పులు వేలగొంతుల కార్యక్రమ సభకు ప్రతిఒక్క మాదిగబిడ్డ డప్పు సంకనా వేసుకొని హైదరాబాద్ వచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో , పుల్ల ఫ్యామిలీస్ సభ్యులు పుల్ల కొమురయ్య,కాకతీయ యూనివర్సిటీ పి హెచ్ డి పుల్ల కుమార్,పుల్ల శోభన్ కుమార్,పుల్ల వర్షిత్,పుల్ల సతీష్ కుమార్, పుల్ల మల్లయ్య, పుల్ల రవితేజ, పుల్ల శైలందర్ హై కోర్ట్ అడ్వాకేట్ ఎం వి గుణ,ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు పుట్ట బిక్షపతి, నేరెళ్ల ఓదెలు,ఎబి ఎస్ ఎఫ్ అధ్యక్షులు గోల్కొండ సురేష్, మాసు రమేష్, పాల శంకర్,మున్నూరు కాపు సంఘము కరీంనగర్ జిల్లా నాయకులు ఆడువాలా తిరుపతి పటేల్, గుర్రపు రాజేందర్ రాజమోగిళి డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కవంపల్లి నీ మర్యాదపూర్వకంగా కలిసిన జమ్మికుంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్



**జమ్మికుంట,నేటిధాత్రి:**
జమ్మికుంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ గారలు డిసిసి అధ్యక్షులు మానకొండూరు శాసనసభ్యులు గౌరవ శ్రీ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారిని మర్యాద పూర్వకముగా %వీ.ా.ూా% క్యాంపు కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రములో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయినేని రాజేశ్వరరావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మైస మహేందర్,పాతకాల అనిల్ యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ పంజాల అజయ్ గార్లు పాల్గొన్నారు %వీ.ా.ూా% గారు మాట్లడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా పనిచేయాలని అందరూ మమేకమై ఏకతాటి మీదికి వచ్చి విజయాలను సాధించాలని సూచించడం జరిగింది

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి, నేటిధాత్రి:**
శనివారం భూపాలపల్లి క్రిష్ణకాలనీ రోడ్డులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మధ్యాహ్న భోజనం కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే కు కళాశాల ప్రిన్సిపల్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రజా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేందుకు సన్న హాలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఉన్నత పాఠశాల స్థాయి వరకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తిని సాయంత్రం తరగతులకు హాజరయ్యేవారని, ఇంటర్ విద్యార్థుల విషయానికి వచ్చేసరికి మధ్యాహ్న భోజనం అందకపోవడంతో విద్యార్థులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఆలోచన చేసి విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలు పూర్తి అయ్యేంతవరకు జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. అదేవిధంగా, భూపాలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మౌలిక వసతులను ఏర్పాటు చేసిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎక్కువగా గ్రామీణ ప్రాంతల నుండి ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు విద్యను అభ్యసించడానికి వస్తున్నారని అన్నారు. అనంతరం జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుపతి గౌడ్ కు ఎమ్మెల్యే శాలువా కప్పి అభినందించారు. అనంతరం విద్యార్థులకు ఎమ్మెల్యే స్వయంగా మధ్యాహ్న భోజనాన్ని వడ్డించి, అక్కడే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయితే ప్రకాష్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు దేవన్ రైస్ మిల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి గౌడ్ ప్రధాన కార్యదర్శి సంతోష్ పిసిసి మెంబర్ చల్లూరి మధు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర కొమురయ్య పిప్పాల రాజేందర్ దాట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# కోలాటలు, భజనలతో ఘనంగా నిర్వహించిన మార్కండేయ జయంతి శోభాయాత్ర



**కామారెడ్డి జిల్లా పిట్లం, నేటిధాత్రి:**
కామారెడ్డి జిల్లా పిట్లం మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి సందర్భంగా శనివారం పట్టణ పురవీధులలో సాంస్కృతిక శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, మహిళలు, యువత సమ్మిళితంగా పాల్గొని కోలాటలు, భజనలు, సాంప్రదాయ వేషధారణలతో వీధులను రంగులతో నింపారు. శోభాయాత్రలో పాల్గొన్న మహిళలు ప్రత్యేకంగా కోలాటలు ఆడుతూ, సంస్కృతి సంరక్షణకు ఉద్యమించినట్లు చిత్రిస్తూ సంచారం చేశారు. ఈ సందర్భంగా మార్కండేయ మహర్షి జీవితాదర్శాలు, పద్మశాలి సమాజం యొక్క చారిత్రక ప్రాముఖ్యతను ప్రజలకు వివరిస్తూ సంఘ నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమం పట్ల ప్రజలు చూపిన సహభాగిత్వం, సంఘం యొక్క సంస్కృతి ప్రేమను ప్రతిబింబిస్తుందని, పద్మశాలి సంఘం ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజ ఐక్యత, సాంస్కృతిక వారసత్వ పునరుజ్జీవనానికి కట్టుబడి ఉందని నాయకులు తెలిపారు. పద్మశాలి సమాజం దేశంలో వస్త్రకళ, నేతశిల్పానికి ప్రాచీన కాలం నుండి అసమాన కృషి చేస్తున్నది. ఈ కార్యక్రమం ద్వారా సంఘం తమ సంస్కృతిని తరువాతి తరాలకు అందించడం, యువజనులలో సామాజిక చైతన్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుందని, సంఘ నాయకులు "మన పూర్వీకులు నేసిన నూలు, నేతలు కేవలం వస్త్రాలు కాదు, సాంస్కృతిక గొప్పతనానికి నిదర్శనాలు" అని ప్రతిఘోషించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, ప్రజలు కలిసి భోజనం చేస్తూ సమాజంలో సహజీవనం, సహకార భావనలను పునరుద్ఘాటించారు. సంఘ నాయకులు "పద్మశాలి సమాజం వస్త్రకళ, నేతకార్యమే కాకుండా సంస్కృతి, నైతిక విలువల సంరక్షకులు" అని ప్రాంతీయ ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు సన్నపుల మధు, ప్రధాన అతిథిగా పాల్గొని "యువతరం తమ సంస్కృతిని గర్వంగా సంరక్షించాలి" అని పేర్కొన్నారు. పట్టణ అధ్యక్షులు గుర్రపు బాలరాజు, ఉపాధ్యక్షులు గూడ నరసింహులు, బిసి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లోక సంతోష్, మర్గల వేణు, సంఘ సభ్యులు రాజశేఖర్, సన్నాపుల దత్తు, చుక్కల తీర్థం శ్రీనివాస్, రాములు, గుర్రపు విఠల్, నారాయణ, గోపాల్, హన్మాండ్లు, బాలకృష్ణ, ప్రేమ్, శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు ప్రముఖులుగా పాల్గొన్నారు.

# పిట్లం నుండి బాసర మూడు రోజుల భక్తి పాదయాత్ర



**కామారెడ్డి జిల్లా/పిట్లం, నేటిధాత్రి:** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం నుండి బాసర సరస్వతి అమ్మవారి దర్శనార్థం శనివారం నాడు సుమారు 150 మంది భక్తులు పాదయాత్ర ప్రారంభించారు. యాత్రికుడైన సంతోష్ రెడ్డి మాట్లాడుతూ, ఈ యాత్ర 3 రోజుల పాటు సాగనుందని, ప్రతి సంవత్సరం వసంత పంచమి సందర్భంగా ఈ పాదయాత్ర నిర్వహించ బడుతుందని తెలిపారు. పిట్లం నుండి బాసర వరకు సుమారు 92 కిలోమీటర్ల దూరంలో సాగే ఈ యాత్రలో, భక్తులు గ్రామీణ ప్రాంతాల గుండా ప్రయాణిస్తూ, భజనలు, కీర్తనలు, సామూహిక ప్రార్థనలు చేస్తూ ముందుకు సాగుతారని వివరించారు. ఈ పాదయాత్ర మన సంస్కృతి, ఐక్యత మరియు అమ్మవారి పట్ల భక్తిని ప్రతిబింబిస్తూ యాత్రికులను ప్రేరేపిస్తుందని పేర్కొన్నారు. యువతరం ఈ సంప్రదాయాన్ని గర్వంగా కొనసాగించాలని కోరారు.

# కేంద్ర వార్షిక బడ్జెట్ 2025 పై మహబూబ్ నగర్ ఎంపీ డీకే. అరుణ హర్షం



**మహబూబ్ నగర్, నేటిధాత్రి:** దేశంలోని సామాన్య, పేద మధ్య తరగతి ప్రజలకు వ్యవసాయ రంగానికి 2025- కేంద్ర బడ్జెట్ పెద్దపీట వేశారని ఎంపీ డీకే అరుణ అన్నారు. ఎంపీ మాట్లాడుతూ.. చిరుద్యోగులు మధ్యతరగతి కుటుంబాలు ఆదాయపు పన్ను రూ.12 లక్షల వరకు మినహాయింపు ఇవ్వడం మంచి పరిణామని పారిశ్రామిక ఉత్పాదక రంగాలకు ప్రోత్సాహకాలు ఇచ్చారన్నారు. ఇది అన్నివర్గాలకు లబ్ధి చేకూరే బడ్జెట్ అన్నారు. బిజెపి ప్రభుత్వం పేదల కుటుంబాల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. ప్రజానుకుల బడ్జెట్ ప్రవేశ ప్రధాని మోదీకీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# చనిపోయిన కుటుంబానికి బియ్యం అందజేసిన మాజీ సర్పంచ్



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గ్రామంలో గత వారం క్రితం మరణించగా వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసిన మాజీ సర్పంచ్ బైరి శ్రీవాణి రమేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం గుండె పూడుతో మరణించిన జక్కని మహేష్ అనే వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి మా వంతు సహాయంగా50 కిలోల బియ్యాన్ని ఇచ్చి మనోధైర్యాన్ని చెప్పి ప్రభుత్వ పెద్దలతో దృష్టికి తీసుకువెళ్లిమీకు సహాయ సహకారం అందించడానికి మా వంతుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు మా కుటుంబానికి సహాయం చేసినందుకు గాని చనిపోయినకుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు సభ్యులు ఇట్టి పంపిణీ కార్యక్రమంలో చిలుక శ్రీను జంగంపల్లి భాగ్య కొంపెల్లి శ్యామ్ ప్రశాంత్ కొండి లక్ష్మి మామిడాల అరుణ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# మూడవ జిల్లా మహాసభ కరపత్రం విడుదల



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం బదనపల్లి గ్రామంలో సుతారి కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మిక సంఘం మూడవ జిల్లా మహాసభ కరపత్రం జరిగింది ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాలు కార్మికుల 44 చట్టాలు ఎత్తివేసి నాలుగు కోడ్ లుగా విభజించి కనీస వేతనాలు అమలు చేయకుండా జీఎస్టీ పేరుతో కార్మికులు అన్ని రకాలుగా వేధిస్తున్నారని1996లో కొట్లాడితెచ్చుకుని లేబర్ కార్డులనుచట్టంతంబు సిస్టం తీసుకువచ్చి కార్మికులను అన్ని రకాలగా ఇబ్బందులకు గురిచేస్తుందని కార్మిక సంక్షేమ నిధిలో ఉన్న డబ్బులను ఇతరాలకు వాడకుండా కార్మికులకే చెందే విధంగా చూడాలని 55 సంవత్సరాలు నిండిన భవననిర్మాణ కార్మికులకు 5000 పెన్షన్ ఇవ్వాలని పెళ్లికి లక్ష రూపాయలు డెలివరీ 50,000 సహజ మరణానికి ఐదు లక్షలు ఆక్సిడెంట్ కి పది లక్షల రూపాయలు ఇవ్వాలని తమ సిస్టం రద్దు చేయాలని పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేసి తమ న్యాయమైన కోరికలను నెరవేర్చాలని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో నాయకులు వెంకటేశం బాలయ్య రవి తదితర కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు

# తాజా మాజీ సర్పంచ్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**గంగాధర నేటిధాత్రి:** గంగాధర మండలం కాసారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ వేముల దామోదర్ తండ్రి నర్సింగం దశ దిన కర్మ సందర్భంగా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్, గంగాధర సింగిల్ విండో చైర్మన్ దూలం బాలగౌడ్ పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాటాడి, నర్సింగం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మేచినేని నవీన్ రావ్, తాజా మాజీ సర్పంచులు, తదితరులు ఉన్నారు.

# జనంతో జనసేన సభను విజయవంతం చేయండి





**తిరుపతి జిల్లా,తిరుపతి, (నేటిధాత్రి):** పుంగనూరు నియోజకవర్గం సోమలలోని జెడ్పీ హైస్కూల్ ను అనుకుని ఆదివారం మధ్యాహ్నం జరిగే జనంతో జనసేన బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శనివారం మధ్యాహ్నం సభ విజయంతంపై తన నివాసంలో జనసేన నాయకులతో ఎమ్మెల్యే సమీక్షించారు. బహిరంగ విజయవంతం అయ్యేలా ప్రతి నాయకుడు తన శక్తి మేర పని చేయాలని ఆదేశించారు. సమావేశం అనంతరం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ జనంతో జనసేన బహిరంగ సభకు ముఖ్య అతిథిగా పార్టీ ప్రధానకార్యదర్శి నాగబాబు, జనసేన కాన్ ఫ్లిక్ట్ మేనేజ్మెంట్ కమిటీ కన్వినర్, టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ లు హాజరు అవుతున్నట్లు తెలిపారు. జనంతో జనసేన బహిరంగ సభకు జనసైనికులు, వీరమహిళలు, ఉమ్మడి చిత్తూరు జిల్లా నియోజకవర్గ ఇన్చార్జిలు తప్పకుండా హాజరు కావాలని కోరారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రతి జన సైనికుడు ఈ బహిరంగ సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశం లో రాజా రెడ్డి, కిరణ్ రాయల్,నైనర్ శ్రీనివాసులు, కార్పొరేటర్ వరికుంట్ల నారాయణ, బాబ్జీ, హేమకుమార్, రాజేష్ ఆచ్చారి, మనోజ్, కిషోర్, సాయి, నీలాద్రి, ఆముదాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు...






# అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో విక్రమ్ మూవీ


దేస్క్, నేటిధాత్రి:
తమిళ స్టార్ నటుడు విక్రమ్, పా. రంజిత్ కాంబోలో వచ్చిన చిత్రం తంగలాన్ . కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్)లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా వచ్చిన ఈ చిత్రం గత ఏడాది ఇండిపెండెన్స్ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ అందుకుంది. చాలా రోజుల తర్వాత విక్రమ్ హిట్ దక్కడమే కాకుండా.. బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం ప్రస్తుతం ఓటీటీ నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతుంది. అయితే తాజాగా ఈ చిత్రం అరుదైన ఘనతను సాధించింది. తంగలాన్ చిత్రం తాజాగా అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో ప్రదర్శితం కాబోతుంది. నెదర్లాండ్స్ వేదికగా జరుగుతున్న రాటర్‌డామ్ అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో ఈ సినిమా డైరెక్టర్ కట్ ప్రదర్శితం కాబోతున్నట్లు దర్శకుడు పా.రంజిత్ ఎక్స్ వేదికగా ప్రకటించాడు.



## పోర్న్ సీన్ షూటింగ్ అనంతరం బిల్డింగ్‌పై నుంచి పడి స్టార్ నటి మృతి

**దేస్క్, నేటిధాత్రి:** హెూటల్ రూమ్ లో పోర్న్ సీన్ షూటింగ్ అనంతరం బ్రెజిల్ దేశానికి చెందిన పోర్న్ స్టార్ అన్నా బిట్రిజ్ భవనంపై నుంచి కిందపడి మృతిచెందారు. సోషల్ మీడియాలో అన్నా పోలీ గా సుపరిచితురాలైన 27 ఏళ్ల పోర్న్ స్టార్ బిల్డింగ్ పైనుంచి పడటం ప్రమాదవశాత్తు జరిగిందా.. లేదంటే ఇందులో ఏదైనా కుట్ర దాగి ఉందా..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దాంతో పోలీసులు అనుమానాస్పద కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ నెల 23న నోవా ఇగాకు లోని ఓ హెూటల్ గదిలో అన్నా బిట్రిజ్, మరో ఇద్దరు పురుషులతో త్రీసమ్ పోర్న్ సీన్‌ను చిత్రీకరించారు. షూటింగ్ ముగియగానే బాల్కనీలోకి వచ్చిన అన్నా బిట్రిజ్ భవనం పైనుంచి కిందపడ్డారు. ఈ విషయాన్ని ఆమె కుటుంబసభ్యులకు తెలియజేయడానికి వారం రోజుల సమయం పట్టింది. కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు అన్నా బిట్రిజ్‌తోపాటు షూటింగ్‌లో పాల్గొన్న పురుష నటులను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. వారి నుంచి పలు వివరాలు రాబట్టి అనంతరం వదిలేశారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని, ముందుగా అనుమానాస్పద మృతిగా కేసును దర్యాప్తు చేస్తున్నామని, అయితే ఇందులో ఏదైనా కుట్ర దాగి ఉందా అనే విషయాన్ని కొట్టిపారేయలేమని పోలీసులు తెలిపారు. అన్నా బిట్రిజ్ మరణం తనకు తీరని లోటని ఆమె బాయ్ ఫ్రెండ్ పెడ్రో హెన్రిక్ అన్నారు. ఇది ప్రమాదమా, కుట్రనా అనే విషయం పోలీసుల దర్యాప్తులో తేలుతుందని పేర్కొన్నారు.

# ఓటీటీలోకి మలయాళీ బ్లాక్ బస్టర్ 'మార్కో'




మలయాళీ నటుడు ఉన్ని ముకుందన్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం మార్కో హనీఫ్ అదేని ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. యాక్షన్ జానర్‌లో ఈ సినిమా వచ్చింది. డిసెంబర్ 20న మలయాళంలో విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకోవడమే కాకుండా.. బాక్సాఫీస్ వద్ద దాదాపు రూ.100 కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఇదే సినిమాను తెలుగులో కూడా విడుదల చేయగా.. మంచి వసుళ్లను రాబట్టింది. తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసు కుంది. ప్రముఖ ఓటీటీ వేదిక 'సోనీలివ్' లో వాలంటైన్స్ డే కానుకగా ఫిబ్రవరి 14 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో ఈ చిత్రం స్ట్రీమింగ్ కాబోతున్నట్లు వెల్లడించింది.

# పూజాహెగ్డే ఆసక్తికర వ్యాఖ్యలు



పూజాహెగ్డే కథానాయికగా నటించిన హిందీ చిత్రం 'దేవ' శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. షాహిద్‌కపూర్ కథానాయకుడు. ఈ చిత్రంలో జర్నలిస్ట్ పాత్రలో నటించింది పూజాహెగ్డే. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో దక్షిణాది, ఉత్తరాది సినిమా ఇండస్ట్రీల మధ్య ఉన్న తేడా గురించి ఆసక్తికరమైన వ్యాఖ్య లు చేసింది పూజాహెగ్డే. వివిధ ప్రాంతాల సంస్కృతులతో పాటు పాత్ర తాలూకు మేనరిజమ్స్‌ను అర్థం చేసుకోవడం నటీనటులకు చాలా ముఖ్యమని అభిప్రాయపడింది. దక్షిణాది సిటీ అమ్మాయికి, ఉత్తరాదిన పెరిగిన సిటీ అమ్మాయిల మనస్తత్వాలు, వారు కనబరిచే మేనరిజమ్స్‌లో చాల తేడా కనిపిస్తుంది. అవి అర్థం చేసుకుంటేనే పాత్రకు న్యాయం చేయగలం. సౌత్ సినిమాల్లో సిటీ గర్ల్ పాత్ర చేస్తున్నప్పుడు వారి హావభావాలు పూర్తిగా వేరుగా ఉంటాయి. వాటిని అర్థం చేసుకోవాలి. ఇలాంటి విషయాలు చిన్నగా అనిపించినా పాత్ర పోషణలో అవే కష్టమైన విషయాలు' అని చెప్పింది. సినిమాల ఫెయిల్యూర్స్ విషయంలో అస్సలు నిరుత్సాహపడలేదని, ప్రయత్నం చేస్తూపోవడమే తనకు తెలుసని పూజాహెగ్డే పేర్కొంది.

# ఓహెూ రత్తమ్మ..

విశ్వక్‌సేన్ నటిస్తున్న రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'లైలా'. ఇందులో ఆయన సోను మోడల్, లైలాగా డిఫరెంట్ గెటప్స్‌లో కనిపించనున్నారు. లైలా పాత్ర తాలూకు లుక్స్ ఇప్పటికే సినిమాపై ఆసక్తిని పెంచాయి. రామ్ నారాయణ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి సాహు గారపాటి నిర్మాత. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. శుక్రవారం సినిమాలోని మూడో పాట 'ఓహెూ రత్తమ్మ' విడుదలైంది. లియోన్ జేమ్స్ కంపోజ్ చేసిన ఈ పాటను పెంచల్‌దాస్ రచించడంతో పాటు మధుప్రియలో కలిసి ఆలపించారు. జానపది శైలిలో ఈ పాట సాగింది. దీనికి సోషల్‌మీడియాలో పాపులర్ అయిన 'కోయారే కోయ్ కోయ్..' అనే ట్రాక్‌ను చేర్చడం వినోదాన్ని పండించింది. విశ్వక్‌సేన్ నృత్యాలు, కథానాయిక ఆకాంక్షశర్మ గ్లామర్ పాటలో ప్రధానాకర్షణగా నిలిచాయి. ఈ చిత్రానికి సంగీతం: లియోన్ జేమ్స్, దర్శకత్వం: రామ్ నారాయణ్.



# 'తండేల్' ప్రీ రిలీజ్ ఈవెంట్.. ఫ్యాన్స్‌కి అనుమతి లేదు

దేస్క్, నేటిధాత్రి:
నటుడు అక్కినేని నాగ చైతన్య ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తండేల్ మలయాళీ బ్యూటీ సాయి పల్లవి కథనాయికగా నటిస్తుండగా.. చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 07న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రబృందం. తండేల్ ప్రీ రిలీజ్ వేడుకను నేడు హైదరాబాద్‌లో నిర్వహించబోతుంది. అయితే ఈ వేడుకకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ముఖ్య అతిథిగా హాజరుకాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే పలు జాగ్రత్తలు తీసుకుంటుంది చిత్రయూనిట్. ఈ వేడుకకు అల్లు అర్జున్ రానుడంటంతో అభిమానులకు అనుమతి లేదని తెలిపింది. సినిమా బృందం తప్ప బయటి వారు ఎవరు ఈ సినిమా వేడకకు రాకుండా జాగ్రత్తలు తీసుకోబోతున్నట్లు సమాచారం. పుష్ప 2 సినిమా సమయంలో జరిగిన ఘటనను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. మరోవైపు అల్లు అర్జున్ చాలా రోజుల తర్వాత ఒక సినిమా వేడుకలో పాల్గొనబోతున్నాడు. పుష్ప 2 విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనలో అరెస్ట్ అయిన అల్లు అర్జున్ ఆ తర్వాత బెయిల్ మీద బయటికి వచ్చిన విషయం తెలిసిందే. ఆ ఘటన అనంతరం మీడియా ముందుకు రావడం చాలా తగ్గించాడు అల్లు అర్జున్. తాజాగా ఆయన తన తండ్రి నిర్మాణంలో వస్తున్న సినిమా ఈవెంట్‌కి గెస్ట్‌గా హాజరుకాబోతున్నాడు.



# బట్టు గణేష్‌కు 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం

## మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు ఊర నవీన్ రావు



గణపురం, నేటిధాత్రి :
గణపురం మండలం బ స్వారాజు పల్లె గ్రామా పంచాయతీలో పనిచేస్తున్న బట్టు గణేష్ కుమారుడు మరణించిన విషయం తెలుసుకున్న గణపురం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఊర నవీన్ రావు మండల ఉపాధ్యక్షుడు కుక్కముడి రమేష్ జిల్లా కౌన్సిల్ మెంబర్ మిట్ట కుమారు బూతు అధ్యక్షులు సైన్ల తిరుపతి సుంకు తిరుపతి కార్యకర్తలు పిట్టల సంతోష్ మిట్ట నరేందర్ అంబటి సంపాది ఫార్మర్సించి 50 కేజీల బియ్యాన్ని ఆర్థిక సాయం అందించారు.

# ప్రజలకుఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

## సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం



నల్లగొండ జిల్లా, నేటిధాత్రి :
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రజలకుఇచ్చిన ప్రతి హామీని వెంటనేఅమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలంఅన్నారు. శనివారం చండూరు మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం చిట్టి మల్ల లింగయ్య అధ్యక్షతనసమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు భూమిలేని ప్రతి పేదవానికి, ఇండ్లు లేని వారికి ఇండ్ల స్థలాలు, ఇండ్లునిర్మించి ఇవ్వాలనిఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రామకమిటీలో అన్ని రాజకీయ పార్టీల ను అనుమతించాలని,సంక్షేమ పథకాలు, పింఛన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో గ్రామాలలో పారదర్శకంగా అర్హులైన పేదలని గుర్తించాలనిఆయన కోరారు. అర్హులైన పేదలను గుర్తించకుండా ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ కార్యకర్తలకు ఎంపిక చేస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీలు అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని నిరుపేదలకి ఇండ్లు వచ్చే విధంగా చొరవ తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. ఇచ్చిన హామీలో భాగంగా ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇవ్వాలని, వ్యవసాయ కూలీల 12 వేల రూపాయలు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏ కకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయకుండా పెండింగ్లో ఉన్న రుణమాపిని వెంటనే రైతు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. గత మూడు దపాలుగా ఇవ్వాల్సిన రైతు భరోసా ఇవ్వకుండా కాలయాపన చేయడం దారుణమని అన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ , రైతు భరోసా రాక ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. తక్షణమే రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం ప్రజలపై ఆర్థిక భారాలు మోపుతూ సంపన్నులకు, బడా కార్పొరేట్లకు కొమ్ము కాస్తున్నారని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ, సిపిఎం సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య, గౌసియా బేగం, వెంకటేశం, నరసింహ, ఈరటి వెంకటయ్య, అంజయ్య,బల్లెం స్వామి, ఈరగట్ల నరసింహ,తదితరులు ఉన్నారు.

# గుడుంబా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

## తాసిల్దార్ ముందు విక్రయాస్తులను బైండ్ అవర్ చేసిన ఎక్సైజ్ శాఖ

నల్లబెల్లి, నేటిధాత్రి :
మండల కేంద్రంలో నర్సంపేట ఎక్సైజ్ శాఖ , టాస్క్ ఫోర్స్ఆధ్వర్యంలో నాటసార అమ్మకాలపై విస్తృత దాడులను నిర్వహించగా ఈ దాడులలో 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని సారా అమ్ముతూ పట్టుబడిన మూడు విజయ, బోళ్ల సమ్మక్క, గొర్రె సాంబలక్ష్మి అనే వ్య క్తులు పై కేసు నమోదు చేసి తాసిల్దారు ముప్పుకృష్ణ ఎదుట బైండ్ అవర్ చేయగా మరల నాటు సారాను విక్రయించినట్లయితే జైలు శిక్ష విధించబడుతుందని అమ్మకదారులకు తాసిల్దార్ హెచ్చరించారు.



ఈ దాడులలో నర్సంపేట ఎక్సైజ్ అధికారి నరేష్ రెడ్డి, వరంగల్ టాస్క్ ఫోర్స్ ఎస్సై రమాదేవి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో భక్త మార్కండేయ స్వామి జయంతి



చిల్పూర్ (జనగాం), నేటిధాత్రి :
శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి సందర్భంగా చిన్న పెండ్యాల లోని నూతనంగా నిర్మించబడిన దేవాలయంలో మొదటిసారి భక్త మార్కండేయ జయంతి జరపడం జరిగింది. అభిషేకాలు కుంకుమార్చనలు నిర్వహించడం జరిగింది. అఖిలభారత పద్మశాలి సంఘం జనగాం జిల్లా కన్వీనర్ బత్తుల రాజన్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఇట్టి కార్యక్రమానికి చిల్పూర్ ఎస్సై నవీన్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరవ్వడం జరిగింది మరియు మండలంలోని వివిధ గ్రామాల నుండి పద్మశాలి కులం వారు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పేరాల కుమారస్వామి, పేరాల చంద్రమౌళి, మంద రాజు, డాక్టర్ యుగేందర్, గజ్జల దామోదర్, న్యాలా పోగుల రఘునాథ్, వలపుదాస్ రాంబాబు, మంద రాజమౌళి మంద నాగరాజు, కనుకుంట్ల నారాయణ, వేముల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలి

## ఏ ఈ బిక్షపతి.

నిజాంపేట, నేటిధాత్రి :
తెలంగాణరాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందు జాగ్రత్తగా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి అన్నారు. మండల పరిధి లోని బచ్చు రాజు పల్లి గ్రామంలో స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో లో భాగంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో మంచినీటి గురించి సమస్యలు తలెత్తకుండా చూడాలని గ్రామపంచాయతీ సెక్రటరీ రాములుకు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి ఒకటో తారీకు నుండి 13 వ తారీకు వరకు ఇట్టి కార్యక్రమాన్ని నిజాంపేట్ మండల్‌లో చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగా బచ్చు రాజు పల్లి గ్రామపంచాయతీలో గ్రిడ్డు వాటర్ మెన్, ఇంట్రా వాటర్ మెన్ , మిషన్ భగీరథ హెల్పర్ అందరూ కలిసి గ్రామాన్ని సందర్శించి ముందు జాగ్రత్తగా మంచినీటి సరఫరాలో ఎటువంటి లోపాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచనలు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం త్రాగునీటి ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాలలోని ప్రజలు కూడా నీటిని వృధా చేయద్దని సరిపడ నీరు వచ్చిన తర్వాత నల్లాలను బందు చేయాలన్నారు.



# పంటల మద్దతు ధరను, రైతుల వ్యవసాయాన్ని విస్మరించిన కేంద్ర బడ్జెట్

- సామాన్యుడిపై బారాలు మోపడమే లక్ష్యంగా బడ్జెట్
- తెలంగాణ అభివృద్ధికి కేంద్ర బడ్జెట్లో మొండి చేయి
- అంకెల గారడితో అభివృద్ధి అంటూ మభ్యపెడుతున్న మోడీ ప్రభుత్వం
- ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్

నర్సంపేట, నేటిధాత్రి :
రైతులను దేశీయ వ్యవసాయాన్ని దివాలా తీయించి కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు కుట్రలో భాగంగానే పంటల మద్దతు ధర చట్టం, ఉత్పత్తి ఖర్చుల తగ్గింపు ప్రస్తావన లేకుండానే కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టడం ఆందోళనకరమని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు.పంటల మద్దతు ధరను,రైతుల వ్యవసాయాన్ని కేంద్ర బడ్జెట్ విస్మరించిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన బడ్జెట్ నేపథ్యంలో పెద్దార రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తున్నామని గొప్పలు చెప్పుకొంటు ఆచరణలో చేతిలో బెల్లం పెట్టి మోచేతిని నాకమన్నట్లు దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించి దోచుకునే విధంగా బడ్జెట్ రూపకల్పన చేస్తున్నారని ధ్వజమెత్తారు. దేశానికి వెన్నుముక అయినా దేశీయ వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించకుండా రైతులు పండించిన పంటలకు కనీసం మద్దతు ధర చట్టం ప్రకటించకుండా పంటల ఉత్పత్తి ఖర్చులను తగ్గించకుండా వ్యవసాయ పారిశ్రామిక అభివృద్ధిని చేపట్టకుండా దేశ అభివృద్ధి ఏ విధంగా సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించారు. 50.65 లక్షల కోట్ల రూపాయల అంచనా బడ్జెట్లో వ్యవసాయ రంగానికి కేటాయించింది నామ మాత్రమేనని అని అన్నారు. పేద మధ్యతరగతి ప్రజల కనీస నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించే విధంగా ధరల నియంత్రణ నిధి ఏర్పాటు చేయకపోవడం విడ్డూరమన్నారు. యువతకు ఉపాధి కల్పనకు సరైన కార్యాచరణ ప్రకటించకుండా కేవలం చిన్న మధ్యతరగతి పరిశ్రమలకు ప్రోత్సాహకాలు మాత్రమే ప్రకటించారని చెప్పారు.
ఎన్నికల నేపథ్యంలో బీహార్ రాష్ట్రానికి, కేంద్ర ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించిన ఏపీ రాష్ట్రానికి అధిక ప్రాధాన్యతను ఇచ్చి నిధులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు మాత్రం కనీస నిధులు కేటాయించకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రచార ఆర్భాటాలు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే పనులు మాని క్షేత్రస్థాయిలో రైతులకు కూలీలకు కార్మికులకు ఉపయోగపడే బడ్జెట్ గా రూపకల్పన చేసి ఆచరణలో వికసిత్ భారత్ గా తీర్చిదిద్దాలని పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు.



# ప్రజాస్వామ్య విలువలకు గొడ్డలి పెట్టులా కూటమి చర్యలు

- అరెస్టులు అప్రజాస్వామికం
- తిరుపతి ఎంపీ గురుమూర్తి..

తిరుపతి, (నేటిధాత్రి):
ప్రజాస్వామ్య విధానాలను తుంగలో తొక్కుతూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ కూటమి ప్రభుత్వం కుట్రలకు తెరతీసిందని ఎంపీ గురుమూర్తి విమర్శించారు. తిరుపతి నగరంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఉన్నా కూడా అప్రజాస్వామ్య పద్ధతిలో మా అభ్యర్ధి గెలుపును అడ్డుకోవడానికి కూటమి పార్టీ కుట్రలు పన్నుతున్నాయని ఎంపీ గురుమూర్తి మండిపడ్డారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డిప్యూటీ మేయర్ అభ్యర్థిగా శేఖర్ రెడ్డి పోటీ చేస్తుండడంతో అతనిపై ఒత్తిడి తేవాలని ప్రయత్నిస్తూ ఆయన నిర్మిస్తున్న భవనాలను కూల్చివేసేందుకు అధికారులను ఉసిగొల్పుతున్నారని ఆరోపించారు. అభ్యర్థులపై భయోత్పాతం సృష్టించేందుకు నేతలు పన్నాగాలు పన్నుతున్నారని ఆయన పేర్కొన్నారు.
తిరుపతి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త భూమన అభినయ్ రెడ్డిని, పార్టీ నాయకులను, కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విలువలకు మచ్చ తెచ్చేలా ఉందని మద్దిల గురుమూర్తి వ్యాఖ్యానించారు. రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకుండా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలను అక్రమ అరెస్టులు చేస్తూ బెదిరింపులకు దిగడం తగదని హెచ్చరించారు.



ఈ అరెస్టులను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రజాస్వామ్య నిబంధనలకు వ్యతిరేకంగా ప్రభుత్వం వ్యవహరిస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి హెచ్చరించారు.

# 2025 సంవత్సరపు పోలీస్ డైరీని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ

చిత్తూరు, (నేటిధాత్రి) :
2025 సంవత్సరపు పోలీస్ డైరీని ఈరోజు చిత్తూరు జిల్లా ఎస్పీ చిత్తూరు పట్టణము నందు గల పోలీస్ గెస్ట్ హౌస్ లోని కాన్ఫరెన్స్ హాల్ నందు పోలీసు అధికారులు మరియు పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సమక్షంలో ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ డైరీలను అధికారులకు ఎస్పీ అందజేసారుఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ మరియు ఇంచార్జ్ అడ్మిన్ ఎస్.ఆర్.రాజశేఖర్ రాజు,ఏ.ఆర్ డి.ఎస్పీ లు మహబూబ్ బాషా,చిన్ని కృష్ణ,ఎస్.బి. ఇన్స్ స్పెక్టర్ లు భాస్కర్, మనోహర్,ఆర్.ఐ లు భాస్కర్, సుధాకర్,పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్,పోలీస్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# దేశ యువతకు ప్రాధాన్యత

## బడ్జెట్లో అన్ని వర్గాలకు ఊరట



పరకాల, నేటిధాత్రి :
శనివారం రోజున కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ అభివృద్ధికి సూచికగా నిలుస్తుందని పేర్కొన్నారు. దేశ ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో దేశంలోని అన్ని వర్గాలకు ఊరట లభించిందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంత్ లాల్ అన్నారు. ఈసందర్బంగ మాట్లాడుతూ బిజెపి ఆధ్వర్యంలో ప్రధానినరేంద్ర మోడీ పాలనలోదేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని,దేశ రక్షణ రంగాన్ని బలోపేతం చేస్తూనే అన్ని రంగాలకు సమ ప్రాధాన్యమిస్తూ నిధులు కేటాయించడం అర్హనీయమని అన్నారు. కాగా దేశంలోని సగటు వేతన జీవికి లబ్ధి చేకూరేలా 12 లక్షల ఆదాయం వరకు ఇన్కమ్ టాక్స్ ని మినాయించడం గొప్ప విషయమని అన్నారు. ఈ నిర్ణయంతో 75% ఉద్యోగులకు ఊరట లభిస్తుందని అన్నారు. నిర్మలమ్మ బడ్జెట్లో వ్యవసాయానికి విద్యకు ఆరోగ్యానికి అత్యధిక నిధులు కేటాయించడం జరిగిందన్నారు. వ్యవసాయానికి 1.71 లక్షల కోట్లు,విద్యకు1.28 లక్షల కోట్లు,ఆరోగ్యానికి 98 వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు.
కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుండి ముఖ్యంగా యువతకు పెద్దపీట వేస్తూ పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహిస్తూ అనేక సంస్కరణలను తీసుకురావడం జరిగింది దీంతో యువత పారిశ్రామిక రంగం వైపు అడుగులేస్తూ దినదిన అభివృద్ధి చెందుతూ ప్రపంచానికి సవాల్ విసురుతూ భారత దేశంలో పారిశ్రామిక రంగంలో ముందు దూసుకెళ్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీ ధన్యవాదములు తెలిజేస్తున్నం ధాన్య కృషి యోజన,కిసాన్ క్రెడిట్ కార్డు పరిధిని 3 లక్షల నుంచి 5 లక్షల వరకు పెంచడం రైతులకు ఎంతో లబ్ధి చేకూరుతుందని అన్నారు.

# కొండగట్టు అంజన్న ను దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ రెడ్డి



కొడిమ్యాల, (నేటిధాత్రి) :
జగిత్యాల జిల్లా లో కొండగట్టు అంజన్న ఆలయంలో తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన డిజిపి జితేందర్ రెడ్డి కి ఆలయ అర్చకులు, అధికారులు, పూర్ణకుంభంతో స్వాగతం పలికి,స్వామివారి దర్శనానంతరం శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.
డిజిపి మాట్లాడుతూ కొండగట్టు అంజన్న ను దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు.

# మార్కండేయస్వామి జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యన్న

శాయంపేట, నేటిధాత్రి :
శాయంపేట మండల కేంద్రంలోని మార్కండేయ స్వామి దేవాల యంలో జరిగిన మార్కండేయ స్వామి వారి జయంతి వేడుకల్లో భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొన్నారు. ముం దుగా ఎమ్మెల్యేకు ఆలయ ప్రధాన అర్చకులు మార్త రాజ్ కుమార్, అర్చకులు మార్త పవన్ కుమార్, వంగరి సుధీర్‌లు, కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్యేకు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ఆలయాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.



మార్కండేయ స్వామి ఆలయ అభివృద్ధికి తన వంతుగా సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, మార్కండేయ, శాంత-రవి, ప్రపంచ రెడ్డి ,చింతల రవిపాల్, చిందం రవి దుబాసి కృష్ణమూర్తి, కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజల నడ్డివిరిచిన కేంద్ర బడ్జెట్

- బడా కార్పొరేట్ శక్తుల భరోసా ఇచ్చిన కేంద్ర బడ్జెట్
- కేంద్ర బడ్జెట్ నిరసిస్తూ బడ్జెట్ పత్రాల దహనం

నర్సంపేట, నేటిధాత్రి :
కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ప్రజలను వంచనచేసి బడా కార్పొరేట్ శక్తులకు ఉడిగం చేసే విధంగా ఉందని, ప్రజలకు ఆసరాగా లేని బడ్జెట్ ప్రవేశపెట్టారని రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్ నాయక్, సిఐటియు రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను నిరసిస్తూ ఈ రోజు నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డు కూడలి వద్ద బడ్జెట్ పత్రాలను ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025-26 బడ్జెట్ తన రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదని కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని దాన్ని పున:సమీక్షించుకోవాలని డిమాండ్ చేశారు .ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదు. దేశమంటే మట్టి కాదోయి దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన నిర్మల సీతారామన్ , దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశ పెట్టడం బాధాకరం పది సంవత్సరాల నుండి ఇదే దోరణిని ప్రదర్శిస్తూ కేంద్ర ప్రభుత్వం రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నదన్నారు. 2024 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్, 2025 ఢిల్లీ, బిహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టారు 2026 యూపీ బడ్జెట్, 2027 గుజరాత్ కోసం బడ్జెట్ పెడుతారా యావత్ దేశానికి సరిపోయే బడ్జెట్ ఎప్పుడు పెడతారని ప్రశ్నించారు. బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా ఈ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా అని విమర్శించారు .ఇది కేంద్ర బడ్జెట్ లా లేదు, కేవలం మూడు, నాలుగు రాష్ట్రాల బడ్జెట్ లాగా ఉందని అన్నారున్ తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు,8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించినట్లు అని విమర్శించారు. తెలంగాణతో తమకు బంధం లేదని బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరూపించింది. కేంద్ర జీడీపీకి 5.1శాతం కాంట్రిబ్యూట్ చేస్తున్న తెలంగాణ మరోసారి మోస పోయిందని ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ట్రైబల్ యూనివర్సిటీకి ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వకపోవడం బాధాకరం తెలంగాణకు నిధులు కేటాయించక పోవడం దారుణమని అన్నారు . రాష్ట్ర ప్రయోజనాల కోసం బీజేపీ చేసిందేం లేదు అని కేంద్రం బడ్జెట్ ద్వారా నిధులు రాబట్టుకోవడంలో బిజెపి ఎంపీలు విఫలమయ్యారని .బీజేపీ పార్టీ తీరు వల్ల తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని నిధుల కేటాయింపు సంగతి దేవుడెరుగు, విభజన చట్టంలో పొందు పరిచిన హామీలను కూడా కేంద్రం నెరవేర్చలేకపోయిందని .కేంద్రానికి మద్ధతు పలికిన జనతాదళ్ (యూ) బీహార్‌లో వివిధ అభివృద్ధి పనులకు గతేడాది రూ. 26,000 కోట్ల సాయం, 2,400 మెగావాట్ల పవర్ ప్లాంట్, గయాలో పారిశ్రామిక కారిడార్, నూతన విమానాశ్రయాలు, మెడికల్ కాలేజీలకు సాయం తదితరాలు పొందింది. ఎన్నికలు దగ్గర ఉన్నాయని ఇప్పటి బడ్జెట్‌లో బిహార్‌కు మరిన్ని వరాల జల్లు కురిపించారు. బిహార్‌లో మఖాన బోర్డు ఏర్పాటు,మిథిలాంచల్ లో వెస్టర్న్ కోసి కెనాల్,ఐఐటీ పాట్నా విస్తరణ,బిహార్ లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు,ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. 8 సీట్లు ఇచ్చి బీజేపిని గెలిపిస్తే తెలంగాణ ప్రజలకు మొండి చెయ్యి ఇచ్చారని 8 మంది బిజేపీ ఎంపీలు, రాష్ట్రానికి ప్రత్యేకంగా 8 రూపాయలు కూడా అధికంగా సాధించిన దాఖలాలు లేవు అని అన్నారు తెలంగాణలో ప్రాజెక్టుల సంగతి ఏమిటి? పునర్విభజన చట్టం హామీల పరిస్థితి ఏమిటి దేశ ప్రయోజనాలు కాపాడటంలో బీజేపీ వైఫల్యం చెందిన విషయాన్ని దేశ ప్రజలు గమనించాలని అన్నారు ఈ కార్యక్రమం లో ప్రజసంఘాల నాయకులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి భూక్య సమ్మయ్య, జిల్లా నాయకులు కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్, పుచ్చాకాయల కృష్ణ రెడ్డి,గడ్డమీద బాల కృష్ణ, కంది కొండ రాజు, శ్రీనివాస్ రెడ్డి బుర్రి ఆంజనేయులు, పిండి రాములు నర్సింహా రెడ్డి, సుధాకర్ ఎండీ ఫరిదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న ఇప్ప సతీష్,సారయ్య,కార్తీక్ అనిల్ విలియం,నెహ్రూ మల్లయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999